# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, జూలై 7, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III సంబరు -- 6

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 16

**WEDNESDAY, THE 7th JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- III No. - 6**

**16 - Ashada , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు పన్నెండవ రోజు )

**బుధవారము, జూలై 7, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**7-7-2004**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. సభా సమక్షములో ఉంచిన పత్రము

6. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   రాష్ట్రంలో బాలకార్మిక వ్యవస్థ మరియు జూన్ 16వ తేదీన సంఘీ స్పిన్నింగ్ పరిశ్రమల వాహనానికి జరిగిన ప్రమాదం గురించి

7. 2004-2005వ సంవత్సరానికిగాను ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

   అభ్యర్థన నెం . XXXV(35) – ఇంధనం

   అభ్యర్థన నెం . XXXIII (33) – భారీ మరియు మధ్యతరహా నీటి పారుదల

   అభ్యర్థన నెం . XI(11) – రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు

   అభ్యర్థన నెం . XXXIV(34) – చిన్నతరహా నీటి పారుదల

   ( ప్రతిపాదించబడినవి)

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   రాష్ట్రంలో బాలకార్మిక వ్యవస్థ మరియు జూన్ 16వ తేదీన సంఘీ స్పిన్నింగ్ పరిశ్రమల వాహనానికి జరిగిన ప్రమాదం గురించి (కొనసాగింపు)

---------

## సభా కార్యక్రమము

MR.SPEAKER: I have received one Adjournment Motion. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy relating to the injustice done to the State in the Railway Budget presented to the Parliament on 6-7-2004 is disallowed. We get on to the Question Hour.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, డిసలవ్ చేయడానికి మీకు అధికారం ఉంది. కాని ముఖ్యమంత్రి గారు కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు.

MR.SPEAKER: Let us not go beyond the spheres. Railway Budget is a Central Subject. Now, I am going on to the Question Hour. Kishan Reddy Garu, please take your seat. Minister for Finance.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రానికి అన్యాయం జరిగిందని పాలకపక్షం కూడా ఒప్పుకుంది.

MR.SPEAKER: When I said it is a Central subject, let us not interfere in matters not concerned with this House. I called Minister for Finance. Please take your seat Kishan Reddy Garu.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, బడ్జెట్‌లో మార్పులు చేసుకోడానికి మనకి అవకాశం ఉంది.

MR.SPEAKER: The House has certain limitations. We cannot go beyond that. Kishan Reddy Garu, please take your seat. I have called Minister for Finance. What is this? Kishan Reddy Garu? This is not the forum. These issues are not connected to the House. Now please take your seat.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం జరిగిందని అన్నారు. అందరం కలసి తీర్మానం చేస్తే మనకు జరిగిన నష్టాన్ని పూడ్చడానికి అవకాశం ఉంటుంది.

MR.SPEAKER: I have made my point very clear. Please take your seat. You can come and meet me. I will explain the position. I called the Minister for Finance. You can come and meet me.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిగా అభివృద్ధి పరచుట

ప్రశ్న నెం.91(109)

శ్రీ గౌతు శ్యామ్ సుందర్ శివాజి(సోంపేట) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. విశాఖపట్నం కె.జి ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?

ఆ. అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖామాత్యులు (శ్రీ కె. రోశయ్య)**

అ. అవునండీ.

ఆ. విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో రూ. 15 కోట్ల అంచనా వ్యయంతో సూపర్ స్పెషాలిటీలను విస్తరింపచేయడానికి ప్రతిపాదనలు అందాయి. కార్డియాలజి, కార్డియాక్ సర్జరీ, న్యూరాలజి, న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, పెడియాట్రిక్ సర్జరీ, ఎండోక్రైనాలజి, గ్యాస్ట్రోఎంట్రోలజి, నెఫ్రాలజి, యూరాలజి, సర్జికల్ గాస్ట్రో ఎంట్రాలజి, ఆంకాలజి వంటి సూపర్ స్పెషాలిటీలను ప్రతిపాదించడమైంది.

శ్రీ జి. ఎస్.ఎస్. శివాజి : అధ్యక్షా, మంత్రి గారు అవును అని సమాధానం చెప్పినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. అయితే, ఒక్క విషయం మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: ఈరోజు మనకి నష్టం వచ్చింది, రాష్ట్రానికి అన్యాయం జరిగింది.

MR. SPEAKER: Please take your seat.

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజి: అధ్యక్షా, ఒక్క విషయం. గంజాం నుండి మద్రాసు వరకు ఇది ఏకైక హాస్పిటల్. చాలా కాలంగా ఈ హాస్పిటల్ నిర్లక్ష్యం చేయబడింది. నిర్లక్ష్యానికి తార్కాణంగా ఒక విషయం మినిస్టర్ గారి దృష్టికి తీసుకొస్తున్నాను. చాలా కాలం ఈ శాసనసభలో ప్రతిపక్షనాయకునిగా ఉన్నటువంటి మా తండ్రి గారైన గౌతు లచ్చన్న గారు మంత్రి గారికి సన్నిహితులు. ఆయనను ఎమర్జన్సీ కేసు మీద కింగ్ జార్జ్ హాస్పిటల్‌కు తీసుకొని వేళ్తే, అక్కడ డీల్ చేయడానికి సదుపాయాలు లేవని కార్పొరేట్ హాస్పటల్‌కి తీసుకెళ్లమన్నారు. ఆ హాస్పటల్‌లో నిపుణులైన డాక్టర్లు ఉన్నారు. ఇది ఉదాహరణకు చెబుతున్నాను. ఇప్పటికి కూడా మెడికల్ ఎయిడ్ నిమిత్తం వారు వైజాగ్‌లోనే ఉన్నారు. ఈ ప్రతిపాదన ప్రతిపాదన స్థాయిలోనే చాలా కాలంగా ఉంది. మినిస్టర్ గారు పదిహేను కోట్ల రూపాయలు అందాయన్నారు. ఈ సంవత్సరం ఎంత కేటాయిస్తారు? అవసరమైతే ఆ ప్రాంత శాసనసభ్యుల ఉద్దేశ్యాలను పరిగణనలోకి తీసుకొని సమావేసాన్ని ఏర్పాటుచేస్తారా? ఈ సంవత్సరం ఆరంభంలో నిధులు కేటాయించగలుగుతారా?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, హాస్పటల్ ప్రాధాన్యతను ప్రభుత్వం కూడా గుర్తిస్తూనే ఉంది. అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటి హాస్పటల్‌గా మొట్టమొదటి నుండి భావిస్తున్నాం. గతంలో ఒక పర్యాయంలో 11.8.98న జి.ఒ.యం.ఎస్.నెం 328 పేరుతో పది కోట్ల రూపాయల ఖర్చుతో ఈ హాస్పటల్ డెవలప్ చేయాలని ప్రభుత్వం భావించి జి.ఒ జారీ చేసి టోకన్‌గా ఒక కోటి రూపాయలు విడుదల చేయడం జరిగింది. లోకల్ పీపుల్ పార్టిసిపేషన్‌తో కలిపి చేయాలన్నారు. దానిలో పురోగతి లేకుండా అలాగే ఆగిపోయింది. లేటెస్ట్‌గా ఫిబ్రవరి 28న సూపరింటెండెంట్ అఫ్ కింగ్ జార్జ్ హాస్పిటల్ కొన్ని ప్రపోజల్స్ పంపించారు. అని డి.యం.ఇ గారికి అందింది. వారు ఎగ్జామిన్ చేసి 27.4.04న పంపించారు. ఈ ప్రతిపాదనలో ఉన్నటువంటిది క్లుప్తంగా చెప్పాలంటే Construction of two blocks of 7 floors each 20,000 square feet with all amenities with Rs.10 crores. Central A.C. for some critical areas, central pipeline system for central gas and suction, extra structural facilities for areas like MRH scan with Rs.5.15 crores కావలసి వస్తుందని ఈ ప్రపోజల్స్ ప్రభుత్వానికి ఇటీవలే చేరాయి. వాటిని పరిశీలన చేయడం జరుగుతోంది. డి.యం.ఇ గారిని ప్రభుత్వం కోరింది ఏమిటంటే హడ్కో నుండి బ్యాంకుల నుండి కాని పదిహేను కోట్ల రూపాయలు మనం తోడ్పాటు పొందడానికి రుణ సౌకర్యం పేరుతో ఉన్నటువంటి అవకాశాలను, ఇంకా అవకాశాలు ఉంటే వాటిని ఎక్స్‌ప్లోర్ చేయమని లేటెస్ట్‌గా తెలియపరచడం జరిగింది. Government also is keen. దీనిని డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. గతంలో ఏం జరిగిందనేది కాదు, ఇప్పటి ప్రభుత్వం దీనిగురించి శ్రద్ధ తీసుకొని పురోగతిని సాధించడానికి ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ద్రోణంరాజు సత్యంనారాయణ(విశాఖపట్నం – 1): అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లు కె.జి.హెచ్‌కి చాలా ప్రాధాన్యత ఉంది. ఈ హాస్పటల్‌కి కేవలం విశాఖపట్నం నుండే కాదు అటు ఒరిస్సా నుండి ఇటు మద్రాస్ నుండి కూడా వస్తున్నారు. ఇది సామాన్య ప్రజలకు, పేద ప్రజలకు సంబంధించిన హాస్పిటల్. దీనిని సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా చేయమని చాలా కాలంగా కోరుతున్నారు. గత ప్రభుత్వం జన్మభూమిలో 30 లక్షలు ఇస్తే, 70 లక్షలు ఇస్తాం, కోటి రూపాయలతో బిల్డింగ్ కట్టవచ్చని చెప్పారు. డా.ఆది నారాయణ అనే ఒక ప్రముఖ వైద్యుడు 30 లక్షలు ఇవ్వడానికి అంగీకరించారు. జి.ఒ వచ్చింది కాని డబ్బు రాలేదు. ఇప్పుడేమో మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో 15 కోట్లవుతుందన్నారు. ఈ 15 కోట్లు కాకుండా నిమ్స్‌కి ఇటీవల కేంద్రప్రభుత్వం నూరు కోట్లు కేటాయించింది అలాగే కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి కె.జి.హెచ్‌ని సూపర్ స్పెషాలిటీ చేయడానికి ప్రభుత్వం ఏదైనా ప్రయత్నం చేస్తుందా? కేవలం బ్యాంకుల మీద, హడ్కోల మీద ఆధారపడకుండా రాష్ట్ర వ్యాప్తంగా కొంత కేటాయించి ఈ హాస్పటల్‌ను త్వరితగతిన సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా మార్చవలసిన అవసరం ఉంది. అంతే కాదు, భవనాలైతే లేవు కాని 36 ఎకరాలు స్థలం ఉంది . చాలా మంది దాతలు బిల్డింగ్స్ కూడా కట్టించారు. దయచేసి దీని మీద ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటారా! అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు(నందిగామ): అధ్యక్షా, విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో ఏడున్నర ఎకరాల స్థలం ఉంది. పది లక్షలకు పైగా జనాభా విజయవాడలో ఉన్నారు. ఈ గవర్నమెంట్ హాస్పటల్‌ని యూనివర్శిటీలకు షిఫ్ట్ చేయాలనే ఆలోచన ఏమైనా చేస్తున్నారా? 412 పడకల గల ఆ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా అభివృద్ధి చేయాలని ఎన్.టి. రామారావు గారు ఆనాడు కోరారు. గత ప్రభుత్వంలో దీని గురించి మేము ప్రస్తావించి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా చేయడం జరిగింది. ఈ ఆసుపత్రికి కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలు, ఖమ్మం జిల్లాల నుండి వస్తారు. గుండెకాయ అయినటువంటి విజయవాడలో ఉన్న ఈ ఆసుపత్రిని 500 పడకల అసుపత్రిగా అభివృద్ధి చేసి ఇంకొక 500 పడకల ఆసుపత్రిని యూనివర్శిటిలో డెవలప్ చేస్తే బాగుంటుందని, హైదరాబాద్‌లో నిజాం, గాంధి హాస్పటల్స్ ఏ విధంగా సూపర్ స్పెషాలిటీ చెయబడ్డాయో, అదే విధంగా అభివృద్ధి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్(కర్నూల్): అధ్యక్షా, కె.జి.హెచ్ హాస్పటల్ గురించి మంత్రి గారు చెప్పారు. ఒక్క కె.జి.హెచ్‌నే సూపర్ స్పెషాలిటీగా చేయదలచుకున్నారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. రాష్ట్రంలో ఇంకా ఇతరత్రా సెంటర్స్‌లో కూడా ఇటువంటివి ఉన్నాయి.

MR. SPEAKER: This Question relates to specific Hospital.

శ్రీ ఎం.ఎ.గఫూర్: అధ్యక్షా, మంత్రి గారు చెప్పింది విని కూర్చోమంటే ఎట్లా? క్వశ్చన్‌కి రిలెవెంట్ సమాధానం వస్తే అందరికీ తెలుస్తుంది. వైద్యం అనేది చాలా ఖరీదైనటువంటిది. వైద్యానికి కార్పోరేట్ హాస్పటల్స్‌కి వెళ్తే మూడు లేక ఐదు లక్షలు అవుతుంది. కాబట్టి గవర్నమెంట్ బాధ్యత తీసుకొని ఎక్కడైతే రూరల్ ఏరియాస్ ఉంటాయో, పేద ప్రజలు ఎక్కడ ఉంటారో, అక్కడ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో కర్నూల్‌లో టీచింగ్ హాస్పటల్స్ ఉన్నాయి. అక్కడ స్పెషలిస్ట్స్ ఉన్నారు కాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేనందు వల్ల బయట హాస్పటల్స్ వీళ్ల ద్వారా ప్రయోజనం పొందుతున్నాయి కాని ప్రజలు పొందలేకపోతున్నారు. కె.జి.హెచ్ హాస్పటల్స్‌కు చేసిన పద్ధతిలోనే మిగతా బ్యాక్‌వార్డ్ ఏరియాలలో కూడా హాస్పటల్స్‌ని డెవలప్ చేస్తారా? డాక్టర్స్ యొక్క కెపాసిటీ యుటిలైజేషన్ కోసం అక్కడ ఒక సూపర్ స్పెషాలిటీని డెవలప్ చేస్తారా? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జి. దేముడు(చింతపల్లి): అధ్యక్షా, కె.జి.హెచ్ ఒక జిల్లాకి ఒక ఏరియాకి సంబంధించినది కాదు. దీనికి ఒరిస్సా నుండి కూడా వస్తున్నారు. ఇక్కడ ఖరీదైన యంత్రాలు ఉన్నాయి, అవి సక్రమంగా పనిచేయడం లేదు. నిన్ననే నేను వెళ్లాను. అవి పనిచేయకపోవడం వల్ల పేద వాళ్లను బయటకు వెళ్లి టెస్ట్ చేయించుకోమని చెబుతున్నారు. ఆ యంత్రాలను బాగు చేస్తారా? అలాగే పేషెంట్స్‌ని ఎక్కువ మందిని పైకి పంపిస్తున్నారు. అటువంటి ప్రాబ్లమ్ లేకుండా ఎప్పటిలోగా ఈ సమస్యను పరిష్కరిస్తారు?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, పెద్దలు ద్రోణంరాజు సత్యనారాయణ గారు ఒక సలహా చెప్పారు. ఇటీవల నిమ్స్‌ని All India Institute of Medical Sciences స్థాయికి పెంచే నిర్ణయం, కేంద్రప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించడానికి ప్రకటన చేయడం జరిగింది. 100 కోట్లంటున్నారు, 150 కోట్లంటున్నారు నాకు ఇచ్చిన సమాచారంలో మాత్రం 120 కోట్లు కేటాయిస్తామన్నారు. దాంతో నిమ్స్‌ని ఇంకా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది. దానితోబాటుగా విశాఖపట్నం, విజయవాడలలోవి కూడా చాలా ఇంపార్టెన్స్ ఉన్న హాస్పటల్స్. దీనిలో ప్రభుత్వానికి ఏ అభిప్రాయం లేదు. వీటికి బిల్డింగ్ స్పేస్ కావాలి, ఎక్విప్‌మెంట్ కావాలని అంటున్నారు. ఎక్విప్‌మెంట్‌కి కూడా కోటానుకోట్ల వ్యయంతో ఉన్న పరిస్థితులలో వీటన్నింటినీ మీట్ చేయడానికి కావలసిన రిసోర్సెస్ మన దగ్గర as it is గా లేవు. గఫూర్ గారు కర్నూల్‌లో ఉన్నటువంటి టీచింగ్ స్టాఫ్ గురించి చెప్పారు. అక్కడ ఎఫిషియెంట్ టీచర్స్ ఉన్నారు. వాళ్ల సర్వీసెస్ ఉపయోగించుకోవాలి. అలాగే వరంగల్ కూడా ఉంది. మనకు రిసోర్సెస్ అంతంతమాత్రంగా ఉన్నాయి. ఉన్నటువంటి రిసోర్సెస్‌తో డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. In a phased

programme develop చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. మన రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వంలో ఆరోగ్య శాఖా మంత్రి గారు ఉన్నారు. ఆమెతో కూడా చర్చించి ఒక ప్లాన్ తయారు చేసి రాష్ట్రప్రభుత్వం తరపున కొంత, కేంద్రప్రభుత్వం తరపున కొంత సాయం చేయమని, వదాన్యులను కూడా అడిగి మొత్తం మీద అక్కడ కొంత ఇక్కడ కొంత అడిగి డెవలప్ చేయడానికి ప్రయత్నిస్తామని తెలియజేస్తున్నాను. మిత్రులు ఎక్విప్‌మెంట్ గురించి చెప్పారు. కె.జి.హెచ్ హాస్పటల్‌లో ఎక్విప్‌మెంట్ సరిగ్గా లేదని అన్నారు. చాలా హాస్పటల్స్‌లో ఎక్స్ రే ప్లాన్స్ కూడా సరిగ్గా లేవు. కె.జి.హెచ్‌లో సక్రమంగా లేనటువంటి ఎక్విప్‌మెంట్‌ని ఇమ్మీడియేట్‌గా రిపేర్ చేయమని సంబంధిత అధికారులకు చెబుతాను.

MR.SPEAKER: Question No.502 is postponed at the request of the Member.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు

Question No.93 (502-Q)

Sri G.Kishan Reddy - Will the Minister for Information and Public Relations be pleased to state:

a) Whether it is a fact that many applications of working Journalists are pending for house sites with the Government.
b) If so, the district-wise number of applications received; and
c) the time by which the Government will provide house sites to the working Journalists?

**MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS (SRI ALI SHABBIR, MOHD.,)**

a) Yes, Sir.
b) The District-wise particulars as furnished by Special Chief Secretary to Government and Chief Commissioner of Land Administration are enclosed herewith.

| Sl.No. | Name of the District | No.of Applications pending |
|---|---|---|
| 1. | Srikakulam | Nil |
| 2. | Vizianagaram | 30 |
| 3. | Visakhapatnam | 40 |
| 4. | East Godavari | 26 |
| 5. | West Godavari | 02 |
| 6. | Krishna | 04 |
| 7. | Guntur | 21 |
| 8. | Prakasam | Nil |
| 9. | Nellore | 66 |
| 10. | Chittoor | 110 |
| 11. | Cuddapah | Nil |
| 12. | Anantapur | 12 |
| 13. | Kurnool | 16 |
| 14. | Adilabad | 30 |
| 15. | Karimnagar | 18 |
| 16. | Warangal | 68 |
| 17. | Khammam | 33 |
| 18. | Mahabubnagar | 17 |
| 19. | Medak | 44 |
| 20. | Nalgonda | 06 |
| 21. | Nizamabad | 24 |
| 22. | Ranga Reddy | Nil |
| 23. | Hyderabad | 04 |

| | |
|---|---|
| Total | 571 |

c) The matter is under examination in consultation with Revenue Department to formulate a policy in this regard.

శ్రీ జి. కిషన్ రెడ్డి: మంత్రి గారు చెప్పిన సమాధానం నిర్దిష్టంగా ఉంది. ఈరోజు మన రాష్ట్రంలో సుమారు 5000 దరఖాస్తులు అనేక కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్నాయి. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కి, కలక్టరేట్‌కి కో ఆర్డినేషన్ లేకుండా ఈ రకంగా తప్పుడు సమాచారం ఇవ్వడాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. జర్నలిస్టులకు, పోలీసులకు విధి నిర్వహణకు టైమింగ్స్ ఉండవు. వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి, ఒక సమగ్రమైన పథకాన్ని ఎందుకు రూపొందించలేకపోతున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.8.50

ఈయొక్క జిల్లా కేంద్రాలలో సీనియర్ జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా కలెక్టర్ల కార్యాలయాల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడమే సరిపోతోంది. విజయనగరం జిల్లాలో 11 సంవత్సరాలుగా, నల్గొండ జిల్లాలో 20 సంవత్సరాలుగా, పశ్చిమగోదావరి జిల్లాలో 10 సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు పట్టాలు యివ్వడం లేదు. అనేక దరఖాస్థులు పెండింగ్‌లో వున్నాయి. మండలస్థాయిలో యంఆర్‌వో దయాదాక్షిణ్యాల మీద వీకర్ సెక్షన్స్ హౌసింగ్‌లో వీరికి కేటాయిస్తున్నారు. కలెక్టర్స్‌కు పూర్తి అధికారాలు లేవు. కలెక్టర్లకు అధికారాలు లేకుండా, కమిషనర్, ల్యాండ్ రెవిన్యూకు అధికారాలు యివ్వడం వల్ల ధర నిర్ణయంలో అనేక రకాలుగా జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోంది. జర్నలిస్టలకు, అసెంబ్లీకి అవినాభావ సంబంధం వుంది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 10 వేల నుండి 15 వేలవరకు జర్నలిస్టులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ జర్నలిస్టులకు ఇళ్ల సౌకర్యం లేదు. అక్రెడిషన్ కార్డ్స్ వున్న జర్నలిస్టులకే ఇళ్ల స్థలాలకు పట్టాలు యిస్తామని చెబుతున్నారు. అక్రెడిషన్ కార్డు యిచ్చినట్లయితే మిగతా సౌకర్యాలు కూడా యివ్వవలసి వుంటుందని అది యివ్వడం లేదు. సీనియారిటీ ప్రకారం వారికి అక్రెడిషన్ కార్డులు యివ్వవలసివుంటుంది. ఆంధ్ర రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా టివి ఛానల్స్ విపరీతంగా వస్తున్నాయి. టివి రిపోర్టర్స్‌కు కానీయండి, ఫోటోగ్రాఫర్స్‌కు కానీయండి యింతవరకు ఒక్క హౌస్ సైట్ కూడా యివ్వలేదు. ఇది ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. డిపిఆర్‌వో గుర్తించిన వారికి, హౌస్ సైట్స్ ఇచ్చే అధికారం జిల్లా కలెక్టర్స్‌కు యివ్వవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వం గోపనపల్లిలో ఫేజ్ –3 లో ఇళ్ల స్థలాలను యివ్వడం కోసం నిర్ణయం తీసుకుంది. ఫేజ్ –3లో కేటాయించబడిన 35 ఎకరాల భూమికి సంబంధించి వీరికి ఇళ్లపట్టాలు ఎప్పటిలోగా యిస్తారు? ఈనాడు ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన జర్నలిస్టులు ఎంతమంది వున్నారు? వారికి ఎప్పటివరకు హౌస్‌సైట్స్ యిస్తారు? ఇన్‌ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్‌లో తక్కువ యిన్‌ఫర్మేషన్ వుంది. ముఖ్యమంత్రిగారు కాని, రెవిన్యూ మంత్రిగారు కానీ జోక్యం చేసుకొని జవాబు చెబితేనే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుంది. దీన్ని గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. అవసరమైతే క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయండి. ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని జవాబు చెప్పాలి. మన రాష్ట్రంలో మునిసిపాలిటీలలో తీర్మానాలు కూడా చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: సూటిగా ప్రశ్న అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: కొన్ని మునిసపాలిటీలు తమ మునిసిపాలిటీలో వున్న ల్యాండ్ నుండి జర్నలిస్టులకు ల్యాండ్ కేటాయిస్తామని , పట్టాలు యిస్తామని తీర్మానాలు చేసినా, మునిసిపాలిటీస్‌లో ఫైల్స్ పెండింగ్‌లో వున్నాయి. వీరికి ల్యాండ్ కేటాయించబడాలంటే ముందుగా కలెక్టర్, తరువాత ల్యాండ్ రెవిన్యూ వారి దగ్గరకు ఫైల్స్ పోయి, తరువాత క్యాబినెట్ అప్రూవల్ పొందవలసి వుంటుంది. జర్నలిస్టులకు సంబంధించిన హౌస్ సైట్ పట్టాల విషయంలో ఏమి చేస్తారు?

శ్రీ ఆలీ షబ్బీర్, మహమ్మద్: గౌరవసభ్యులు కిషన్ రెడ్డి చెప్పినట్లుగా రూరల్ ఏరియాస్‌లో కానివ్వండి, అర్బన్ ఏరియాస్‌లో కానివ్వండి, సిటీస్‌లో కానివ్వండి, జర్నలిస్టులు కొంతమంది చాలా పేదరికంలో వున్నారు. గతంలో కూడా గుర్తించి హైదరాబాదులో ఫేజ్ వన్, ఫేజ్ టు, ఫేజ్ త్రీ క్రింద ల్యాండ్ యివ్వడం జరిగింది. జిల్లాలవారీగా కొన్నిచోట్ల యివ్వడం జరిగింది. నిజమాబాద్ జిల్లాలో , కామారెడ్డిలో రీసెంట్‌గా 25 ఎకరాల భూమి, రు. 45 వేలు రుణం ఇళ్లు కట్టుకోవడానికి యివ్వడం జరిగింది. ల్యాండ్ రెవిన్యూ కమిషనర్ చేతిలో అధికారం వున్నట్లుగా కొందరు సభ్యులు చెప్పారు. దీనికి సంబంధించి రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌తో సంప్రదించి , పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయించాము. త్వరలో మంచి నిర్ణయం తీసుకొని , రెవిన్యూ పాలసీ ద్వారా, జిల్లాలవారీగా ఎక్కడెక్కడ ల్యాండ్ వున్నదో పరిశీలించి, జర్నలిస్టులందరికీ ల్యాండ్ యివ్వబోతున్నామని గౌరవసభ్యులకు హామీ యిస్తున్నాను.

శ్రీ యస్. రామలింగారెడ్డి(దొమ్మాట): అధ్యక్షా, గౌరవ సమాచార శాఖ మంత్రిగారి స్వంత నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలతోబాటు రు. 45 వేలు రుణం మంజూరు చేయడం అనేది అభినందించదగిన విషయం . ఈ సిస్టమ్ రాష్ట్రమంతటా అమలు చేయవలసిందిగా కోరుతున్నాను. అక్రెడిషన్ జర్నలిస్టులుగా పని చేసినవారికి కూడా ప్రాపర్‌గా ఇళ్ల స్థలాలు యివ్వడంలేదు. యాజమాన్య ప్రమేయం లేకుండా గ్రామీణ విలేఖరులకు ఇళ్ల స్థలాలు యివ్వాలని చట్టం వుంది. స్టాఫ్ రిపోర్టర్స్‌కు మాత్రమే అక్రెడిషన్ యిచ్చే పరిస్థితి సరి అయింది కాదు. ప్రెస్ మీటింగ్స్‌కు, సభలకు, సమావేశాలకు అటెండ్ అయ్యేవారిని మాత్రమే జర్నలిస్ట్స్ అనే అభిప్రాయం సర్వత్రా వుంది. వార్తలను సేకరించి, రా మెటీరియల్‌ను కార్యాలయాలకు పంపుతే, సబ్ ఎడిటర్స్, ఎడిటర్స్, ఛీఫ్ సబ్ ఎడిటర్స్, అసిస్టెంట్ ఎడిటర్స్ మొదలైన వారంతా రకరకాల వింగ్స్‌లో పనిచేస్తూ వార్తలను వడపోసి, సిస్టమేటిక్‌గా ప్రచురించడానికి కృషి చేస్తున్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో మనలను యింటర్వ్యూ చేసే వారిని మాత్రమే చూస్తున్నాము తప్ప కెమెరామెన్, మిగతావారిని గుర్తించడం లేదు. అందరికీ అక్రెడిషన్ యిచ్చే అవకాశం లేదు . సబ్ ఎడిటర్స్, ఎడిటర్స్, ఛీఫ్ సబ్ ఎడిటర్స్, వీరికి మొదట ఎక్రెడిషన్ యిస్తూ ఇళ్ల స్థలాల పట్టాలు యివ్వాలి. వార్తలను అందంగా మలచే అజ్ఞాత కళాకారులు మన మెప్పు పొందలేకపోతున్నారు. గ్రామీణ విలేకరులు పరిచయం వుంటారు తప్ప, వార్తలను అక్షరాలుగా మలచి సిస్టమేటిక్‌గా ప్రచురించడానికి శ్రమిస్తున్న చాలామందికి సమాజంలో గుర్తింపు లేదు. అటువంటి వారందరికీ, యజమానులతో సంప్రదించి అక్రెడిషన్ కార్డులు యిచ్చి, ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. వాస్తవంగా హైదరాబాదులో తప్ప, గ్రామీణ ప్రాంతాలలో జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు యివ్వడం లేదు. వీరికి కూడా వీకర్ సెక్షన్స్ క్రింద ఇళ్ల స్థలాల పట్టాలు యిస్తున్నారు. విలేజెస్‌లో కూడా విడిగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): అధ్యక్షా, జర్నలిస్టులను గురించి, ప్రెస్ గురించి మిత్రులు ప్రస్తావించారు. ఆ విషయాల్లోకి నేను ఎక్కువగా పోవడం లేదు. ఈరోజు పత్రికా రంగం చాలా కృాషియల్‌గా , ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడుతోంది. శాసనసభ్యులకు గతంలో ఇళ్ల పట్టాలు యిచ్చాము. సెక్రటేరియట్ ఉద్యోగులకు యిచ్చాము. ఏమాత్రం డిస్క్రిమినేషన్ లేకుండా క్రెడిటెడ్, అక్రెడిటెడ్ అనేది లేకుండా పత్రికా రంగంలో గత ఐదు సంవత్సరాలుగా, పది సంవత్సరాలుగా పనిచేస్తున్న వారందరికి ఇళ్ల పట్టాలు యిచ్చే అవకాశం వుందా అనే విషయం చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు గ్రామీణ స్థాయిలో కంట్రిబ్యూటర్స్, స్ట్రింగర్స్‌గా చాలమంది వుంటున్నారు. వారికి ఇళ్ల స్థలాలు యిచ్చే అవకాశం స్పష్టంగా కల్పిస్తున్నారా? లేటెస్ట్‌గా ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది. ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్స్, అంతే కాకుండా ఎంతో బరువులు మోసుకుంటూ భయంకరమైన పరిస్థితులలో కూడా సంఘటనా స్థలాలకు వెళ్లి చిత్రించే కెమెరామెన్‌కు కూడా ఈ కార్యక్రమం వర్తింపజేయవలసిందిగా కోరుతున్నాను. మనకు సాంఘిక భద్రత కల్పించేది ఇల్లు, కనుక వారికి ఎప్పటిలోగా ఇళ్ల పట్టాలు యిప్పిస్తారు?

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు): అధ్యక్షా, హైదరాబాదు తరువాత విజయవాడ చాలా ప్రాముఖ్యం కలిగిన పట్టణం. మంత్రిగారు జవాబులో విజయవాడ గురించి ఏమీ చెప్పలేదు. గత 10 సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారు చాలా సార్లు ఇళ్లస్థలాల కోసం అప్లయ్ చేయడం జరిగింది. తప్పకుండా విజయవాడ పట్టణంలో యింప్లిమెంట్ చేస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, అక్షరాన్ని ఆయుధంగా మలచుకున్న స్వచ్ఛంద సంస్థ ప్రెస్‌కు సంబంధించి – ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా – మంత్రిగారికి తమ ద్వారా మనవి చేయదలచుకున్నాను. ఈ విషయాలు పెద్దలు రోశయ్య గారికి బాగా తెలుసు. దీనిలో లీగల్ కాంప్లికేషన్స్ వున్నాయి. చాలామందికి నామినల్ రేట్స్‌కు ఇళ్ల స్థలాలు యిస్తున్నారు. లీగల్ కాంప్లికేషన్స్ లేకుండా సులభతరం చేయడానికి బుక్ రేట్‌తో యివ్వడానికి వీలుంది. దానికి ఏవిధమైన రెవిన్యూ కొర్రీస్, కాంప్లికేషన్స్ రావు. అది పరిశీలిస్తే ఈ సమస్య తక్షణం పరిష్కారం అవుతుంది. చాలాసార్లు యిక్కడ చర్చించాము. ఈ సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడానికి ప్రధాన కారణం యిది. ఈ రకంగా చేస్తారా?
ఉ.9.00

రెండవ అంశం దీనికి సంబంధించి ఏమిటంటే, వీళ్ల యొక్క జీతాలు యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. వెట్టి కార్మికుల్లో వీరు కూడ ఒకరు అని చెప్పవచ్చు. స్వచ్ఛందంగా పనిచేస్తున్న సంస్థలు ఇవి. ఈ అంశాలను గుర్తించి, ఈ రకమైన సౌకర్యం కల్పిస్తారా లేదా? ఇంకొక అంశం ఏమిటంటే, ఎలక్ట్రానిక్ మీడియా మన కళ్లకు కట్టినట్లు ప్రతి అంశాన్ని చూపిస్తున్నారు, మనమందరం చూస్తున్నాము. నిఘా అనే పేరుతో మన ప్రభుత్వ యంత్రాంగం చేయని పనిని ఎలక్ట్రానిక్ మీడియా చేస్తూ, అవినీతిని బయటపెడుతున్నారు. కాబట్టి ఎలక్ట్రానిక్ మీడియా వారికి కూడా ఇస్తారా లేదా? ఈ రెండు, మూడు అంశాల మీద స్పష్టత రావాలి. లీగల్ హర్డల్స్ ఉన్నప్పటికీ వాటిని మీరు ఓవర్ కమ్ అవుతారా?

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): ప్రాముఖ్యత కల్గిన రంగాల్లో మీడియా ఒకటి. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలకు సంబంధించిన పాత్రికేయులు ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తులు పెట్టుకుని, ఎన్నో రోజుల నుండి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ప్రభుత్వం నిబంధనల అడ్డు గోడల పేరుతో పెండింగ్‌లో పెట్టారు. మంత్రివర్గంలో తీర్మానం అయితేనే మంజూరు చేయడం వీలవుతుందని సి.ఎల్.ఆర్. వారు అంటున్నారు. జిల్లాలకు సంబంధించి ప్రతిదీ హైదరాబాద్‌కు ఫైల్ వచ్చి శాంక్షన్ అయిన తరువాతనే అక్కడ ఇచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ ప్రొసీజర్‌ను సులభతరం చేసి అర్బన్ మరియు జిల్లాల పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతున్నాను. చాలీ చాలని జీతాలతో, అందీ అందని జీతాలతో పాత్రికేయులు పనిచేస్తున్నారు. దీని గురించి, పత్రికల గురించి నేను వివరించి చెప్పను, కాని కొంత మందికి అయితే ఆరు, ఎనిమిది నెలల పాటు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. చాల మంది పేదవాళ్లు. ఏదో ఇంటర్మీడియేట్ చదువుకుని ఈ రంగంలో పనిచేస్తున్నారు. ఈ రోజున అనేక అవినీతి పనులను వెలికి తీస్తున్నారు. తక్షణమే ఇళ్ల స్థలాల కొరకు పాత్రికేయులు పెట్టుకున్న ధరఖాస్తులను పరిశీలించి, మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన లిస్ట్ కరెక్టు కాదు. చాలా అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. వారందరితోబాటు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పాత్రికేయులకు కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రాములు(మెట్‌పల్లి) : అధ్యక్షా, కరీంనగర్ ప్రాపర్ మరియు జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేసే జర్నలిస్టులు, పాత్రికేయులకు తక్కువ ధరలో స్థలాలు ఇప్పించాలని మంత్రి సత్యనారాయణరావుగారు చొరవ తీసుకొని ముఖ్యమంత్రిగారికి లేఖ వ్రాసి, నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాన్ని రాష్ట్రమంతటా వర్తింప చేయాలని విన్నవించుకుంటున్నాను. అయితే వీరికి నామినల్ ప్రైజ్‌కు అంటే గజం అయిదు, పది రూపాయల చొప్పున రేటును ఇక్కడే ఫిక్స్ చేసి, ఆగష్టు 15వ తేది కల్లా కరీంనగర్ ప్రాపర్ మరియు జిల్లాలోని మెట్‌పల్లి, కోరుట్ల, ఇబ్రహీంపట్నం మొదలైన మండల కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తారా?

సత్యనారాయణరావుగారు ముఖ్యమంత్రిగారి చేత ఎండార్స్ చేయించారు తక్కువ ధరకు ఇవ్వమని. కాబట్టి ఆ రకంగా తక్కువ ధరలకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అలీ షబ్బీర్ మహమ్మద్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడటం జరిగింది. రామలింగారెడ్డిగారు కూడా జర్నలిస్టుగా పనిచేసిన వారే. అందరి ఆవేదన ఒక్కటే. పాత్రికేయులకు హైదరాబాద్ అర్బన్ ఏరియాలో కాని, గ్రామాల్లో ఉండే స్ట్రింగర్స్, రిపోర్టర్లుకు కాని ఇళ్ల స్థలాలు ఇవ్వాలని. ఈ విషయమై ఈ మధ్యనే వివిధ అసోసియేన్స్‌తో రెండు, మూడు మీటింగ్స్ నిర్వహించి మాట్లాడటం జరిగింది. నోముల నరసింహయ్యగారు చెప్పినట్లుగా ప్రొసీజర్‌ను సులభతరం చేసేందుకు రెవిన్యూ డిపార్టుమెంట్‌తో మాట్లాడటం జరుగుతుంది. నామినల్ ప్రైజెస్‌కు ఇప్పించమన్నారు. అయితే ఇందులో కొన్ని చోట్ల వీకర్ సెక్షన్స్ కింద ఇవ్వబోతున్నాము, అందులో కొన్ని ఇబ్బందులున్నాయి. వాటన్నింటిని సార్ట్ అవుట్ చేసి, రెవిన్యూ మినిస్టర్‌తో మాట్లాడుతాను. జిల్లాల్లో కాని, మండల కేంద్రాల్లో కాని, పాత తాలుకాల్లో కాని, విజయవాడలో కాని ఇవ్వబోతున్నాము. హైదరాబాద్‌లో కూడా ఎప్పుడు ల్యాండ్ ఇచ్చినా, అది కాంగ్రెస్ ప్రభుత్వమే ఇవ్వడం జరిగింది. అట్లాగే అక్రిడేషన్ కార్డుల గురించి అడిగారు. దీనికి సంబంధించిన కమిటీ మూడు సంవత్సరాల నుండి లేదు. ఆ కమిటీని త్వరలోనే ఏర్పాటు చేసి, హైదరాబాద్‌తోటాటు, రాజకీయంగా రెండవ ప్రధాన పట్టణమైన విజయవాడలో కూడా వాళ్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన జర్నలిస్టులతోపాటు, ఫోటోగ్రాఫర్స్ అందర్నీ కూడా కన్సిడర్ చేస్తాము.

MR. SPEAKER: Q.No. 537 is postponed.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. హైదరాబాద్‌లో కేవలం నాలుగు అప్లికేషన్స్ మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లుగా లిస్ట్‌లో చూపించారు. ఇదెక్కడి అన్యాయం? చాలా అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. నా దగ్గర లిస్ట్ ఉంది. విజయనగరం జిల్లాలో చాలా అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి...

MR. SPEAKER: You pass on the information to me. I will pass it on.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీ దగ్గర ఉన్న సమాచారాన్ని నాకు పంపండి, I will forward it to the Government.

శ్రీ జి. కిషన్ రెడ్డి : కొత్తగా ప్రభుత్వం వచ్చింది. ఇన్‌ఫర్మేషన్ మినిస్టర్‌గారి దగ్గర కరెక్టు సమాచారం లేదు. కలెక్టరేట్ కార్యాలయాల నుండి, రెవిన్యూ డిపార్టుమెంట్ నుండి, డిపిఆర్‌ఓల నుండి ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోమనండి. అంతేకాని ఈ తప్పుడు సమాచారం ఏమిటి అధ్యక్షా? ఈ సభ ముందు ఛాలెంజ్ చేస్తున్నాను మంత్రిగారి లిస్ట్ తప్పుల తడకగా ఉంది. జిల్లా కలెక్టర్ల వద్ద, రెవిన్యూ డిపార్టుమెంట్ వద్ద, డిపిఆర్‌ఓల వద్ద ఎంత మంది జర్నలిస్టుల అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయో తాజా ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోమనండి....

మిస్టర్ స్పీకర్ : మీ దగ్గర ఉన్న సమాచారాన్ని పంపించండి. ఛాలెంజ్ అవసరం లేదు. You pass on the information and I will forward it to the Government.

శ్రీ అలీ షబ్బీర్ మహమ్మద్ : అధ్యక్షా, మా దగ్గర ఉన్న సమాచారం ఇచ్చాను. గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు సమాచారం ఇస్తే, వాళ్ల యూనియన్స్‌తో కూడా నేను మాట్లాడటం జరిగింది. నేను ఇచ్చింది అఫీషియల్ ఇన్‌ఫర్మేషన్. ఇప్పుడు ఇంకా చాలా మంది జర్నలిస్టులు అప్లికేషన్స్ ఇవ్వబోతున్నారు. మేము ఎక్కడకు వెళ్లినా జిల్లాల వారీగా అప్లికేషన్స్ ఇస్తున్నారు. అదే విధంగా కలెక్టర్ల దగ్గరా అప్లికేషన్స్ ఉన్నాయి. మేము ఈ విషయంలో ఒక పాలసీ నిర్ణయం తీసుకున్న తరువాత అన్ని అప్లికేషన్స్ కన్సిడర్ చేసి, వాళ్లందరికీ ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాం, మేము ఇస్తామని కూడా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(శ్రీ జి. కిషన్ రెడ్డి నుండి అంతరాయం )

MR. SPEAKER: You pass on the information to me and I will forward it to the Government.

(అంతరాయం )

వారు చెప్పారండీ!

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఇది ఒక పాలసీ విషయం అధ్యక్షా. కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీలున్నాయి. గతంలో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణాల నుండి మాత్రమే ఎడిషన్స్ వచ్చేవి. ఇప్పుడు 15 ప్రాంతాల నుండి ఎడిషన్స్ ప్రారంభమయ్యాయి. రాత్రి, పగలు పత్రికా విలేఖరులు, జర్నలిస్టులు అక్కడ పనిచేస్తున్నారు. కాబట్టి అన్ని జిల్లా కేంద్రాల్లోనూ జర్నలిస్టులకు సంబంధించి కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందా? అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే స్ట్రింగర్స్‌కు నామమాత్రంగా 150 నుండి 500 రూ.ల వరకు మాత్రమే జీతాలు చెల్లిస్తున్నారు. కాబట్టి వారికి కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను. అదే విధంగా హౌజింగ్ బోర్డు కూడా ఇళ్లు కట్టిస్తూ ఉంటుంది. అందులో అనేక రకాలుగా రిజర్వేషన్స్ ఉన్నాయి. కాబట్టి ఆయా ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు కట్టి అలాట్ చేసే ఇళ్లల్లో రెండు, మూడు శాతం ఆయా ప్రాంతాల జర్నలిస్టులకు కేటాయిస్తే బాగుంటుందని నా అభిప్రాయం . ప్రభుత్వం ఆ విధంగా ఏమైన ఆలోచిస్తుందా?

శ్రీ అలీ షబ్బీర్ మహమ్మద్ : అధ్యక్షా, వారు చెప్పినవన్నీ పరిశీలిస్తాము.

MR. SPEAKER: Q.No. 537 is postponed at the request of the Member.

శ్రీ జి. కిషన్ రెడ్డి :అధ్యక్షా, రెవిన్యూ మినిస్టర్‌గారు చెపుతానంటున్నారు. వారిని చెప్పనీయండి.

MR. SPEAKER: You cannot dictate like that. It is not proper. I do not know how to explain to you. Please resume your seat. It is not proper.

శ్రీ జి.కిషన్ రెడ్డి : రెవిన్యూ మినిస్టర్‌గారు ఇన్‌ఫర్మేషన్ ఇస్తామంటున్నారు. వారిని చెప్పనీయండి.

MR. SPEAKER: You resume your seat. మీరు అలా మాట్లాడటం బాగోలేదు, కూర్చోండి.

ఉ.9.10

శ్రీ జి. కిషన్ రెడ్డి : రెవిన్యూ మినిస్టర్‌గారు ఇన్‌ఫర్మేషన్ ఇస్తామంటున్నారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారూ, సభకు కొన్ని పద్ధతులుంటాయి. కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : వారు చెపుతానంటే, మీరెందుకు అడ్డు పడుతున్నారు? నేనేమైనా తప్పు మాట్లాడుతున్నానా? ఎవరి మీదనైనా ఆరోపణలు చేస్తున్నానా? నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంది..

MR.SPEAKER: You cannot dictate like that. I am sorry. I have to explain things to you. You cannot hold he House like this. The concerned Minister replied. Please take your seat. This is not proper. You pass on the information.

శ్రీ జి. కిషన్ రెడ్డి : నేను ఇస్తాను సార్. కాని ఒక క్లారిఫికేషన్ అడుగుతాను.

MR.SPEAKER: Please take your seat. It is not proper. You cannot dictate like this. మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటే పాస్ ఆన్ చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మంత్రిగారు ఇన్‌ఫర్మేషన్ ఇస్తామంటున్నారు.

MR. SPEAKER: This is not proper. I don't know how to explain things to you. You cannot just stand and start questioning. మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటే ఇవ్వండి దానిని నేను మినిస్టర్‌గారికి పంపిస్తాను. మీరు అడిగినట్లుగా స్ట్రింగర్స్‌కు, జిల్లా పత్రికా విలేఖరులకు మీరు ఇచ్చే ఇన్‌ఫర్మేషన్ పంపిస్తానని గవర్నమెంట్ స్పష్టంగా చెప్పింది. Nothing more on this. Please take your seat. మీ దగ్గర ఫర్దర్‌గా ఇన్‌ఫర్మేషన్ ఉంట్ పాస్ ఆన్ చేయండని చెపుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : రెవిన్యూ మినిస్టర్‌గారి దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంది.

MR. SPEAKER: It is not proper. మీరు ఒక గ్రూప్‌ను లీడ్ చేస్తున్నారు. ఈ విధంగా మీరు ప్రవర్తించడం బాగుండదు. It is not proper. Please take your seat.

శ్రీ జి. కిషన్ రెడ్డి : రెవిన్యూ మినిస్టర్‌గారిని చెప్పనీయండి.

MR.SPEAKER: Nobody is allowed. The concerned Minister has been asked to reply. He has replied. The issue is closed. Please take your seat.

SRI G.KISHAN REDDY: The issue is very important. అందుకే అడుగుతున్నాను.

MR.SPEAKER: How do I explain to you? This is a matter relating to Minister for Information. ఇన్‌ఫర్మేషన్ మినిస్టర్‌గారు జవాబు చెప్పారు. అంతేగాని ఫలానా మినిస్టర్‌గారు చెప్పాలని మీరు చెప్పడం మంచిది కాదు. మీరు కొత్త సభ్యులు . కాబట్టి I am trying to explain things to you. Please come and meet me in my Chamber. I have to explain lot of things to you. Please take your seat. You cannot hold the House like this. You have been asked to take your seat.

(ఇంకా శ్రీ జి. కిషన్ రెడ్డి అంతరాయం కల్గిస్తూ ఉండగా, శ్రీ ఎన్. దివాకర్‌రావు ఆయన్ని కూర్చోమంటూ వాగ్వివాదానికి దిగడం జరిగింది )

MR.SPEAKER: This is not proper. You take your seat. What is this? దివాకర్‌రావుగారూ మీరు కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : నేను ప్రతిసారి లేచి మాట్లాడేటప్పుడు ఎందుకు అడ్డం పడుతున్నారు? ప్రతిసారీ అడ్డుపడతారు(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులనుద్దేశించి ).

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు, శ్రీ జి. కిషన్‌రెడ్డిని కూర్చోవలసిందిగా డిమాండ్ చేయసాగారు)

MR.SPEAKER: Kiran Kumar Reddy Garu, please tell your member. Please go and explain to him.

## నాగార్జున సాగర్ వద్ద టెయిల్ పాండ్ ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నంబరు 95(319)

సర్వశ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగుడ), నోముల నర్సింహయ్య, తమ్మినేని వీరభద్రం(ఖమ్మం), కట్టా వెంకట నర్సయ్య(మధిర), సున్నం రాజయ్య(భద్రాచలం), పాటూరు రామయ్య(గిద్దలూరు), ఎం .అబ్దుల్ గఫూర్, ముస్కు నర్సింహ(ఇబ్రహీంపట్నం), కోలక లక్ష్మణమూర్తి (నాగూరు)– గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) వ్యర్థ ప్రవాహపు నీటిని సంరక్షించి, మళ్లించడానికి నాగార్జునసాగర్ వద్ద టేయిల్‌పాండ్ ప్రాజెక్టును నిర్మించే ప్రతిపాదన ఏదేని ఉన్నదా?

ఆ) సదరు ప్రాజెక్టుకు ఎంత మొత్తం అవసరమవుతుంది, దీనిని ఎప్పుడు పూర్తి చేస్తారు?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :**

అ) అవునండీ .

ఆ) నాగార్జునసాగరులో స్థాపించిన 7 రివర్సబుల్ పంప్‌డ్ టర్బయిన్ యూనిట్ల కోసం పాండ్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో నాగార్జునసాగరు పంప్‌డ్ స్టోరేజి పథకంలో భాగంగా నాగార్జునసాగరు టేయిల్ పాండ్ డ్యామ్‌ను నిర్మించాలని, కృష్ణా బ్యారేజిలోకి విడుదల చేయాల్సిన జలాలను వినియోగిస్తూ, టేయిల్ పాండ్ డ్యామ్‌లో ఏడాదికి సగటున 235 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేయడానికి 25 మె.వా. సామర్థ్యం గల రెండు హైడ్రో జనరేటర్ల యూనిట్లను స్థాపించాలని ఏపిజెన్‌కో ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు అన్ని అనుమతులు అందాయి. తాజా అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 464.73 కోట్లు కాగలదు. ప్రాజెక్టును పదకొండవ ప్రణాళికా కాలంలో నిర్వహించడమవుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఎంతో మంచి ఉద్దేశ్యంతో వెనుకబడిన జిల్లాలను కవర్ చేస్తూ సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో దానిని నిర్మించడం జరిగింది. అది కేవలం ఇరిగేషన్ ప్రాజెక్టు మాత్రమే. కాని 1978

నుండి అక్కడ పవర్ జనరేషన్ కూడా చేయడం జరుగుతున్నది. ఆ పవర్ జనరేషన్ సందర్భంలో ఆ ప్రాంతంలో ఉన్నటువంటి రైతులు అడిగారు ఇది కేవలం ఇరిగేషన్ ప్రాజెక్టు మాత్రమే, అయితే మీరు పవర్ జనరేట్ చేస్తున్నారు, దాని వల్ల నీటిని అదనంగా తీసుకోవడం వల్ల ఆ నీరు మొత్తం వృధాగా పోయి, ప్రకాశం బ్యారేజీ ద్వారా సముద్రంలోకి పోతున్నది అని. పవర్ జనరేషన్ పేరుతో 30 వేల క్యూసెక్కుల నీటిని వాడుకుంటున్నారు. మామూలుగా కృష్ణా డెల్టాకు 8 నుండి 10 వేల క్యూసెక్కుల నీరు వదిలితే సరిపోతుంది. కాని పవర్ జనరేషన్ కొరకు 30 నుండి 35 వేల క్యూసెక్కుల నీటిని వాడుకోవడం జరుగుతున్నది. దాని వల్ల డ్యామ్‌లో ఉన్న నీరు అంతా తొందరగా ఖాళీ అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. పవర్ జనరేషన్‌కు ఉపయోగించి, కిందకు వదిలిన నీటిని రివర్సబుల్ టర్బయిన్ల ద్వారా తిరిగి తోడి, దానిని డ్యామ్‌లోకి పోయిస్తామని ఆనాడు రైతులు అడిగినపుడు ప్రభుత్వం చెప్పింది. దాని కొరకు ప్రాజెక్టు దిగవ భాగంలో అడవులపల్లి గ్రామం దగ్గర టేయిల్ పాండ్ నిర్మిస్తామని చెప్పారు. కాని ఇంతవరకు ఆ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదు. పోయిన సంవత్సరం సెంట్రల్ వాటర్ కమీషన్ వాళ్లు కూడా వచ్చి సర్వే చేసి ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం చేయవచ్చునని రిపోర్టు ఇచ్చినట్లుగా తెలిసింది. ఈ పవర్ జనరేషన్‌కు ఉపయోగిస్తున్న వాటర్ వల్ల, కుడి, ఎడమ కాలువలకు నీళ్లు ఇవ్వలేనటువంటి పరిస్థితి వస్తున్నది. అంతేకాకుండా నాగార్జునసాగర్ ప్రాజెక్టును జెన్‌కో వాళ్లు మేయిన్‌టేయిన్ చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం . వాటర్ మేనేజ్‌మెంట్ అంతా వారి చేతుల్లోనే ఉంటున్నది. దీనిని కూడా పరిశీలించవలసిన అవసరం ఉంది. డ్యామ్‌లో 510 నుండి 530 అడుగుల మేరకు నీళ్లు ఉంటేనే పంపింగ్ చేయాలి. కాని 497 అడుగులు కంటే తక్కువగా అంటే డెడ్ స్టోరేజ్ కంటే కింది లెవల్‌లో ఉన్నప్పటికీ నీటిని ఉపయోగించుకుని పవర్ జనరేట్ చేస్తున్నారు. దీనివల్ల మొత్తం ఇరిగేషన్ దెబ్బతింటున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు అంటే ఈనాడు పవర్ ప్రాజెక్టు అనే భావనకు రావడం జరిగింది. కాబట్టి టేయిల్ పాండ్‌ను ఎప్పటిలోగా నిర్మాణం చేస్తారు? అది చేయకపోతే మాత్రం చాలా నష్టం వస్తుంది. పులిచింతల ప్రాజెక్టు కంటే ముందు దీనిని చేయవలసిన అవసరం ఉంది. లేకపోతే, దీనితోపాటు, టేయిల్‌పాండ్ నిర్మాణం కూడా టేకప్ చేసి, రెండింటిని ఒకేసారి పూర్తి చేయడానికి చర్యలు తీసుకోకపోతే మాత్రం డ్యామ్ కుడి, ఎడమ కాలువలకు సంబంధించి ఆయకట్టు రైతులందరూ, ప్రజలందరూ తీవ్రమైన ఆవేదనకు, ఆందోళనకు గురయ్యే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఈ టేయిల్ పాండ్ ప్రాజెక్టును తొందరగా పూర్తి చేయాలి. లేని పక్షంలో అది పూర్తయ్యేంతవరకు పవర్ జనరేషన్‌ను అయినా చేయకుండా ఆపవలసిన అవసరం ఉంది. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్‌ను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ జెన్‌కో వాళ్లకు అప్పజెప్పవద్దు. అలా చేస్తే అన్యాయం జరుగుతుంది. ప్రాజెక్టును పూర్తిగా ఇరిగేషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించేటట్లు చూడండి. జెన్‌కో వారి చేతుల్లో పెడితే, వాళ్లకు ఇష్టం వచ్చినట్లు 497 అడుగుల కింద నుండి కూడా నీటిని వాడుకుంటున్నారు. దాని వల్ల ఆయకట్టు దెబ్బతినే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా ఆలోచించి, దీనికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి టేయిల్ పాండ్ ప్రాజెక్టును తొందరగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎప్పటిలోగా దీనిని పూర్తి చేస్తారో కూడా తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.9.20

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇలాంటి ప్రధానమైన ప్రశ్నలో నలుగురైదుగురు అడిగిన తర్వాత సమాధానం చెబితే సరిగా చెప్పలేము. దాని ఇంపార్టెన్సు దృష్ట్యా ఒకరు అడిగిన తర్వాత దానికి వెంటనే సమాధానం చెబుతాను. తర్వాత తమరు అనుమతిస్తే సప్లిమెంటరీలకు జవాబు చెబుతాను.

అధ్యక్షా, కృష్ణా జలాలు వృధా కాకుండా ఉండే నిమిత్తమే నాగార్జున సాగరు డ్యాం వద్ద పంపుహౌసును నిర్మాణం చేసి, దానిలో భాగంగానే టైల్ పాండ్‌ను టేకప్ చేయడం జరిగింది. 1993-94లో రూ.357.63 కోట్లు ఆనాటి ధరవరల ప్రకారం దానికి అంచనా వేశారు. ఇప్పటి పరిస్థితులలో ధరల ప్రకారం లెక్క వేస్తే రూ.464.73 కోట్లు అవుతుంది అన్ని క్లియెరెన్సులూ వచ్చాయి.

ఒక్క మాట.  అసలు దీనిని కాంటెప్లేట్ చేసింది – నాగార్జున సాగరుపాజెక్టులో ఉన్న జలాలు సమృద్ధిగా ఉండి సముద్రంలో కలుస్తున్నపుడు రివర్సబుల్ టర్బయిన్సును వాడటం లేదు.  కన్వెన్షనల్ టర్బయిన్సుతో బాటే నీటిని జనరేట్ చేస్తూ వస్తున్నారు.  వాటర్ రావడం తగ్గి ఫ్లో తగ్గితే ఎగువ కర్ణాటక, మహరాష్ట్రలలో కొత్త ప్రాజెక్టులు వల్ల వాటర్ ఇన్‌ఫ్లోస్ తగ్గేక దీని అవసరం బాగా పెరుగుతోంది. వారన్నట్లు ఎక్కువ మొత్తంలో కాదు.  దీనికి కావలసింది సాగర్ డ్యాం దిగువలో గుంటూరు జిల్లాలో సత్రశాల వద్ద 1.04 టిఎంసి వాటర్‌ని స్టోర్ చేయడానికి ఉపయోగిస్తారు.  మళ్లీ రివర్సబుల్ టర్బయిన్సు ద్వారా రాత్రి వేళ వాటర్ పంపు చేయడానికి ఉద్దేశించబడింది.  ఇది టోటల్ ప్రాజెక్టు కాస్టులో ఉంది.  అన్ని క్లియరెన్సులూ వచ్చాయి.  సాధ్యమైనంత త్వరలో దీనిని టేకప్ చేసి పూర్తి చేయడానికి ప్రభుత్వం చూస్తోంది.

శ్రీ కె. నగేష్ (ఆలేరు):  అధ్యక్షా, నల్గొండ జిల్లాలో నాగార్జునసాగరు నీళ్ల త్రాగునీటికి, సాగు నీటికి అదే విధంగా ఖమ్మం, ఆంధ్రలో కృష్ణాకు వచ్చే విధంగా చేశారు.  తర్వాత విద్యుత్ జనరేషను కోసం పెట్టిన తర్వాత అక్కడ ప్రజలందరూ మాకిక్కడ అన్యాయం జరుగుతోందని, త్రాగడానికి కూడా లేని పరిస్థితి ఉందని, దీని ద్వారా వచ్చే నీళ్లను డెల్టాకు పంపించడం వల్ల తెలంగాణాకు అన్యాయం జరుగుతోందని అన్ని పార్టీల ప్రజలు వ్యతిరేకించారు.  దీనిని దృష్టిలో ఉంచుకుని రివర్స్‌బుల్ టర్బయిన్స్ పెట్టి ఈ నీటిని మళ్లీ సాగరులోకి పంపిస్తామని, అప్పుడు అన్యాయం జరగదని హామీ ఇచ్చి, దీనిని కడతామన్నారు.  ఇన్ని సంవత్సరాల నుంచి టర్బయిన్సు కొనుక్కుని అక్కడ పెట్టారు.  వాటిని ఉపయోగించి, మళ్లీ సాగరులోకి నీళ్లు పంపలేదు.  మొన్న ముఖ్యమంత్రి గారితో అక్కడకు వెళ్లాము.  అక్కడి ప్రజలు తమ గోడు వినిపించారు. త్రాగడానికి నీళ్లు లేవక్కడ.  డెడ్ స్టోరేజీ వరకూ నీళ్లు తగ్గిపోయి ఉన్నాయి.  6 – 7 వందల గ్రామాల ప్రజలు ప్రపంచంలో ఎక్కడా కనీ వినీ ఎరుగని రీతిలో ఫ్లోరైడ్ విషపు నీటిని త్రాగే దుర్భర పరిస్థితిలో ఉన్నారు.  ఈ విధంగా నీళ్లను డెల్టాకు పంపే ప్రతిపాదన వల్ల, ఇప్పటికే తెలంగాణా ప్రజల గొంతు కోస్తున్నారు.  ఇలాంటి పరిస్థితులలో రివర్స్‌బుల్ టర్బయిన్సుకు, టెయిల్ పాండుకు ఖచ్చితమైన తేదీని నిర్ణయించాలి.  తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతోంది.  ఖచ్చితంగా అడుగుతున్నాను, ఎప్పటిలోగా మొదలు పెడతారు?  మా నల్గొండ జిల్లా ప్రజల దాహార్తిని ఫ్లోరైడు లేకుండా ఎప్పుడు తీరుస్తారు?  ఆయకట్టు రైతులందరికీ నీళ్లు ఎప్పటిలోగా అందిస్తారు?  ఖచ్చితమైన సమయం చెప్పాలి.  రాజశేఖర రెడ్డి గారి మీద మాకు నమ్మకం ఉంది.  త్రాగునీటికి, సాగునీటికి ఎక్కువ నిధులు కేటాయించారు. దీనికి ఎక్కువ డబ్బు కాదు.  కష్టం కాదు.  కాబట్టి తప్పనిసరిగా దీనికి టైము చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :  అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నలకు పెద్దలు రోశయ్య గారు రిలెవెంట్‌గా సమాధానం చెబుతారు మాకు తెలుసు.  మా అదృష్టవశాత్తు ఫైనాన్సు మినిస్టరు గారు పవర్ మినిస్టరు గారి తరపున సమాధానం చెబుతున్నారు.

అధ్యక్షా, ప్రశ్న చూడండి, సదరు ప్రాజెక్టుకు ఎంత మొత్తం అవసరమవుతుంది, దీనిని ఎప్పుడు పూర్తి చేస్తారు అని. అంటే 11వ పంచవర్ష ప్రణాళిక రావాలి అన్నారు.  ' వెన్నకు పండ్లు వస్తాయి, దూలాలను కంకుతాయా?' ఇది రోశయ్య గారికి తెలుసు.  తమరిని కోరేది, దయచేసి, ఈ రోజు గుంటూరు జిల్లాలోని రైతులు గాని, నల్గొండ జిల్లాలోని రైతులు గాని, ఖమ్మంలోని రైతులు గాని టెయిల్‌పాండ్ లేకపోవడం వల్ల ఇబ్బందులు పడి, ఇరిగేటెడ్ ల్యాండ్ లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.  లక్షలాది బోర్లు వేసుకున్నారు. మీరు క్లియరెన్సు వచ్చిందన్నారు.  ఏ క్లియరెన్సుతో ఇక సంబంధం లేదన్నారు.  మనది రైతుల ప్రభుత్వం అని ప్రకటించారు.  వాగ్దానం చేశారు.  ఈ రూ.464 కోట్లలో ఎప్పుడు ఎంత విడుదల చేస్తారు? మనం బడ్జెటు సెషనులో ఉన్నాం.  ఈ మొత్తం ఎప్పటి లోగా ఇస్తారు?

కృష్ణా డెల్టాకు సంబంధించి నాగార్జునసాగరు ఆయకట్టుకు సంబంధం లేదు.   బోడిగుండుకు మోకాలుకి ఏమిటి సంబంధం?  సంబంధం లేదు.  అందుకని కృష్ణా వాటర్  డెల్టాకు గాని, సాగరు కుడి ఎడమ కాల్వలకు, టెయిల్ పాండ్‌కు లాభం

కలుగుతుంది. రోశయ్య గారికి తెలియదు ఒక విషయం. నేను ఎన్నికలలో తిరుగుతూ చూశాను. మే నెలలో నాగార్జునసాగరు నీళ్లు మొత్తం వరి పోశాక మొత్తం దుక్కులు పారుతున్నాయి. దీనికి కారణం రంగారెడ్డి గారు చెప్పారు. వాటర్ మేనేజ్‌మెంటు చేసేది ఒకరు. జన్కో వారికి ఇరిగేషను వారికి ఒకరికొకరు సంబంధం లేదు. మేనేజ్‌మెంటు భాగం మీ వద్ద లేదు. దీనిని పక్కన పెట్టండి. తర్వాత సీనియర్ క్యాబినెట్ మంత్రిగా మీరు చొరవ తీసుకోవాలి. వాటర్ మేనేజ్‌మెంటును సర్వనాశనం చేసిన పెద్దలున్నారు. దీనిని సక్రమంగా చేస్తే ప్రయోజనం ఉంటుందని మాకు నమ్మకం ఉంది. దయచేసి, ఎంత కేటాయిస్తారు? ఎప్పటిలోగా అంటే ప్రణాళిక అంటారు. అది వద్దు. పాపం దీనికోసం మా వాసు గారు, రంగారెడ్డి గారు దీనిలో కూర్చున్నారు. దయచేసి టెయిల్‌పాండుకు సంబంధించిన పనులు ప్రారంభిస్తేనే, నాగార్జున సాగరు ద్వారా స్థిరీకరించిన ప్రాంతం కొద్దో గొప్పో ప్రయోజనానికి గురి అవుతుంది. లేకపోతే ఇంతకు ముందే చెప్పారు తమరు, నాగార్జున సాగరుకు సంబంధించి. గోదావరి కింద గుంటూరు జిల్లాలోనూ, సాగరు కింద రైతులు తైదులు, ఒరిగలు తింటున్నారని. ఆ పరిస్థితి వస్తుంది. మరి తైదులు, ఒరిగలు తినిపిస్తారా? సరైన పద్ధతులలో డబ్బు పెట్టి ఎలా ఇస్తారో చెబుతారా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యుల ఆందోళనతో నేను భాగం పంచుకుంటున్నాను. యాక్చ్యువల్‌గా దీనిని 11వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా చేసి 2010 నాటికి పూర్తి చేయాలన్నది ప్రతిపాదన. అలా కాకుండా దీనిని మరొక మార్గం ద్వారా త్వరగా ప్రారంభించడానికి క్లియరెన్సులు వచ్చాయి. డబ్బు ప్రొవైడ్ చేయాలి. కావలసిన పాసిబిలిటీ గురించి ముఖ్యమంత్రి గారితోనూ, అధికారులతోనూ మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పనులు మొదలు పెట్టించి, అన్ని మార్గాలను అన్వేషించి, తప్పకుండా చేయాలనే పట్టుదల, ఆలోచన మాకుంది. వాటర్ మేనేజ్‌మెంటుకి సంబంధించి నరసింహయ్య గారు చెప్పారు. దీనిలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నట్లు కనిపిస్తోంది. ఇరిగేషను డిపార్టుమెంటు వారికి సలహా చెప్పి, వాటర్‌మేనేజ్‌మెంటు జన్కోకి అప్పగించడమా? లేకపోతే ఇరిగేషను వారే చేయడమా? అసలు ఇద్దరి మధ్యా సమన్వయం, సరైన ఆలోచన లేని కారణంగా రైతాంగం ఇబ్బంది పడకుండా ఉండే మార్గం చూడాలి. ఆ విధంగా చేయబడుతుంది.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో ఈ ప్రాజెక్టు కట్టే గ్రామం చెప్పలేదు. అడవిదేవలపల్లా? అది సర్వే చేశారు.

శ్రీ కె. రోశయ్య : ఇప్పుడున్న ప్రతిపాదన ప్రకారం గుంటూరు జిల్లాలోని సత్రశాల. దీనివల్ల ఎలాంటి ముంపూ లేదు. కొంత ఫారెస్టు ల్యాండు మునుగుతూ వుంటే దానికి ఆల్టర్నేట్ ల్యాండు చూపించడం జరిగింది. ఫారెస్ట్ అండ్ ఎన్వయిరెన్‌మెంట్ డిపార్టుమెంటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అంగీకరించారు. ఎలాంటి అవరోధాలూ లేవు.

ఉ 9 . 30

## గనుల శాఖలో అవినీతి

ప్రశ్న నెం . 96 ( 275 )

సర్వశ్రీ నల్లరి కిరణ్‌కుమార్ రెడ్డి(వాయల్పాడు), ధర్మాన కృష్ణదాస్(నరసన్నపేట్), కొండూరు మురళీమోహన్ (ఎచ్చర్ల)- గౌరవనీయులైన గనులు, భూగర్భశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. గనులశాఖలో గ్రానైట్ త్రవ్వకానికి సంబంధించి అవినీతి ప్రబలంగా ఉన్న విషయం వాస్తవమేనా ?

బి. కొలుక్రిందకు రాని భూముల త్రవ్వకం విషయంలో క్యూబిక్‌మీటరు ఒక్కింటికీ గల రేటుకు పదిరెట్లు మొత్తాని జరిమానా వసూలుచేయడానికి నిఘా శాఖకు అధికారం ఇచ్చిన విషయం వాస్తవమేనా ?

సి . ఈ నియామాన్ని వాస్తవంగా పాటించడం కంటే ఎక్కువగా ఉల్లంఘిస్తున్నందున ప్రభుత్వ ఖజానాకు అధికనష్టం ఏర్పడుతున్న విషయం వాస్తవమేనా ?

డి . అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**గనులు, భూగర్భ శాఖమంత్రి (శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి):**

ఎ. లేదండీ

బి . అవునండీ

సి . లేదండీ

డి . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో లీజుకు ఇచ్చిన గ్రానైట్ మైనింగ్ ఏదయితే ఉందో దానినుండి ఎంత లీజు వసూలు చేస్తున్నారు ? మీరు ఇటీవల కాలంలో ఎంతమందికి ఫైన్ వేశారు ? ఎంత వసూలయింది ? విజిలైన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్ మెంట్ ఏదైతే అక్రమలీజులపై కేసు పెట్టారో వాటిని కోర్టులో త్వరగా పరిష్కరించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? ఇది కాకుండా బోర్డరు ఏరియాలలో రేటు తక్కువగా ఉండేచోట, మన రాష్ట్రంలో మైన్ చేసినదానికి వేరే రాష్ట్రంలో చేసినట్లు చూపించి అక్కడ బిల్‌చేస్తున్నారు . వీటిని నివారించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు 1000 గ్రానైట్ క్వారీలు మంజూరు చేశాము . లీజు ద్వారా 2003-04 సంవత్సరానికి రు 50 కోట్లు వసూలు చేశాము . డైరెక్టర్, మైన్స్ అండ్ జియాలజీ, 1998 విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారి రూల్ 26 ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా ఖనిజ నియమావళి ప్రకారం చట్టబద్ధంగా చర్యలు తీసుకునే అధికారం ఇవ్వబడింది . నియమాలు కొంతమంది కౌలుదార్లు అతిక్రమించి పనిచేయడం వలన రు 2 . 13 కోట్లు అపరాధ రుసుము వసూలు చేశాము . గౌరవసభ్యులు ఆ డిమాండ్‌పై కోర్టును ఆశ్రయించడ ం జరిగింది . ప్రభుత్వం తరఫున ఆ కేసులను త్వరగా మూవ్ చేయించడానికి ప్రయత్నం చేస్తాము . వేరే రాష్ట్రాలకు తరలిపోతున్న దానిపై ఎటువంటి చర్య తీసుకుంటారు అన్నారు . చెక్‌పోస్టుల దగ్గర గట్టి నిఘా ఏర్పాటుచేసి బయటకు పోకుండా చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను . దీనివలన ఆదాయానికి నష్టం జరుగుతుంది అన్నారు . గతంలో నిర్దేశించిన ప్రకారం లక్ష్యం రు 730 కోట్లు కాగా దానిని అధిగమించి రు 760 కోట్లు రికార్డుస్థాయిలో వసూలు చేశాము . గౌరవసభ్యులకు చిన్న రిక్వెస్ట్ . నిజంగా గనులలో ఇల్లీగల్ మైనింగ్ జరుగుతున్నది . అటువంటిది ప్రభుత్వదృష్టికి తెస్తే ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగకుండా చర్య తీసుకుని, పరోక్షంగా రైతులను ఆదుకుని, మేలు చేసినవారవుతారని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ కొండూరు మురళీమోహన్ : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో బ్లూ గ్రానైట్ వరల్డ్ ఫేమస్‌గా ఉంది . మన గవర్నమెంట్ ప్రతి క్యూబిక్ మీటర్‌కు రు 1500 ప్రకారంగా వసూలు చేస్తున్నారు . దానికంటే వైట్ గ్రానైట్ కు ఈరోజు ప్రభుత్వం రు 1000 రాయల్టీగా తీసుకుంటున్నారు . ఇంటర్నేషనల్ మార్కెట్లో బ్లూ, గ్రానైట్‌కు 500 డాలర్లు వైట్ గ్రానైట్‌కు 800 డాలర్లు ఉంది . లోకల్ మార్కెట్లో రు 15000 బ్లూ, రు 25000 వైట్ గ్రానైట్‌కు ఉంది . తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరేది రాయల్టీ వీటికి తగ్గించాలని కోరుతున్నాను . రియల్ ఎంటర్‌ప్రెన్యూర్స్ మన రాష్ట్రంలో లేరు . ప్రతి గ్రానైట్‌కు కూడా బయట రాష్ట్రాలనుండి వచ్చే పరిస్థితి కనిపిస్తున్నది . రియల్ ఎంటర్‌ప్రెన్యూర్స్ మన రాష్ట్రం నుండి రావాలంటే అప్లయిచేసిన లీజ్ హోల్డర్లకు మెషినరీ

లేకుండా తక్కువ డబ్బులు లీజ్ వేసి ల్యాండ్ ఆక్యుపై చేయడం జరుగుతున్నది . కాబట్టి ఎవరన్నా ఇన్వెస్టర్స్ ముందుకు వచ్చి నపుడు వారికి మెషినరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సభాముఖంగా తెలియజేస్తున్నాను .

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి : గౌరవసభ్యులు చెప్పింది తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది .

**ప్రభుత్వ, సహకార రంగాలలోని పరిశ్రమల ప్రయివేటీకరణ**

ప్రశ నెం **97 (482 )**

sri Chada Venkat Reddy,Goddeti Demudu, Palla Venkata Reddy(Mungode),Pavam Venkateswarlu and Ramavath Ravindra Kumar ( Devarakonda)- Will the Chief Minister be pleased to state :

a) Whether the Government have privatized the industries in public and co- operative sector during the last five year; if so, the number of them;
b) the number of industries proposed to be privatized by the Government and the details thereof;
c) the number of persons who lost their employment due to the privatization of those industries; and
d) the steps taken by the Government to provide alternate employment to those persons ?

**SRI K. RAMAKRISHNA ( Minister for Commercial Taxes) ( on behalf of the Chief Minister) :**

a) Yes Sir. The Government have implemented Public Enterprise Reforms in respect of 55 enterprises.
b) In another 35 enterprises, PE reforms are proposed to be implemented by the Government. The number to be privatized will be known after the Options Study is completed.
c) About 22,433 employees affected by the PE Reforms had availed Voluntary Retirement Scheme (VRS).
d) The Government has introduced Social Safety Net Programme (SSNP) to mitigate the impact of job loss trauma. Counselling and re-training is provided, after which some of the displaced persons have been redeployed.

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యం కలిగినది . వేలాదిమంది కార్మికుల జీవితాలకు సంబంధించింది . ప్రధానంగా పాత ప్రభుత్వం సంస్కరణల పేరుతో, ప్రభుత్వరంగ సంస్థలను, సహకార సంస్థలను ధ్వంసం చేసింది . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ఇక్కడ వున్న పెద్దలు అంతా తప్పనిసరిగా ఈ కార్మికులకు న్యాయం చేస్తామనీ, ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించడానికి కృషి చేస్తామని అన్నారు . సమాధానం చూస్తే బ్యూరోక్రాట్స్ రాసిఇచ్చిన సమాధానాన్ని చదివినట్లు ఉంది . 55 సంస్థలు ప్రైవేటైజేషన్ చేశామని చెప్పారు . ఇది అన్యాయం . ఇప్పటికి ఎంతమండి ప్రవేటువ్యక్తులకు అమ్మారు . అంటే సరైన జవాబు రాలేదు . ఎన్ని ప్రైవేటుపరం చేశారు ? సంస్కరణలు అమలుచేయడం అంటే ఏమిటి ? ప్రైవేటు చేయడం అంటే ఏమిటి ? క్లారిటీ రాలేదు . 35 ప్రభుత్వంరంగ సంస్థలకు అమలుచేస్తామని అన్నారు . ఆప్షనల్ స్టడీ పూర్తయిన తరువాత ఎప్పుడు చేస్తారు ? ఇప్పుడు వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోయి భార్యాపిల్లలు రోడ్డునపడి అఘోరిస్తున్నదానిపై ప్రభుత్వ ఆలోచన ఏమిటి ? ఇంటో ఎలుకల కోసం ఇల్లు తగులబెట్టినట్లు , వెళ్లగొట్టాలి తప్ప ఇల్లు తగులబెట్టడం వలన సర్వనాశనం అవుతోంది . నెహ్రూగారి స్ఫూర్తి స్వావలంబన . ప్రైవేటు సెక్టారుతో పోటీగా ప్రభుత్వసెక్టారును కాపాడాలి . అందువలన కాంగ్రెస్ప్రభుత్వం నెహ్రూగారి ఆలోచనలను అమలు చేయాలి కాబట్టి ఈ ప్రభుత్వరంగ సంస్థలను కాపాడడానికి ఆలోచన చేస్తుందా లేదా అని అడుగుతున్నాను . ఈ 22,432 అనే సంఖ్య తప్పు . బ్యూరోక్రాట్స్ రాసిన లెక్క చదువుతున్నారు . దీనిని పూర్తిగా పరిశీలించి న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం

ఉందని తమరిద్వారా కోరుతున్నాను . ఇక విర్ ఆర్ ఎస్ గురించి చెప్పారు . విఆర్ఎస్ కాకుండా తొలగించిన వారు ఎంతోమంది బజారున పడ్డారు . విఆర్ ఎస్ లేకుండా తొలగించిన కార్మికులు వున్నారా అని అడిగిన దానిపై స్పష్టత లేదు . సోషల్ సేఫ్టీ నెట్ ప్రోగ్రాం క్రింద మనకున్న మానసికంగా ఉద్యోగాలు కోల్పోయి స్థైర్యం కోల్పోయిన వారిని సిద్ధం చేసి నింపడానికి ప్రయత్నం చేస్తామని అంటున్నారు . నాకు అర్థం కావడంలేదు . ఎంతమందికి ట్రైనింగ్ ఇచ్చారు ? ఎప్పుడు ఉద్యోగాలలోకి తీసుకుంటారు.. ప్రత్యామ్నాయం ఇస్తారా అనే విషయం మీద స్పష్టత లేదు . ఇది ప్రభుత్వ విధాన నిర్ణయానికి సంబంధించింది . వేలాదిమంది కార్మికుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ ప్రశ్న పెద్దలు రోశయ్యగారు బడ్జెట్ సందర్భంగా కూడా జవాబు చెప్పారు . ప్రభుత్వ సెక్టారు కాపాడడానికి పూర్తిగా నష్టాలలో వున్న వాటిని కాపాడమని చెప్పడంలేదు . కొంత నష్టాలలో వున్న వాటికి ప్రభుత్వం బాధ్యత తీసుకుని నష్టాల నుండి లాభాలలోకి తీసుకుని కార్మికులను కాపాడే, ప్రభుత్వరంగ సంస్థలు కాపాడి , గత ప్రభుత్వం తీసుకోలేదని అందరం చెప్పాము . ఆ ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వం చేస్తుందా అని అడుగుతున్నాను . సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ బి సత్యనారాయణ ః అధ్యక్షా, 55 సంస్థలు ప్రైవేటైజేషన్ జరిగింది. ఇందులో ప్రభుత్వరంగ, కోపరేటివ్ సంస్థలు ఉన్నాయి . ఇది గత ప్రభుత్వ హయాములో ప్రైవేటైజేషన్ జరిగింది . ఇది ప్రభుత్వ ఎంటర్‌ప్రైజెస్‌ను రద్దుచేయాలని, ఇవన్నీ ప్రైవేటైజేషన్ చేయాలనే గతంలో తీసుకున నిర్ణయం మేరకు జరిగింది . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంకా ఏమీ ప్రైవేటైజేషన్ జరగలేదు .

ఉ.9.40

శ్రీ కె.రామకృష్ణః ఇంకా ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేదు. మీకు బ్రేకప్ కావాలంటే ఇస్తాను. 55 ఎంటర్‌ప్రైజెస్‌లో పూర్తిగా ప్రయివేటైజ్ చేసినవి 12 యూనిట్స్ వున్నాయి. పూర్తిగా ఆపరేషన్స్‌ను ఆపివేసి క్లోజ్ చేసినవి 22 యూనిట్స్ వున్నాయి. డౌన్‌సైజ్ అయి, రీస్ట్రక్చర్ చేసినవి 12 యూనిట్స్ వున్నాయి. గవర్నమెంట్ షేర్స్ డిజ్-ఇన్‌వెస్ట్ చేసినవి 9 యూనిట్స్ వున్నాయి. వాటితోబాటు ఇంకొక 35 యూనిట్స్ ప్రైవెటైజ్ చేయాలనే ఆలోచనతో గత ప్రభుత్వం ఒక స్టడీ కూడా చేయడం జరిగింది. ఆ 35 యూనిట్స్ లిస్ట్ కావాలంటే, సభ్యులకు పంపించడం జరుగుతుంది. లేకపోతే చదవమంటే చదువుతాను.

ఇక వారు ఎంతమంది ఎంప్లాయిస్ వి.ఆర్.ఎస్. తీసుకున్నారని అడిగారు. సుమారు 22,433 మందికి వి.ఆర్.ఎస్. ఇవ్వడం జరిగింది. వి.ఆర్.ఎస్.కు అయిన అమౌంట్ రు.326.43 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ ఎంప్లాయీస్‌కు సోషల్ సేఫ్టీ నెట్ ప్రోగ్రామ్ ద్వారా సుమారు 4819 మందికి మళ్లీ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అందులో 8600 మందికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ట్రైనింగ్ పొందిన వారిలో 1748 మందికి తిరిగి వివిధ సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగింది. చాలా మంది వి.ఆర్.ఎస్. తీసుకున్న వారిలో ఉద్యోగావకాశాలు లేనివారు వున్నారు.

మిగిలిన 35 సంస్థల విషయంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఇబ్బంది కలుగకుండా, కార్మికుల, సమాజ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని, కేర్‌ఫుల్‌గా ఒక్కొక్క యూనిట్‌ను స్టడీ చేసుకుని, ఎక్స్‌పర్ట్‌ల ఒపీనియన్‌ను తీసుకుని ఏ విధంగా ఆ యూనిట్స్‌ను సర్‌వైవ్ చేయగలుగుతామని ఆలోచించిన తరువాతే ప్రభుత్వం అటువంటి నిర్ణయం తీసుకుంది. కేంద్రంలో వున్న

ప్రభుత్వం కూడా సి.ఎం.పి.లో నిర్ణయించినట్లుగా, ఏవైతే పూర్తిగా రివైవ్ చేయడానికి అవకాశాలు లేవో, వాటిని ఏమీ చేయలేకపోయినా, రివైవ్ చేయడానికి ఏ మాత్రం అవకాశం వున్నా ఆ 35 యూనిట్స్‌లో అటువంటి వాటిని రివైవ్ చేయడానికి అన్ని ప్రయత్నాలూ పూర్తిగా జరుగుతాయి. వాటి మీద క్యాబినెట్ సబ్‌కమిటీని వేసి సరియైన నిర్ణయం తీసుకుని తగు న్యాయం చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, వాస్తవంగా ఈ సమాధానం సంతృప్తికరంగా లేదు. దీనికి సంబంధించి, 55 సంస్థలను గత ప్రభుత్వం ప్రైవెటైజ్ చేసిన విషయంలో ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటి ? 35 సంస్థల విషయంలో కూడా, ఏ సంస్థలను, వాటిలో వేటికి సంబంధించిన వాటిని మీరు సంస్కరించబోతున్నారు, లేక ప్రైవెటైజ్ చేయబోతున్నారు ? ఎవరైతే వి.ఆర్.ఎస్. తీసుకున్నారో, వారు కాకుండా తొలగించబడిన వారు ఎంతమంది వున్నారు ? ఈ విషయాలను సమగ్రంగా చర్చించడానికి ఫ్లోర్ లీడర్స్ సమావేశం పెట్టినట్లయితే బాగుంటుంది. ఎందుకంటే ఇది ప్రభుత్వ రంగ సంస్థల సమస్య, వాటిలో 55 వేల మంది కార్మికుల సమస్య. వీటి గురించి సమగ్రంగా, సుదీర్ఘంగా చర్చించడానికి తమరు నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. లేనట్లయితే ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయమనండి.

మిస్టర్ స్పీకర్ : 35 ఎంటర్‌ప్రైజెస్‌కు సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ కావాలంటున్నారు. They are asking for total information. They are also asking for Floor Leaders meeting.

శ్రీ కె.రామకృష్ణ : అధ్యక్షా, ఈ 35 సంస్థలు ఏవైతే వున్నాయో, గతంలో వేటినైతే ప్రైవెటైజ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారో, ఆ సంస్థల తాలూకు డిటెయిల్స్ అన్నీ కూడా గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది. అవసరమైతే వాటి మీద చర్చ చేయడానికి ఎటువంటి అభ్యంతరమూ లేదు. తప్పనిసరిగా ఆల్ పార్టీ మీటింగ్ పెట్టుకుని, అందరి ఒపీనియన్స్ తీసుకుని, అందిరితో చర్చించి, తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. గవర్నమెంట్ చాలా ఓపెన్‌గా వుంది. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, ఈ సంస్థల విషయంలో మీ అందరి అభిప్రాయాన్ని తీసుకోవడానికి వీలుగా ఒక మీటింగ్ ఏర్పాటు చేయడానికి ఎటువంటి అభ్యంతరమూ లేదు.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావు : అధ్యక్షా, ..

MR. SPEAKER : Rajeswara Rao garu, the Minister had agreed to convene a meeting of Floor Leaders. ఆ మీటింగ్‌లోమనం మాట్లాడుకుందాం. Now, it became 9-30. Only single supplementary is allowed.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావు : అధ్యక్షా, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ రిఫార్మ్స్ అనే విషయం, మన రాష్ట్రమే కాకుండా దేశ వ్యాప్తంగా కూడా చర్చనీయాంశంగా వున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. అందుకోసం స్పష్టంగా 55 యూనిట్లను ప్రైవెటైజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. 35 యూనిట్స్ గురించి ఆలోచిస్తున్నారు. దీనికి సంబంధించి ప్రతి పరిశ్రమ ఏ కారణాలవల్ల స్వతంత్రంగా పనిచేయకుండా పోయింది, దానికి టెక్నాలజీ ఇబ్బంది వచ్చిందా, ఆర్థిక సమస్యలు వచ్చాయా, కార్మిక సమస్యలు వచ్చాయా ? అసలు సమస్యలేమిటి అనే వివరాలతో కూడిన ఒక నివేదికను సభలో పెట్టిస్తారా ? ఏ కారణాలవల్ల ప్రభుత్వం వీటిని మూసివేయడానికి కాని, ప్రైవెటైజ్ చేయడానికి గాని ప్రభుత్వం ఆలోచించింది. ప్రతి ఫాక్టరీకి, ప్రతి పరిశ్రమకు కొన్ని ప్రత్యేక కారణాలు వుంటాయి. వాటిని సభ దృష్టికి తీసుకువస్తారా ?

శ్రీ కె.రామకృష్ణ : అధ్యక్షా, ఈ విషయం బహుశః మాకంటే వారికే బాగా తెలుసు. ఎందుకంటే, 55 యూనిట్లను గతంలో ప్రైవెటైజ్ చేసారు. వాటి మీద చర్చించడానికి మాకైతే ఎటువంటి అభ్యంతరం లేదు. మేము చర్చకు సిద్ధంగా వున్నాము. ఏ

యూనిట్‌కు ఏ ప్రాబ్లమ్స్ వచ్చాయి, టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్లనా, లేక మేనేజ్‌మెంట్ లాప్సెస్ వల్లనా, లేకఫైనాన్సియల్ లాసెస్ వల్లనా అనే విషయాలన్నీ డిస్కస్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు, డిస్కస్ చేద్దాము. ఈ 35 యూనిట్స్‌నూ క్లోజ్ చేయాలని గత ప్రభుత్వంలో నిర్ణయం ఏదైతే తీసుకున్నారో, వాటిని పునఃపరిశీలించి, ఆ 35 యూనిట్స్‌నూ కేస్ బై కేస్ స్టడీ చేసి, అక్కడ వున్న టెక్నికాలిటీస్, ఇతర మేనేజీరియల్ ప్రాబ్లమ్స్ స్టడీ చేసి, ఏవి రివైవ్ చేయగలుగుతామో, వాటిని రివైవ్ చేయడానికి, సభ్యుల యొక్క సలహాలూ, సూచనలూ తీసుకుని తగు నిర్ణయాలు తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. ఆ విషయంలో మేము ట్రాన్స్‌పరెంట్‌గా వున్నాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి ః మీరు మీటింగ్ ఎప్పటిలోగా కన్వీన్ చేస్తారు ?

శ్రీ కె.రామకృష్ణః త్వరలోనే మీటింగ్ కన్వీన్ చేస్తాను.

## రాష్ట్రంలో ఎయిడ్స్ బారిన పడిన ప్రజలు

ప్రశ్న నెం.98(169)

సర్వశ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి(సర్వేపల్లి), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు), ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), పి.శ్రీనివాసులు రెడ్డి(కోవూరు), ఎం.వెంకట రమణ (తిరుపతి)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) రాష్ట్రంలో ఎయిడ్స్ సోకిన వ్యక్తుల సంఖ్య ఎంత ?
బి) నెల్లూరు జిల్లాలో ఈ రోగుల కోసం శానిటోరియాన్ని ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా వుందా ?

**ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ రోశయ్య)ః**

ఎ) సుమారు 45,000 మందికి ఎయిడ్స్ ఉన్నట్లు అంచనా వేయడమైంది. వీరు హెచ్.ఐ.వి.వైరస్ సోకినట్లు అనుమానితులుగా వున్నవారిలో సుమారు 10 శాతం వుంటారు.
బి) లేదండి

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః నమస్కారం అధ్యక్షా. ఎయిడ్స్ అనేది ఈ రోజు దేశంలోనే అలార్మింగ్ సిట్యుయేషన్‌లో వుంది. దాదాపు 10 - 15 సంవత్సరాల క్రితం ఇది కేవలం పట్టణాలకు మాత్రమే పరిమితమై వుంది. ఈ రోజు పల్లెలకు పల్లెలు నలిగిపోతున్నాయి ఈ వ్యాధితో. కనీసం రిపోర్ట్ అయ్యే కేసులు 10 % కూడా వుండడం లేదు. రిపోర్ట్ కాకుండానే వారి జీవితాలను వెళ్లదీసే పరిస్థితి ఈ రోజు వుంది. ట్రీట్‌మెంట్ విషయానికి వస్తే ఏ డాక్టరూ కూడా సరిగా పనిచేయనటువంటి పరిస్థితులు వున్నాయి. ఈ మధ్య నేను మద్రాసు వెళ్లడం జరిగింది. మద్రాసులో తాంబరం టి.బి. హాస్పిటల్‌కు వెళ్లాను. అక్కడ ఎయిడ్స్ వార్డ్స్‌ను ప్రక్కనే ఏర్పాటు చేయడం జరిగింది.
ఉ.9.50

నాకు వారంతా చెప్పారు. ఎంత డెడికేటెడ్‌గా వర్క్‌చేస్తున్నారంటే కన్నబిడ్డల్లాగా వారిని చూస్తున్నారు.అక్కడ అన్ని వసతులు ఫైనాన్షియల్ సిట్యుయేషన్‌నిబట్టి అందరికి ఉచితంగా ఇస్తున్నారు. పేదవారికి ఉచితంగా, ధనవంతులకు కొద్దిగా కలెక్ట్

చేస్తున్నారు. వారికి ట్రీట్‌మెంట్ వారే చేస్తున్నారు. రు.3,000, రు.4,000 వరకూ మందులకు అవుతుంది. పరీక్షలయినా ఇదే పరిస్థితి ఉంది. మద్రాసు దగ్గరగా ఉండడంవల్ల నెల్లూరు నుండి ఎక్కువ మంది రోగులు వెళుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో నెల్లూరు రెండవ స్థానంలో ఉంది. ఇది ఇబ్బందికరమయిన పరిస్థితి. ఇటువంటి పరిస్థితి ఈనాడు నెల్లూరులో నెలకొని ఉంది. మానవజాతి మనుగడకు సమస్య అయిన విషయం. ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించవలసిన అవసరం ఎంతయినా ఉంది. కార్యాచరణలో ఇందులో లోపాలు ఉంటాయి. ఈ వ్యాధి సోకిన వారికి మందులు ముఖ్యం కాదు. వారికి కావలసింది ముఖ్యంగా మానవ దృక్పథంతో చూడడం. ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా అంకితభావంతో పని చేసే సిబ్బందిని ఎంపిక చేసి మనం వారికి ఒక శానిటోరియంలాగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ వ్యాధి సోకిన వారిని బ్రతికించలేము కానీ వారి లైఫ్ స్పాన్‌ని ఐదారు సంవత్సరాలు పెంచడానికి అవకాశం ఉంది. ప్రైవేట్ డాక్టర్లు లక్షల లక్షలు కలెక్ట్‌చేయాలని లక్ష రూపాయల వరకూ డిమాండ్ చేస్తున్నారు. వీటన్నింటిని నిరోధించవలసిన అవసరం ఉంది.

( అంతరాయం )

వీరు కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దిక్కుతోచక మానసిక వేదనతో చనిపోతున్నారు. సైకో ట్రీట్‌మెంట్‌వల్ల వారు బాధపడుతున్నారు. సైకో క్రిందకు వెళ్లిపోతున్నారు. ఆ విధమైన ట్రాన్స్‌లో వారు పోతున్నారు. బ్లడ్ టెస్ట్‌కి విండో టైమ్ మూడు నిమిషాలు పడుతుంది, ఎలిస్సా టెస్ట్‌కి టైమ్ పడుతుంది. రు.300 పెట్టి బ్లడ్‌ని కొనుక్కోనివారు రు.1,800 పెట్టి పరీక్షలు చేసుకోలేరు.

( అంతరాయం )

నా ప్రశ్నకు సమాధానంగా సుదీర్ఘమైన చర్చ జరగాలి. దీని పరిష్కారంవైపు మనందరం పయనించాలి. మన దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండవస్థానంలో ఉంది. మొదటి స్థానంలోకి పోకుండా చేసుకుందామని దీనికిగాను శానిటోరియాన్ని ఏర్పాటు చేద్దాము. అందుకుగాను కనీసం ఒక ప్లాన్ అయినా తయారు చేయమని ఈనాటి నుండి మొదలుపెడితే బాగుంటుందని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిశోధనలు జరుగుతున్న దీనికి సరయిన మెడిసిన్ కనుక్కోలేదు. వేలాది రూపాయలు ప్రయోగాలలో ఖర్చు పెడుతూనే ఉన్నారు. మన రాష్ట్రానికి సంబంధించినం తవరకూ 1992-93లో డైరెక్టర్, ఎయిడ్స్‌అని ప్రత్యేకంగా ఒక శాఖను క్రియేట్ చేసి సబార్డినేట్ స్టాఫ్‌తో పెట్టడం జరిగింది. మద్రాసులో మంచి సెంటర్ పెట్టి చేస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో 15 సెంటర్లు ఉన్నాయి.

కేర్ అండ్ సజెస్ట్ సెంటర్స్ ఉన్నాయి. ఉస్మానియా ఆసుపత్రిలో 125 మంది రోగులకు ఉచితంగా మందులు ఇస్తున్నారు. ఈ సుఖవ్యాధిగ్రస్తులు ఎవరయితే ఉన్నారో, వారికి ట్రీట్‌మెంట్ జరిపే క్లీనిక్స్ 85 వరకూ మన రాష్ట్రంలో ఉన్నాయి. సుఖవ్యాధి సోకినవారు వెళ్లినప్పుడు హెచ్.ఐ.వి. ఉందోనని పాజిటివ్‌గా చూస్తున్నారు. తగు పరీక్షలు చేస్తున్నారు. ఈ వ్యాధి వచ్చిన తరువాత ట్రీట్‌మెంట్ లేదు, కానీ వ్యాధి సోకకుండా తగు జాగ్రత్త నిమిత్తం తగు రీతిలో ప్రచారం చేస్తే కొంతవరకూ నివారించవచ్చుననే మాట అందరికి తెలుసు. మన రాష్ట్రంలో ఉధృతంగా ఈ ఉద్యమం కొనసాగించడం, ప్రజలలో చైతన్యం కలిగించడం మొదలైన మార్గాల ద్వారా ప్రచారం సాగించాలి. ఈవ్యాధి సోకుతుంది, జాగ్రత పడండని సూచన ఇస్తున్నాము. ఇంకా రాబోయే రోజులలో ఈసంఖ్య తగ్గకుండా పెరుగుతోంది కాబట్టి ఇంకా దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయవలసి ఉంటే, చేస్తాము.

( అంతరాయం )

జనార్ధనరెడ్డిగారు ఏమో అంటున్నారు. ఆయనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా నేను తమకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారేదో మాట్లాడుతున్నారు .

మిస్టర్ స్పీకర్: నేను అలౌ చేయడం లేదు. ఇది ముఖ్యమైన ఇష్యూ. డిమాండ్స్ త్వరలో వస్తాయి. దాని మీద సుదీర్ఘంగా అప్పుడు చర్చించి మీ మీ అభిప్రాయాలు తెలపవచ్చు. సింగిల్ సప్లిమెంటరీ, 9.30 దాటింది. క్వశ్చన్ నెం: 124.

## జిల్లా గ్రంథాలయ సంస్థలకు గ్రాంట్లు విడుదల

ప్రశ్న నెం:100(124)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఎం. వెంకటరమణ – గౌ.న పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

ఎ) జిల్లా గ్రంథాలయ సంస్థలకు వేతనాలను, గ్రాంటుల బకాయిలను రెగ్యులర్‌గా విడుదల చేయడం లేదన్న విషయం వాస్తవమేనా?

బి) అయితే, నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థకు ఎప్పటిలోగా వేతన గ్రాంటును, ఫించను గ్రాంటును విడుదల చేయడమవుతుంది?

**పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు( శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి ):**

ఎ) అవునండి

బి) సాధ్యమైనంత త్వరగా గ్రాంట్లను విడుదల చేయడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది

శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి: ఈ గ్రంథాలయం చాలా ముఖ్యమయిన అంశం. మన గ్రామాలలో పట్టణాలలో దాదాపు 10, 15 సంవత్సరాల క్రితం ప్రతి ఒక్కరూ చదువుకుని పరిజ్ఞానాన్ని పొందేవారు. 10 సంవత్సరాల నుండి పూర్తిగా విస్మరించారు. ఒక్క గ్రామంలోనూ బిల్డింగ్ కట్టలేదు. డబ్బులు ఇవ్వలేదు. కొత్త పుస్తకాలు లేవు. 15 సంవత్సరాల నుండి ఒక్క అపాయింట్‌మెంట్ కూడా లేదు. 18 సంవత్సరాల నుండి ట్రాన్స్‌ఫర్ లేదు. అక్కడ ఒక్కరూ పని చేయడం లేదు. వారు రు.500 ఇచ్చి వేరే వారిని అపాయింట్ చేసే పరిస్థితి ఉంది. నెల్లూరులో చూస్తే, రు.1.14 లక్షల బకాయిలున్నాయని చెప్పారు. లోకల్‌బాడీస్ కలెక్ట్ చేసిన సెస్ పూర్తిగా గ్రంథాలయాలకు పాసాన్ చేయడం లేదు. కొంత మందికి రిటైర్ అయినా ఈనాటి వరకూ పెన్షన్ లేదు. పరిస్థితి దయనీయంగా ఉంది.దీని మీద ప్రత్యేకమయిన చర్య తీసుకొని నిధులు కేటాయించవలసిన అవసరం ఎంతయినా ఉంది. భవనాలు నిర్మించాలి. పుస్తకాలు కొనాలి. 10 సంవత్సరాలు ఒక్కపుస్తకం కూడా కొన లేదు. కొన్ని గ్రంథాలయాల్లో కరెంటు లేదు. ఫర్నీచర్ లేదు. మా నియోజకవర్గంలో వెళ్లినప్పుడు అక్కడ గ్రామాల్లో చూస్తున్నాము. మంత్రిగారు దీనికి ఏ విధంగా ఫండ్స్ అలాట్ చేస్తారో, బకాయిలు ఎప్పటిలోపల చెల్లిస్తారో, ఫించను ఎప్పటిలోపు చెల్లిస్తారో సమగ్రంగా తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థలో 2003-04లో బకాయిలు, వేతనాల క్రింద రు.14.60 లక్షలు విడుదల చేయడం జరిగింది. ఇంకా రు.115.97 లక్షల బకాయిలు ఉన్న మాట వాస్తవం. ఈ మొత్తం దశలవారీగా సాధ్యమైనంత త్వరలో విడుదల చేస్తాము. ఇప్పటివరకూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా గ్రంథాలయ సంస్థలకు ప్రభుత్వం ఇవ్వవలసిన

జీతాల బకాయిల గ్రాంటు రు.25.15 కోట్లు.  అలాగే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా గ్రంధాలయ సంస్థలకు ప్రభుత్వం ఇవ్వవలసిన  పెన్షన్ రు.17.95 కోట్లు .
ఉ.10.00

రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల నుండి జిల్లా గ్రంధాలయాలకు రావాల్సిన గ్రంధాలయ సెస్ రూ. 32 కోట్లు.  ఈ మొత్తాన్ని వెంటనే చెల్లించాల్సిందిగా స్థానిక సంస్థలకు సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను.  గ్రంధాలయ సెస్ లభిస్తున్న జిల్లాల్లోని గ్రంధాలయ సంస్థలకు జీతాలు, పెన్షన్స్ చెల్లిస్తున్నాము.  ఈ సెస్ వసూలు కాని జిల్లాల్లో వీటి చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది.  ఈ సెస్ రూ.8 చొప్పున, లైబ్రరీ సెస్ వసూలు చేసి,  జిల్లా గ్రంధాలయ సంస్థకి జమ చేయడం జరుగుతోంది.  జమచేసిన సెస్,  ప్రభుత్వానికి చెల్లించనందు వల్ల ఆలస్యం జరుగుతోంది.  నెల్లూరు జిల్లాలో 2003-04 సంవత్సరానికి రూ.33,72,550 లక్షలు వసూలైంది.  గత ఆరు సంవత్సరాల నుంచి రావాల్సిన లైబ్రరీ సెస్ బకాయిలు  రూ. 32 కోట్లు ఉంది.  రాష్ట్రంలో ఉన్న అన్ని మునిసిపల్ కార్పోరేషన్స్, మునిసిపాలిటీల్లో,  నోటిఫైడ్ పంచాయితీల్లో బకాయి ఉంది.  నెల్లూరు జిల్లాలో 31.3.2000 నాటికి రూ. 1,11,47,224 ల లైబ్రరీ సెస్ బకాయి ఉంది.  ఈ సెస్ గవర్నమెంట్‌కి వస్తే, వారు కట్టాల్సిన బకాయి వారికి చెల్లించాల్సిన వేతనాలకు సరిపోతుంది. అందుకే  నేను విజ్ఞప్తి చేసేదేమంటే, సకాలంలో బకాయిలు చెల్లించాలని కోరుతున్నాను.   స్థానిక సంస్థల వద్ద పేరుకుపోయిన బకాయిలు రాబట్టి గ్రంధాలయాభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. ప్రభాకరరెడ్డి :-  అధ్యక్షా, ఉద్యోగస్థులు సరిగా పనిచేయడం లేదు.  వారికి ట్రాన్స్‌ఫర్స్ లేవు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:-   రాష్ట్రంలో ఉన్న గ్రంధాలయాల్లో,  గ్రంధాలయ సిబ్బంది తక్కువగా ఉన్న మాట వాస్తవం. వివిధ క్యాటగిరీల్లో  మొత్తం 4,105 మంది సిబ్బంది ఉండగా, 2825 మందిని మాత్రమే బర్తీ చేయడం జరిగింది.   డైరెక్టు రిక్రూట్‌మెంట్ క్రింద 4,105 ఉండగా, 2877 మందిని మాత్రమే బర్తీ చేయడం జరిగింది.  డైరెక్ట్  రిక్రూట్‌మెంట్ క్రింద 1229 మందిని బర్తీ చేయాల్సి ఉంది.  గ్రామీణ గ్రంధాలయాల్లో పార్ట్‌టైమ్ లైబ్రేరియన్స్ పనిచేస్తున్నారు.   మొన్నటి వరకు బదిలీలను ఆపు చేయడం జరిగింది.   అక్కడున్న ఇబ్బందులను గమనించి, ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తముగా సిబ్బందిని బదిలీ చేయాలనే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ఉంది.  అతి త్వరలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి):-  అధ్యక్షా, సభలో అందరూ కొన్ని పదాలు తరచూ ఉపయోగిస్తున్నారు.   అవి 'త్వరలో చేస్తాం',  'అతి త్వరలో చేస్తాం'  'సాధ్యమైనంత త్వరలో చేస్తాం'  అని వాడుతున్నారు.  అతి త్వరలో అంటే 5 సంవత్సరాలు వారి పరిభాషలో.  త్వరలో  అంటే పది సంవత్సరాలు, సాధ్యమైనంత త్వరలో అంటే 20 సంవత్సరాలా?   ఈ పదాలకు ఏదైనా ఒక నిర్వచనం ఇవ్వాలి.  టైమ్ బౌన్డ్ గా పెడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :-  త్వరలో, అతి త్వరలో  అంటే అది అస్యూరెన్స్ క్రింద ట్రీట్ అవుతుంది.  అస్యూరెన్స్ కమిటీ దీనిని పరిశీలిస్తుంది.

## ప్రభుత్వ కళాశాలలో విద్యాప్రమాణాల మెరుగుదల

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 100-ఎ(82-డి)

శ్రీ దేవినేని రాజశేఖర్ - గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) ప్రభుత్వ కళాశాల్లో విద్యా ప్రమాణాలలో కార్పోరేటు కళాశాలలతో పోటీపడే స్థితిలో లేని విషయం వాస్తవమేనా ?
బి) అయితే,ప్రభుత్వ కళాశాలలో ప్రమాణలను మెరుగు పరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి ( శ్రీ పి. వెంకటేశ్వరరావు ):**

ఎ) లేదండి.
బి) ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు తగినంత ప్రోత్సాహకరంగా ఉన్నాయి.

శ్రీ డి.రాజశేఖర్ :- అధ్యక్షా, మంత్రిగారు, పభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు తగినంత ప్రోత్సాహకరంగా ఉన్నాయని అంటున్నారు. ఒకవైపు ప్రయివేటు కళాశాలల్లో, చాలా పోటీ తత్వంతో, బ్రహ్మాండమైన ఫెసిలిటీలు ఇచ్చే నడుపుతున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. వారికి సరైన ఫెసిలిటీలు కల్పించాలి. ల్యాబ్స్‌ని ఆధునికీకరించాలి. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి, నెల వారీ పరీక్షలు నిర్వహించడం, వంటి చర్యలు చేపట్టి విద్యా ప్రమాణాలు పెంచాలి. పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధి మార్కులు వచ్చిన విద్యార్థులకు, కార్పోరేటు కాలేజీల్లో ఏ విధంగానైతే ఫీజు ఎగ్జంప్షన్ ఇస్తున్నారో, అదే మాదిరిగా గవర్నమెంట్ కాలేజీల్లో చే రే అత్యధిక మార్కులు కల విద్యార్థులను ఎంకరేజ్ చేయడానికి గాను ఫీజు ఎగ్జంప్షన్ ఇస్తారా? అదే విధంగా ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న ల్యాబ్స్, విద్యాప్రమాణాలు పెంచే అవకాశం ఉందా ?

శ్రీ పి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, పదవ తరగతిలో హయ్యస్ట్ మార్కులు వచ్చిన వారిని ఫ్రీ గా చేర్చుకోవాలంటున్నారు. ప్రభుత్వ కాలేజీల్లో తీసుకొనే ఫీజు రూ.500ల వరకు ఉంటుంది. కాబట్టి అందరికీ ప్రోత్సాహం ఇస్తున్నట్లే. బుక్స్ వంటివి సప్లయి చేయాలంటే, ఇటువంటివి ఎంకరేజ్ చేయడానికి ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకొంటుంది. అత్యధి మార్కులు వచ్చిన విద్యార్థులు ప్రభుత్వ కాలేజీల్లో చేరితే, వారికి ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. రాజశేఖర్ :- అధ్యక్షా, రూ. 500లు వసూలు చేస్తామంటున్నారు. ఎవరైతే, హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నారో, వారు కార్పోరేట్ కాలేజీల్లో చేరలేకపోయామన్న బాధను నివృత్తి చేయడానికి, కార్పోరేటు కాలేజీల్లో అందించబడుతున్నటువంటి ఎడ్యుకేషన్ మాదిరిగా, ఈ కాలేజీల స్థాయిని పెంచాలి. ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులను బర్తీ చేసి మంచి విద్యా ప్రమాణాలు ఇవ్వాలి. ప్రభుత్వ కాలేజీల్లో ఉన్న ల్యాబ్స్‌ని మోడ్రనైజ్ చేయాల్సిన అవసరం ఉంది. దీని విషయమై తప్పకుండా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ కాలేజీల నిర్వహణ నిమిత్తం ఒక కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :- అధ్యక్షా, ఈ విద్యా ప్రమాణాల విషయంలో ప్రయివేటు కాలేజీలతో పోటీపడి, విద్యా ప్రమాణాలు ఇవ్వాలంటే అది సాధ్య పడదు. కనీస స్థాయిలోనైనా, మనం ప్రభుత్వ కాలేజీల్లో ఫెసిలిటీలు ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వ కాలేజీల్లో సబ్జెక్టుకి సంబంధించిన లెక్చరర్స్ పోస్టులు ఖళీగా ఉన్నాయి. ఎమ్.పి.సి., బి.పి.సి., జువాలజీ వంటి సబ్జెక్ట్ లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కనీసం ఈ సబ్జెక్టు లెక్చరర్ల పోస్టులైనా వేగంగా బర్తీ చేస్తే బాగుంటుంది. భవనాల విషయంలో చాలా చోట్ల మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీసుకొన్నాము. ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీ ఉండాలని, చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి మండలానికి జూనియర్ కాలేజీ మంజూరు చేశారు.

ఉ.10.10

ప్రతి మండలానికి కూడా జూనియర్ కళాశాల వుండాలని మేము కాలేజీని ఇవ్వడం జరిగింది.

( అంతరాయం )

వాస్తవం చెబుతున్నాను. వాస్తవమే నండీ. అన్ని మండలాలకు ఒక జూనియర్ కళాశాలను ఇచ్చాము. వాటికి సొంత భవనాలు లేవు. వాటిని తొందరగా మంజూరు చేయవలసిన అవసరం ఉంది, ఆ విధంగా చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఈ రోజు మా నర్సన్నపేటలో ఒక డిగ్రీ కళాశాల ఉంది. కాలేజీ ఏర్పాటు చేసి చాలా రోజులయినప్పటికీ , సైన్సు సబ్జెక్ట్ ఆ కాలేజీలో లేక పోవడం మూలంగా, సైన్స్ చదవాలనుకున్న విద్యార్థులు తప్పనిసరిగా ప్రయివేటు కళాశాలలను ఆశ్రయించవలసి వస్తున్నది. గత రెండు సార్లుగా నేను సభలో ఈ విషయమై ప్రస్తావించాను. ఇది చాలా ముఖ్యమైన విషయం . కాబట్టి దీనిని మంత్రి గారు నోట్ చేసుకుని నర్సన్నపేట డిగ్రీ కళాశాలలో వీలైనంత తొందరగా సైన్స్ సబ్జెక్ట్‌ను పెట్టవలసిందిగా కోరుతున్నాను.

SRI J. VENKAT RAO(Sathupalli): Speaker Sir, though it is a fact that the facilities in the private institutions are far superior to those in Government colleges, since funds are needed, I don't want to comment about it. But it is a well-known fact that the efficient Lecturers working in the Government colleges are working for salary, but they are all linked to private institutions and they are promoting these private institutions which is the main reason for down-fall of the Government colleges. So, I am asking the Hon'ble Minister what action he is contemplating against Lecturers who are linked to private institutions.

Thank you Sir,

శ్రీ కె. లక్ష్మణ మూర్తి (నాగూరు): అధ్యక్షా, మొదటిసారిగా అసెంబ్లీలో మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. కాలేజీలకు సంబంధించి మంత్రి గారు కార్పొరేట్ కళాశాలల స్థాయిలో గవర్నమెంట్ కళాశాలలు ఉన్నాయన్నారు. అది కరెక్ట్ కాదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఇప్పటిదాకా అనేక జూనియర్ కళాశాలలకు స్వంత భవనాలు లేవు. మా నియోజక వర్గంలో గుమలక్ష్మీపురం, కొమరాడ లలో జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వాటికి స్వంత భవనాలు లేని పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఎలా ఉంటాయని నేను అడుగుతున్నాను.

అదే విధంగా ఈ రోజు ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఒక సర్క్యులర్‌ను ఇష్యూ చేసింది. అందులో కాలేజీలకు అడ్మిషన్స్‌కై వచ్చిన విద్యార్థులు అందరినీ జాయిన్ చేసుకోవలసిందిగా చెప్పడం జరిగింది. చాలా సంతోషం. అందరికీ విద్య అందించ వలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. విద్యార్థులు అందరూ జాయిన్ అయ్యే పరిస్థితి ఉంది. అయితే ఈ రోజు 175 నుంచి 180 మంది విద్యార్థులు ఒక సెక్షన్‌లో జాయిన్ అవుతున్నారు. అ లాంటప్పుడు అంతమంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చదువు చెప్పడంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి. ' కొఠారి కమిషన్ ' నివేదికలో 1:20 పర్సెంట్ బోధన ఉండాలని చెబితే, ఈ రోజు 1:1.75 పర్సెంట్ అన్నట్లుగా ఉంది. ఇది సాధ్యంకాదు. కాబట్టి 1:40 పర్సెంట్‌గా దీనిని చేసి, అదనపు సెక్షన్స్‌ను పెట్టి లెక్చరర్స్‌ను నియమించవలసిన అవసరం ఉంది. ఆ దిశగా రానున్న కాలంలో కొత్తగా ప్రభుత్వ కాలేజీలలో కాంట్రాక్ట్ లెక్చరర్స్‌తో నింపుతున్నారు. ఎందుకంటే కాంట్రాక్ట్ లెక్చరర్స్, రెగ్యులర్ లెక్చరర్స్ కంటే తక్కువ స్థాయిలో సేవలు అందించడం జరుగుతుంది. దీని వల్ల విద్యా ప్రమాణాలు కుంటుపడుతున్నాయి. అంతే కాకుండా జూలై మాసం నుంచి ఫిబ్రవరి మాసం వరకూ ఈ కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఉంటారు. ఇప్పటి వరకూ ఆ లెక్చరర్స్‌ను నియమించిన పరిస్థితి లేదు. మరి అలాంటి సందర్భంలో సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకూ వారిని నియమిస్తే వారు కోర్సులను ఏ విధంగా పూర్తి

చేయగలుగుతారు? ఏ విధంగా విద్యార్థి విద్యా ప్రమాణాలను మెరుగు పరచ గలుగుతామని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను.

రానున్న కాలంలో ఈ కాంట్రాక్ట్ విధానాన్ని కొనసాగిస్తారా? రెగ్యులర్ విధానాన్ని కొనసాగిస్తారా? స్టాఫ్‌ను నియమించి విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేస్తారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ డి. సాంబయ్య (సంతనూతలపాడు): అధ్యక్షా, దళితులు, వెనుకబడిన తరగతుల వారు, ఆర్థికంగా బలోపేతంగాని వారు మాత్రమే ఈ కాలేజీలలో చేరుతున్నారు. చాలా మంది స్కాలర్‌షిప్స్ మీద ఆధారపడి చదివే వారు ప్రభుత్వ కళాశాలలో చేరుతున్నారు. వారి విద్యా స్థాయి ఈ కార్పోరేట్ కళాశాలలో చదివే వారితో సమానంగా ఉండటం లేదు. దాని వల్ల ఉద్యోగాలలో కూడా విద్యార్థులకు చాలా అన్యాయం జరుగుతున్నది. కాబట్టి ఈ ప్రభుత్వ కళాశాలలలోని విద్యార్థుల విద్యా స్థాయిని కార్పొరేట్ స్థాయికి పెంచడానికి ఏమైనా అవకాశం ఉందా? కార్పొరేట్ కాలేజీలలో పని చేసినటువంటి లెక్చరర్స్ చాలా మంది ప్రభుత్వ కళాశాలలో జీతాలు తీసుకుంటున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆ లెక్చరర్స్ అక్కడ, ఇక్కడ కూడా సంపాదించుకుంటున్నారు. ఈ ప్రభుత్వ కళాశాలల విద్యా స్థాయిని దిగజారుస్తున్నారు. అందువల్ల చాలా మంది పేద విద్యార్థులు అన్యాయానికి గురౌతున్నారు. కాబట్టి వారికి న్యాయం చేయవలసిన అవసరం ఉందని తమ ద్వారా మంత్రి గారికి మనవి చేసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ప్రతి కాలేజీలో కూడా పర్ఫార్మెన్స్ ను, నాణ్యతను పెంచడానికై జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏర్పాటు చేయించి రెగ్యులర్‌గా దానిని మానిటర్ చేయడం జరుగుతోంది. ప్రతి కాలేజీ యొక్క ప్రిన్సిపాల్‌కి కాలేజీ విద్యార్థుల రిజల్ట్స్ గురించి బాధ్యులను చేయడం జరుగుతోంది. అలాగే జూనియర్ లెక్చరర్స్ వారి సబ్జెక్ట్‌లలో ఫలితాలను బాగా సాధించేలా బోధించాలనీ, లేక పోతే అటువంటి ఉపాధ్యాయులపై యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది. ఇందు నిమిత్తం ప్రిన్స్‌పాల్ , లెక్చరర్స్‌కు ఓరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఇవ్వడం జరుగుతోంది. అలాగే, డి.ఇ.ఓ.లు, జిల్లాలో ఆర్.ఐ.ఏ లు , వారి యొక్క జ్యూరిస్‌డిక్షన్‌లోని కళాశాలలోని ఫలితాలపై బాధ్యత అప్పగించడం జరిగింది. గవర్నమెంట్ కాలేజీలలో ఫలితాలు బాగా వస్తున్నాయి. గత 5 సంవత్సరాలుగా రాష్ట్రం మొత్తంలో ని జూనియర్ కళాశాలలో పోలిస్తే, కృష్ణా జిల్లాలోని ' మొవ్వ క్షేత్రయ్య ' కాలేజీలో 95 పర్సెంట్ ఫలితాలు, అంటే అత్యధిక శాతం ఫలితాలు వస్తున్నాయి. అవి 5 సంవత్సరాలుగా కంటిన్యూస్‌గా వస్తున్నాయి.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో కోచింగ్ స్థాయిని పెంచడం కోసం ' మా టి. వి. ' ద్వారా కోచింగ్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు గానీ, లేదా 6 గంటల నుంచి 7 గంటల వరకు గానీ వారి వారి కన్వీనియన్స్‌ను బట్టి కోచింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాము. దాదాపు 600 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టి.వి. సెట్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమాన్ని అన్ని కాలేజీలలో విద్యార్థుల కోచింగ్‌లో అన్ని రకాల , అన్ని విధాలుగా ఇంప్రూవ్‌మెంట్ కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

ఇక సభ్యులు చెప్పినట్లుగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీలలో పని చేస్తున్న లెక్చరర్స్ ప్రయివేట్ కాలేజీలలో పని చేస్తున్నట్లుగా మా దృష్టికి వచ్చినట్లయితే తప్పకుండా అంటువంటి లెక్చరర్స్‌పైన తగు చర్యలు తీసుకుంటాము. వారి మీద చార్జ్ ప్రూవ్ అయితే ఉద్యోగం నుంచి కూడా తొలగించడం జరుగుతుందని మీద్వారా మనవి చేస్తున్నాను.

వేకెంట్ పోస్ట్లు ఏవయితే ఉన్నాయో వాటిని గురించి నిన్న కూడా నేను చెప్పడం జరిగింది. విద్యార్థులకు ఎకడమిక్‌గా చదువులో ఇబ్బందులు కలుగకుండా కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను నియమించడం జరుగుతోంది. నిజానికి జులైలో ఈ నియామకాలను మొదలు పెడదామనుకున్నాము. కానీ , ప్రస్తుతం ట్రాన్స్‌ఫర్స్ జరుగుతుండటం మూలంగా ఈ నియామకాలను ఆగస్టుకు వాయిదా వేయడం జరిగింది. తప్పకుండా వారిని ఆగస్టులో నియమించడం జరుగుతుంది. ఆ విధంగా విద్యార్థులకు ఎకడమిక్‌గా ఇబ్బందులు కలుగకుండా చూస్తాము.

బిసి, ఎస్‌సి వర్గాల విద్యార్థులు, పేద విద్యార్థులు గవర్నమెంట్ కాలేజీలలో చదువుతున్నారు. వారందరికీ మెరుగైన విద్యను అందించడం కోసం , అలాగే వారికి కూడా ప్రయివేటు కాలేజీలలో ఏ విధంగా అయితే ఎంసెట్ కోచింగ్ ఇస్తున్నారో, అలాగే ఇక్కడ కూడా కోచింగ్ ఇవ్వడం కొరకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నాం . ఇంప్రూవ్‌మెంట్ కోర్సుల ద్వారా జూనియర్ కాలేజీలలో మెరుగైన విద్యను అందించడం కొరకు 250 జూనియర్ కాలేజీలను గుర్తించడం జరుగుతోంది. 'మా టివి 'ద్వారా ఈ కోచింగ్‌ను ఇప్పించాలని నిర్ణయించాము. ఈ ఎంసెట్ కోచింగ్ సెప్టెంబర్ మాసం నుంచి ప్రారంభించడం జరుగుతుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఉ.10.20

తొందర్లో ల్యాబ్ ఫెసిలిటిస్ ,అకామిడేషన్, ఫర్నీచర్ ఇవి అన్నీ కూడా తప్పకుండా టేకప్ చేస్తాము. ప్రయివేటు కాలేజిలల్లో ఎకామిడేషన్ ప్రాబ్లమ్ మొన్నటి దాకా వున్నది వాళ్లు మెరుగైన అకామిడేషన్ ఇచ్చే పరిస్థితుల్లో లేరు. ప్రభుత్వ డ్యూటీ అన్నీ ప్రభుత్వ కాలేజిలలో బిల్డింగ్, ల్యాబ్, ఫర్నీచర్ ఇవి అన్నీ కూడా రానున్న కాలంలో తుప్పకుండా మెరుగైన సేవలు చేస్తాము. గత ప్రభుత్వం వీటి మీద సరైన దృష్టి పెట్టకుండా చేయడం మూలనా ఈ పరిస్థితి కాలేజిలకు ఏర్పడింది, తప్పకుండా రానున్నకాలంలో వీటిని ఏర్పాటు చేస్తామని మనవిచేస్తున్నాను. అచ్చంనాయుడు గారు ఇది మీ ప్రభుత్వ నిర్వాకమే, గత 8,9 సంవత్సరాలనుంచి లెక్చరర్సును రిక్రూట్ చేయకపోవడంవల్ల జగిరిన ఈ గ్యాప్. దాదాపు మూడు వేల మంది లెక్చరర్స కాలేజిలలో ఖాళీగా ఉన్నాయి. దానికి కారణం మీరుచేసింది తప్పిస్తే వేరే కారణం కాదని కూడా నేను మనవిచేస్తున్నాను. ఈ రోజు 70 కాలేజిస్ లేని మండలాలు ఉన్నాయి, వీటిలో కూడా మేము అప్లికేషన్సు కాల్‌ఫర్ చేయించినాము. ఎవరైనాసరే అప్లికేషన్ పెట్టుకొని ముందుకు వస్తే తప్పకుండా కాలేజిలకు పర్మిషన్ఇస్తాము, ప్రభుత్వం సిద్ధంగా వుందని మీద్వారా మనవిచేస్తున్నాను.

## మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులే ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకొనుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .100-బి (84-జి.)

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్), ఎస్.స్వర్ణసుధాకర్(అమరచింత), సి. నర్సిరెడ్డి (మక్తల్) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

ఎ) మహబూబ్‌నగర్ జిల్లాలోని రైతులు తమ స్వంత ఖర్చుతో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకొని, వాటి ద్వారా తమ భూములకు విద్యుత్‌ను పొందుతున్న విషయం వాస్తవమేనా?

బి) అయితే, స్థాపించినట్టి ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్య ఎంత?

సి) అట్టి ట్రానుఫార్మర్లకు అయిన వ్యయాన్ని రైతులకు తిరిగి చెల్లించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**ముఖ్యమంత్రిగారి తరుపున ఫైనాన్సు అండ్ లెజిస్లేటివ్ ఎఫైర్సు మంత్రి గారు ( శ్రీ కె. రోశయ్య):**

ఎ) అవునండి.
బి) జిల్లాలో 305 అనధికార ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకొన్నారు.
సి) లేదండి.

శ్రీమతి డి.కె.అరుణ: అధ్యక్షా, మా మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. అప్పటి ప్రభుత్వం రైతులకు అవసరమైన అన్ని ట్రాన్సుఫారాలు ఇవ్వకపోవడంవల్ల అక్కడి రైతులు అప్పులు చేసి సొంతంగా ట్రాన్సుఫారాలు కొనుగోలు చేసుకున్నారు. ఈ ట్రాన్సుఫారాలను రిపేరు చేయడానికి తీసుకొనివెళ్లితే నిరాకరిస్తున్నారు.రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. సొంత డబ్బులతో రిపేరు చేయించుకోలేక నానా నఅవస్థలు పడుతున్నారు. ఈరోజు రైతుల పరిస్థితి అందరికి తెలిసిందే. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగం మన రాష్ట్రంలోనే అన్ని రంగాలలో వెనుకబడిపోయారు. మా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న ట్రాన్సుఫారాలు అన్నీ కూడా ఉచితంగా రెగ్యులరైజ్‌చేయాలని మిమ్ములను కోరుతున్నాను. మిమ్ములను ఖరీదు కట్టి ఇవ్వమని అడిగాము రైతులు అప్పులు చేసి కొన్నారు. కనీసం వాటిని రెగ్యులరైజ్ చేయండి లేదా ఉచితంగా వాటిని రిప్లేస్ చేయండని తమరిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇది ఒక విచిత్రమైన పరిస్థితి మహబూబ్‌నగర్ జిల్లాలో 305 ట్రాన్సుఫారాలు ఆధికారం లేకుండా రైతులే సొంతంగా ఖర్చు పెట్టుకున్నారు. వారే డెరక్టుగా పవర్ డ్రా చేస్తున్నారు. బహుశ 8,9 సంవత్సరాలుగా ఇలాగే కొనసాగుతుంది. నాకు అనిపిస్తుంది ఇది చూసి వారి ప్రశ్న దగ్గర పెట్టుకుని జవాబు రాబట్టడానికి ప్రయత్నం చేసినప్పుడు అసలు అక్కడ అడ్మినిస్ట్రేషన్ ఉందా? నాకు అర్థం కావడం లేదు. ఈ రాష్ట్రంలోనే కాదు ఈ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా సొంతంగా ట్రాన్సుఫార్మాలు పెట్టుకొని పవర్ డ్రా చేయడం ఎలా సాధ్యం నాకు అర్థం కావడం లేదు. అక్కడ ఉన్నటువంటి అధికారుల తోడ్పాటు వుంటె తప్ప ట్రాన్సుఫారాలు పెట్టుకొని ఎవరికన్నా సాధ్యం అవుతుందా అండీ? ఒక రకంగా చెప్పాలంటే డిపార్టుమెంటులో ఉన్నటువంటి అధి కారులు స్థానిక రైతులతో కుమ్మక్కై ట్రాన్సుఫారాలు సొంతంగా పెట్టుకున్నారు. మీటర్లు లేవు, పవర్ డ్రా చేస్తున్నారు, చార్జీస్ పే చేసేది లేదు. పై పెచ్చు సోదరీమణి అడిగినటువంటి ప్రశ్న ఏమంటే వీటిని గవర్నమెంటు వర్కుషాపు తీసుకొనివెళితే వాళ్లు రిపేరు చేయడం లేదు. ఇవి అనాథరైజ్డు ట్రాన్సుఫారాలు, ఇది ఎలా సాధ్యమో నాకు అర్థం కావడం లేదు. ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ దృష్టికి రాకుండా ఎలా పోయింది నాకు తెలియదు. అందువల్ల వారు అడిగిన ప్రశ్న పేద రైతులు, ఎవరైనా చట్ట విరుద్ధంగా ట్రాన్సుఫారాలు పెట్టుకుంటే ఆ ట్రాన్సుఫారాలకు కాంపెన్‌జేషన్ ఇవ్వడం ఉత్పన్నం కాదు. వాస్తం చెప్పాలంటే వారు మొన్నటివరకు పవర్ వాడినటువంటి పవర్‌కి చార్జీస్ కూడా కట్టాలి. అసలు ట్రాన్సుఫారాలు పెట్టుకున్నదానికి పెనాల్టీ కూడా వేయాలి సంబందిత అధికారుల మీద చర్య కూడా తీసుకోవాలి తప్ప, దీనిని రెగ్యులరైజ్ చేసే పద్ధతి ఉండదు.

శ్రీమతి ఎస్. స్వర్ణసుధాకర్: అధ్యక్షా, అసలే కరువు జిల్లా, ఆ పైన వలస జీవులు, బ్రతుకుబరువైనా, గుండె చెరువైనా, ఉన్న ఊళ్లో బ్రతకాలని ఒకే ఒక ఆశతో రైతులు కష్టపడి ఉన్న ఎకరం, అర్ధ ఎకరంలో పండించుకొని జీవిద్దాము అంటే పండించిన పంట తినడానికి సరిపోవడం లేదు. అటువంటప్పుడు ట్రాన్సుఫారాలు కొనుగోలు చేసే శక్తి వారికి ఎక్కడది? దయచేసి మానవతా దృష్టితో ట్రాన్సుఫారాలు కొనుగోలు చేసిన ఖరీదు తిరిగి ఇప్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. నర్శిరెడ్డి: అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో కరెంటు సప్లయి సరిగాలేదు. ఓల్టేజి కూడా పడిపోయి ఉండేది, లేదా ఓల్టేజి ఇంప్రూవ్‌మెంటు కోసం అక్కడ ఉన్నటువంటి అధికారులు మీరు ట్రాన్సుఫారాలు తెచ్చుకోండి ఓల్టేజి ఇంప్రూవ్ అవుతుంది ఎక్కడ నుంచి అయినా తెచుక్కోండి అని చెప్పారు. అక్కడ ఉన్నటువంటి రైతులు నానా బాధలు పడి ఎక్కడెక్కడో తిరిగి డబ్బులు ఇచ్చి ట్రాన్సుఫారాలు తెచ్చి ప్రభుత్వానికి సహాయం చేసి కరెంటు తెచ్చుకున్నారు. నిజంగా

ట్రాన్సుఫారాలు ఏర్పాటు అంటే అది ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన పని రైతులు ఏర్పాటు చేసుకున్నారు. అంటే అది ప్రభుత్వానికి సాయం చేస్తునటువంటిదిగా వుంది. అవి అన్ని కూడా అన్‌ఆథరైజ్డు ట్రాన్సుఫారాలు అని అనడం అర్ధం లేదు. వాటి అన్నిటిని ఆథరైజ్డు ట్రాన్సుఫారాలుగా ట్రీట్ చేయాలి, వీలైతే వాటి ఖరీదు కూడా వాటికి చెల్లించాలి. ఆ ట్రాన్సుఫారాలు కాలిపోతున్నా రిపేరు చేయకుండా కూడా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆ ఆంక్షలు అన్ని తొలగించి కాలిపోయిన వాటిని వెంటనే రిపేరు చేసి రైతులకు సాయం చేయాలని నేను ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులు నర్సిరెడ్డిగారు రైతుల ఇబ్బందుల గురించి చెప్పారు, వారితో నేను ఏకీభవిస్తున్నాను. అంత మాత్రంతో చట్టం లేదా? విధానం లేదా? అసలు ప్రభుత్వ వ్యవస్థలో అనాథరైజ్డుగా వారు ట్రాన్సుఫారాలు పెట్టుకొని పవర్ డ్రా చేసి ఒక్క రూపాయి బిల్లు కట్టకుండా ఇప్పుడు ఇబ్బందిగా వుంది అంటే ఎట్లా అండీ?

శ్రీ సి. నర్సిరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ఏమి చెబుతున్నారు అంటే రైతులు ఒక్క నయాపైసా కట్టకుండా అనాథరైజ్డుగా కరెంటు తీసుకునారని చెబుతున్నారు. మేము అడిగేది ట్రాన్సుఫారాలు ఇంప్రూవ్ లోఓల్టేజి రైతులు మోటార్లు నడవడానికి లో ఓల్టేజి ఇంప్రూవ్ చేసి కరెంటు సప్లయి కావడానికి ప్రభుత్వం చేయలేని పని రైతులు చేశారు. దానిని అనాథరైజ్డు అంటే ఎట్లా?

ఉ.10.30

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇక్కడ అర్థంచేసుకోవలసిన విషయం ఒకటి ఉన్నది. ఒక వేళ ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఆథరైజ్డ్‌గా ఉంటే దానిక్రింద ఉన్నటువంటి కనెక్షన్స్ more than the required number ఉంటే ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్‌లోడ్ అవుతున్నప్పుడు దాని కెపాసిటీని పెంచకపోయినట్లయితే ట్రాన్స్‌ఫార్మర్ పగిలిపోవటానికి, మోటర్స్ తగలబడిపోవటానికి అవకాశం ఉంది. అది ప్రభుత్వ వైఫల్యం క్రిందకు వస్తుంది. నాకు ఉన్న సమాచారం ప్రకారం అక్కడ జరుగుతోంది అది కాదు. అక్కడ ట్రాన్స్‌ఫార్మర్లే రైతాంగం వారంతట వారు పెట్టుకున్నారు, ఇంప్రూవ్‌మెంట్ కాదు. పవర్ సరాసరిగా డ్రా చేస్తున్నారు. అనాథరైజ్డ్ కనెక్షన్స్ విపరీతంగా పెరిగిపోయినందువల్ల లో ఓల్టేజ్ ప్రాబ్లం వస్తుంది. లో ఓల్టేజ్ ప్రాబ్లం వచ్చినప్పుడు అదనపు కెపాసిటీగల ట్రాన్స్‌ఫార్మర్‌ను పెట్టాలని ట్రాన్స్‌కో మీద ఒత్తిడి తీసుకురావాలి తప్ప వారంతట వారు ట్రాన్స్‌ఫార్మర్స్‌ను పెట్టుకోవటం సరైన పద్ధతి కాదు. దీనికి నర్సిరెడ్డిగారు కూడా అంగీకరిస్తారు. ఇది ఎన్నేళ్లుగా జరుగుతుందో నాకు అర్థంకావటంలేదు. మహబూబ్‌నగర్‌లో ఈ రకమైన వ్యవహారం నడిచిన ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో భాగంగానే ఉందా అని ఒకసారి అన్పిస్తోంది. లేకపోతే ఇదేదైనా ప్రత్యేకమైన చట్టం క్రింద వ్యవహరించబడిందేమో నాకైతే అర్థంకావటంలేదు. ఇన్ని సంవత్సరరాలుగా అనాథరైజ్డ్‌గా ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టుకుని పవర్ డ్రా చేస్తూ ఉంటే ప్రభుత్వ వ్యవస్థ అయిన ట్రాన్స్‌కో కానీయండి, మరొక డిపార్ట్‌మెంట్ కానీయండి ఎలా అనుమతి ఇచ్చారో నాకు అర్థంకావటంలేదు. రైతులు వారంతట వారే ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టుకోవటం ఇంపాజిబుల్, ఇంపాజిబుల్. అది జరిగే పని కాదు. లోకల్‌గా ఉన్న అధికారులు కూడా సహకరించి లైన్‌నుండి పవర్ వెళ్లకుండా ఆపి ట్రాన్స్‌ఫార్మర్ పెట్టుకోవటానికి సహాయపడితే తప్ప ఇది సాధ్యం కాదని మనవిచేస్తున్నాను. ఇదివరలో ఏమి జరిగిందో నాకు తెలియదు. ఈ విషయాన్ని ఒక ఉన్నతాధికారిచేత క్షుణ్ణంగా ఎగ్జామిన్ చేయిస్తాను. what went wrong, where it went wrong, ఎవరి లాప్సెస్‌వల్ల ఇది జరిగింది, దీనివల్ల రైతులు నష్టపోయారా లేక లాభపడ్డారా, ప్రభుత్వ బాధ్యత ఏమిటి అనే విషయాలను టెక్నికల్‌గా నాలెడ్జ్ ఉన్న ఒక ఉన్నతాధికారిచేత సమగ్ర విచారణ చేయించి తిరిగి సభకు ఇన్‌ఫామ్ చేస్తాను.

శ్రీ జె. కృష్ణారావు(కొల్లాపూర్): అధ్యక్షా, పాలమూరు జిల్లాలో రైతులు సొంతంగా ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. వందల కొలది ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయి. మంత్రిగారిని మీద్వారా ఒకటి అడుగుతున్నాను. ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంగాని, ఎస్.సి. బోర్‌వెల్స్ విషయంగాని ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌వారి రికార్డ్స్‌కు, గ్రౌండ్ రియాలిటీస్‌కు పొంతన లేదు. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అసలు డిపార్ట్‌మెంట్ ఉందా, లేదా అనే పరిస్థితి ఉన్నది. గత నాలుగు

సంవత్సరాలనుండి డి.డి.ఆర్.సి. సమావేశాల్లో చాలాసార్లు మొత్తుకున్నాము. ఎస్.సి. కార్పొరేషన్‌వారు విద్యుత్ సంస్థకు రూ.8 కోట్ల డబ్బు చెల్లించారు. ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌వారు ఎస్.సి. బోర్‌వెల్స్‌ను ట్రాన్స్‌ఫార్మర్స్‌కు కనెక్ట్ చేశామని అంటున్నారు. కాని ఎస్.సి. కార్పొరేషన్‌వారు వెరిఫై చేస్తే దాదాపు 70% ఎస్.సి. బోర్‌వెల్స్ ఎలక్ట్రిఫికేషన్ జరుగలేదు. Records say something whereas ground realities say some other thing. Who is responsible for this? What is the root cause? అందువలన సమగ్ర విచారణ చేయించి ఎస్.సి.లకు ఉద్దేశించబడిన బోర్‌వెల్స్‌కు కనెక్షన్స్ ఇప్పించి వారిని ఆదుకోవాలని, అధికారులమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్దనరెడ్డి(నాగర్ కర్నూల్): అధ్యక్షా, గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఏయే కాన్‌స్టిట్యుయెన్సీలలోని రైతులు ఎట్లా కొనుక్కొచ్చి ఆ ట్రాన్స్‌ఫార్మర్స్ బిగించుకున్నారు? వీలుంటే మండలాలవారీగా లేదంటే కాన్‌స్టిట్యుయెన్సీలవారీగా వివరాలు ఇవ్వాలి. రైతులు ఎప్పటినుండి ట్రాన్స్‌ఫార్మర్స్ కొనుక్కురావటం ప్రారంభించారు? గత సంవత్సరాల్లోనే ఇది జరిగిందా లేక ముందునుండే ఈ పరిస్థితులు ఉన్నాయా? 300 ట్రాన్స్‌ఫార్మర్స్ అని వారు అంటున్నారు. మేము 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మా జిల్లాలో 7,000 ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కడ అవసరమైతే అక్కడ ఇవ్వమన్నాము. ఈ రాష్ట్రంలో అత్యధికంగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వటం జరిగింది. గౌరవసభ్యుల అందరి అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తాను. ఒకవేళ రైతులు తమ డబ్బుతో ట్రాన్స్‌ఫార్మర్స్ కొని ఉంటే ఆ డబ్బును రీఇంబర్స్ చేయమనండి. రైతుల మీద చర్యలు తీసుకుంటామంటారు ఏమిటి? వారిది ఉచిత కరెంట్ కదా? ఉచిత కరెంట్ అంటేనే ఓట్లు వేశారు. ఈరోజు వారి మీద చర్యలు తీసుకుంటామంటే రైతులు భయపడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులైన జనార్దనరెడ్డిగారు మహబూబ్‌నగర్ జిల్లా వాస్తవ్యులని నేను అనుకుంటున్నాను. వారి ముక్కు క్రింద ఏమి జరుగుతోందో వారికి తెలియకుండా ఇక్కడకు వచ్చి ''ఎట్లా జరుగుతుంది, మేము 7,000 ఇచ్చాము, ఏమైపోయాయి'' అంటున్నారు. ఈ కబుర్లు చెప్పి ఈ సభను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయకూడదు. మీరు రికార్డ్స్ తిరగేయండి అధ్యక్షా. ఇదెలా సాధ్యమైనది? అధికారుల ప్రమేయం లేకుండా ఒక ట్రాన్స్‌ఫార్మర్ పెట్టటం ఒక సాధారణ పౌరుడికిగాని, రైతుకుగాని దుస్సాధ్యం, దుస్సాధ్యం, దుస్సాధ్యం అని మూడుసార్లు చెప్పాను. ఆవిధంగా చెప్పి, ఎలా జరిగిందో విచారణచేసి సభముందు పెడతానన్నాను. పాపం ఆయన ఉద్దేశ్యం రైతుల మీద పెనాల్టీ వేయమనా? రైతుల మీద పెనాల్టీ వేయమనేదే మీ ఉద్దేశ్యమా? మరెందుకు చెబుతున్నారు? నేను చెప్పని మాటను, నేను ఉచ్చరించని మాటను ఎందుకు చెబుతున్నారు? వెనుకటికి ఒక దొంగ ఏ వస్తువు కాజేయాలా అని ఇంట్లో కాపాలా కాస్తున్నాడట.............

శ్రీ ఇ. దయాకరరావు(వర్ధన్నపేట): శాస్త్రాలు వద్దు.

శ్రీ కె. రోశయ్య: శాస్త్రాలు వద్దా? మీ కబుర్లు వినాలా? నమస్కారం, కూర్చోండి. దయచేసి కూర్చోండి. మీ తెలివితేటలు కాస్త ఆపి కూర్చోండి.

శ్రీ ఇ. దయాకరరావు: ఏమి మాట్లాడుతున్నావు?

శ్రీ కె. రోశయ్య: జాగ్రత్త. ఇది సభ. నాలిక పారేసుకోమాకు. సభలో మర్యాద పాటించటం నేర్చుకోండి. ప్రతిపక్ష నాయకున్ని కోరుతున్నాను. మీ వెనుక ఉన్న సభ్యున్ని శాసనసభా సాంప్రదాయాలు గౌరవించేట్లు నేర్చుకోమనండి.

MR. SPEAEKR: When a senior Minister is addressing, మెంబర్స్ restraintగా ఉండాలి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, శృతిమించి మాట్లాడితే అర్థంచేసుకోగలను. కాని అనుచితంగా శాసనసభా సాంప్రదాయలను, విలువలను మంటగలిపే విధంగా మాట్లాడటం మాత్రం చేయకూడదు.

మిస్టర్ స్పీకర్: మాట్లాడేప్పుడు ఎవరికైనా సరే you have to pay respect. Due respect ఇవ్వాలి.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, ఆవిధంగా ఎవరు మాట్లాడారు? ఏమి మాట్లాడాను?

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి. సీనియర్ సభ్యులు మాట్లాడేప్పుడు మనం గౌరవించాలి. That is not the right behaviour. Please take your seat.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, దయచేసి ఈ సభలో గౌరవంగా ప్రవర్తించాలని సభ్యులను మీరు వార్న్ చేయవలసిన అవసరం ఉంది. This is not the first time. చాలా సందర్భాల్లో, చాలాసార్లు వారు ఈవిధంగా చేశారు. పెద్దలు రోశయ్యగారికి 70 సంవత్సరాలు. వారు అనుభవం ఉన్నవారు. వారేమి మాట్లాడుతున్నారు? వారు ఇస్యూ మీద మాట్లాడారు. జనార్ధనరెడ్డిగారు మిస్ఇంటర్ప్రెట్ చేసి అతని మాటలను మంత్రిగారి నోట్లో పెట్టటానికి ప్రయత్నం చేస్తుంటే, అది సరైన పద్ధతి కాదని చెబుతుంటే, ''ఏమయ్యా, ఏమి మాట్లాడుతున్నావ్'' అని అంటుంటే will you allow it? They cannot take the House into ransom. It is not the way. ఇది టాలరేట్ చేయటానికి మేమెవ్వరం ఇక్కడ తయారుగాలేము. వారి వయసుకైనా గౌరవం ఇవ్వాలి. మీవద్ద అవకాశం తీసుకుని మాట్లాడాము. ఇస్యూ మీదనే డిస్కస్ చేశాము. దయచేసి మంత్రిగారికి క్షమార్పణ చెప్పాలి. క్షమార్పణ చెప్పి ఈ సభ గౌరవాన్ని పెంచాలి. క్షమార్పణ అతనే స్వచ్ఛందంగా చెబితే ఈ సభకు, అతనికి కూడా గౌరవం పెరుగుతుంది. ఇది కంటిన్యూ కాకుండా ఒక చోట దీనికి అడ్డుకట్ట వేయాలి.

మిస్టర్ స్పీకర్: హెల్దీ పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ప్రకారం నడుచుకోవాలి.
ఉ.10.40

శ్రీ ఇ. దయాకర్ రావు: అధ్యక్షా, ఏజ్కు తగినట్లు ఎవరినైనా సరే గౌరవించడానికి నేను సిద్ధంగా వున్నాను. ఇందులో ఏమీ అనుమానం లేదు. నేను వారిని కించపరిచేటట్లు మాట్లాడానన్నారు. కాని అది నిజం కాదు. వారే "జాగ్రత్త"..........అని " తెలివి వున్నదా"........అంటూ మాట్లాడారు. అధ్యక్షా, నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. మా సంభాషణంతా రికార్డ్ అయి వుంటుంది కాబట్టి జరిగిన దానిలో నా తప్పు వుంటే సభ తీసుకునే ఏ నిర్ణయానికైనా నేను కట్టుబడి వుంటాను. రఘు వీరారెడ్డి గారు కిందిది మీదికి, మీదిది కిందికి చేసి మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఇదిఎంత మాత్రం మంచిది కాదు. మీకు మీకు మధ్య ఏమైనా కోపం వుంటే అది మీరే చూసుకోండి రోశయ్య గారు మాటి మాటికి తిప్పుకుంటూ మాట్లాడడం, వ్యంగ్యంగా మాట్లాడడం బంద్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, సాంప్రదాయబద్దంగా మనం సభను నడుపుకోవలసిన అవసరముంది. సభలోఇంతమంది వున్నారు. ఎవరిపైన అయినా ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయా? మీపైనే పదే పదే ఆరోపణలు వస్తున్నాయంటే మీ ప్రవర్తన సవ్యంగా లేదనే కదా! కాబట్టి శాసన సభ నిబంధనల ప్రకారం వున్నప్పుడు ఇలాంటి ఆరోపణలు రావు కదా! అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు వారికి, మాకు మంచి సలహాలు ఇస్తారనుకున్నాను. కాని వారు ముందు వరసలో కూర్చొని వెనక్కు తిరిగి ఏదో మాట్లాడుతున్నారు తప్ప సలహాలిచ్చే పరిస్థితి కనపడటం లేదు.అధ్యక్షా, రైతులపైన పెనాల్టీ వేస్తామని, వారిని ఇబ్బందుల పాలు చేస్తామని నేను అనలేదు. ఇలాంటి విషయాలు ఏవిధంగా జరిగాయన్న దానిని గురించి ఒక technically qualified man ను

పంపించి ఏవిధంగా జరుగుతున్నది, ఎన్నాళ్ల నుంచి జరుగుతున్నది, how to rectify it అన్న విషయాలను, తెలుసుకొని చెబుతానన్నానే కాని దానికి జనార్ధన రెడ్డి గారు రైతుల మీద పెనాల్టీ వేసి వాళ్లను ఇబ్బందుల పాలు చేస్తారా అని అంటే ఎలా? ఆయనకు తెలియకుండా ఆ జిల్లాలో ఎలా జరిగిందని నేను అడుగుతూ జరిగిన నేరాన్ని సరిదిద్దే ప్రయత్నం చేద్దామన్నానే తప్ప దానిని మీరు మా నెత్తిన వేసి ఈ 50 రోజుల్లో మీరు వచ్చి చేశారని చెప్పే ప్రయత్నం ఏమాత్రం చేయకండి.

శ్రీ ఎన్.నర్సింహయ్య: అధ్యక్షా, సోదరి అడిగిన ప్రశ్న స్ట్రెయిట్‌గా వుంది.సమాధానం చెప్పే విషయంలో అధికారులు మంత్రి గారికి సరిగాబ్రీఫ్ చేయలేదేమోనని భావిస్తున్నాను. ఎందుకంటే ఈ విషయంలో నేను స్వయంగా ఒక బాధితుడిని. ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటు వాళ్లు రు.200 సెస్ కింద వసూలు చేసినప్పటికీఫ్యూజ్ వైర్ కాని కేబుల్ వైర్ కాని ఎలాంటి మెటీరియల్ కూడా సప్లై చేయలేదు. లక్ష రూపాయలు పెట్టి రైతు బోర్ వేసుకొని, మోటార్ పెట్టుకొని నడుపుకుంటుంటే దొంగతనం చేశావంటే ఎలా?గతంలో పరిపాలించిన పెద్దల నిర్వాకమే ఇది. కాబట్టిఈ సమస్య పరిష్కారం కోసం ముందుగా ఇలాంటి రైతులను పెద్ద రైతులా, చిన్న రైతులా అన్న విషయాన్ని క్లాసిఫై చేయండి. చిన్న రైతులంటే వారికి రెగ్యులరైజ్ చేయండి. ఎందుకంటే మీరు రైతుల రాజ్యం తెస్తామని, ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అంటున్నారు కాబట్టి ఇలాంటి చిన్న రైతులకు ఉపయోగపడేవిధంగా మీరు చర్యలు తీసుకోండి. ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడున్నాయో, సైడ్ బై సైడ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడున్నాయో లిస్టవుట్ చేసి వాటికి సంబంధించిన చర్యలు తీసుకోండి. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటు వాళ్లు 24 గంటల్లోపల ఇవ్వాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లను వాళ్లదగ్గర స్టాక్ వున్నప్పటికీ ఇవ్వకుండా పెట్టుకున్నారు. అలా ఐడిల్‌గా పెట్టుకోకుండా రైతులకు ఇచ్చినట్లయితే కోట్లాది రూపాయల ఉత్పత్తి జరుగుతుంది కదా?తద్వారా కోట్లాది రూపాయల రెవిన్యూ ప్రభుత్వానికి వస్తుంది కదా?పాలమూరు జిల్లా ఎంత వెనుకబడిన జిల్లానో అందరికీ తెలిసిందే. కాని వారు ఎంత గంభీరంగా గర్జించినా పెద్దలు నాశనం చేసిన జిల్లా కూడా అదే. మీరు కమిటీ అన్నారు. కమిటీ ఎందుకు సార్?కమిటీ వేయనవసరం లేదు. మీరు రెగ్యులరైజ్ చేయడం కోసం చర్యలు తీసుకోండి. ఉచిత కరెంటు ఇస్తామని పెద్దలు వై ఎస్ రాజశేఖర రెడ్డి గారు ప్రకటించిన తరువాత రైతులు ఎక్కువ మంది దీనిని ఉపయోగించుకుంటున్నారు. అందువల్ల సహజంగానే ఓవర్‌లోడ్ సమస్య తలెత్తింది. దీనిని రెక్టిఫై చేయడానికి గాని అదేవిధంగా రెగ్యులరైజ్ చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.సోదరి అరుణ గారు అడిగిన విధంగా వాటిని ఎప్పటిలోపల రెగ్యులరైజ్ చేస్తారో, ఏవిధంగా రెక్టిఫై చేస్తారో చెప్పవలసిన అవసరముంది.

శ్రీ సిహెచ్ వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ ఉచిత విద్యుత్‌కు సంబంధించిన సమస్య చాలా ప్రాముఖ్యత కలది. వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫస్ట్‌గా ఉచిత విద్యుత్‌ను ప్రకటించింది. దీనికి రైతులందరూ చాలా సంతోషంగా వున్నారు. ఈరోజున్న పరిస్థితి ఏమంటే రైతులు........ నిజంగా మహబూబ్‌నగర్ జిల్లా మాత్రమే కాదు కరీంనగర్ జిల్లా కాదు చాలా జిల్లాలలో కూడా ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయిపోవడం వల్ల లోవోల్టేజీ ప్రాబ్లం వల్ల మోటార్లు కాలిపోయి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి అందరికీ తెలిసిందే. ఫ్యూజ్ వైర్, కేబుల్ వైర్, ఆయిల్ వంటి మెటీరియల్ ఇవ్వనందువల్ల మొత్తం ట్రాన్స్‌ఫార్మర్లు బొత్తిగా ఐడిల్‌గా పడివుంటున్నాయి. ఈ మెటీరియల్ ఇవ్వడానికి నెల, రెండు నెలలు కూడా పడుతున్నది. కాబట్టి అన్ని జిల్లాలలో ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించి, అన్ని కోణాలలోనూ అధ్యయనం చేసి వాటిని రెగ్యులరైజ్ చేయవలసిన అవసరముంది.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, నేను రోశయ్య గారిని సూటిగా ఒక్కటే అడిగాను. ఏయే కాన్స్టిట్యుయన్సీలో ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎన్నెన్ని వున్నాయో వాటి వివరాలు ప్రకటించమని కోరాను.ఎందుకంటే గతంలో నేను అధికారులను పంపించి టోటల్‌గా జిల్లాలో ఎన్ని వున్నాయో వెరిఫై చేయించడం జరిగింది. ఆ వివరాలనుమా జిల్లా పరిషత్ మీటింగ్‌లో కాని, డీడీ ఆర్‌సీ మీటింగ్‌లో కాని ప్రకటించడం కూడా జరిగింది. ఇప్పుడే అరుణ గారు చెప్పారు మా మహబూబ్‌నగర్ జిల్లా పేద జిల్లా. ఒకవేళ

రైతులు సొంతంగా ఖర్చు పెట్టి వేసుకొని వుంటే వారికి ఆ డబ్బు చెల్లించవలసిన అవసరముంది. కాబట్టి రైతులు ఖర్చు పెట్టిన డబ్బును తిరిగి వారికి చెల్లిస్తారా? ఎందుకంటే పెద్ద పెద్ద రైతులు అప్పుడు చిన్న చిన్న రైతుల వద్ద నుంచి డబ్బు కట్టించారు కాని వారు మాత్రం డబ్బు కట్టలేదు. అలా కట్టిన వారంతా పేద రైతులే కాబట్టి వారందరికీ తిరిగి డబ్బు చెల్లిస్తారా?
ఉ.10.50

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నరసింహయ్యగారు ఒక మాట అన్నారు, సరైన బ్రీఫింగ్ లేదనే భావన వారికి కలుగుతున్నట్లుంది. రెండవదేమంటే, మేము కమిటి వేస్తామని చెప్పినట్లుగా వారు అంటున్నారు. దయచేసి అపార్థం చేసుకోకండి, కమిటి వేస్తామని పొరపాటున నేను ఎక్కడా కూడా అనలేదు. టెక్నికల్‌గా నాలెడ్జ్ వున్న ఒక ఆఫీసర్‌ను పంపించి అసలేమి జరిగింది, ఎలా జరిగింది,ఎలా రెక్టిఫై చేయాలి అనే విషయాలను తెలుసుకుని సభకు తెలియబరుస్తానని అన్నాను గాని మరో మాట చెప్పలేదు. జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడుతూ, కానిస్టిట్యూయన్సీ వైజ్‌గా చెప్పాలని అడిగారు. మహబూబ్‌నగర్ జిల్లా అని ఉన్నదే గాని నియోజకవర్గాల వారీగా అని లేదు. ఫలానా నియోజకవర్గంలో ఇది నెలకొని వుందని కాదు, మహబూబ్ నగర్ జిల్లాలో వున్నాయన్నారు. అధ్యక్షా, వారు ఇంతకు ముందు ఒక మాట అన్నారు, మాకేమీ తెలియదనుకుంటున్నారా? ఇదివరలోనే అది మా నోటీసుకు వచ్చిందన్నారు. అది మీ నోటీసుకు వస్తే ఏమి చేశారు? ఎందుకు వాటిని రెగ్యులరైజ్ చేయలేదు?

(ఈ సందర్భంగా డా. ఎన్. జనార్ధన్ రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ ' చేశాం ' అన్నారు.)

అది కూడా కనుక్కుంటాను. వారి నోటీసుకు వచ్చినపుడు వెంటనే కరెక్ట్ చేసివున్నట్లయితే ఈరోజు ఈ ప్రశ్నకు తావే లేదు కదా అధ్యక్షా ! వారి నోటీసుకు వచ్చినపుడు – బహుశా దీని జోలికెందుకు వెళ్లడమని ప్రక్కన పెట్టి ఉంటారేమో నాకు తెలియదు . దయచేసి వాస్తవాన్ని అర్థం చేసుకోండి.

(అంతరాయం)

అధ్యక్షా, నాదగ్గర ఉన్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని నేను సమగ్రంగా చెప్పానని అనుకోవడం లేదు.

(ఈ దశలో సభ్యులు శ్రీ కొమిరెడ్డి రాములు మరియు శ్రీ వై. కిష్టారెడ్డి లేచి మైకు లేకుండా మంత్రిగారిని ఏదో అడగడానికి ప్రయత్నించారు.)

MR. SPEAKER : Ramulu garu, you are not allowed. Nothing will go on record if you ask like that and the Minister is not supposed to respond. Only through the Chair, you are supposed to ask. Please take your seat. Let the Minister complete his reply. Kistareddy garu, it is not going on record. దయచేసి కూర్చోండి, మినిష్టర్‌గారు ఎంక్వైరీ చేయిస్తామని చెప్పారు గదా, let him give reply. I have called the Minister.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఒక విచిత్రమైన సమస్య మన ముందుంది. దీన్ని ఇంకా డీప్‌గా స్టడీ చేయించవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. నేను చెప్పినంతవరకు బహుశా సమగ్రంగా చెప్పానని నేను పొరపాటున కూడా అనుకోలేదు. డిపార్టుమెంటు నుంచి శాంక్షన్ అయిన ఒక ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోతే, వెంటనే దాన్ని ప్రభుత్వపరంగా బాగు చేయించకపోతే చాలా చోట్ల రైతులే ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఒక వెహికిల్ మీద తీసుకెళ్లి తలా నాలుగు రూపాయలు వేసుకుని బాగు చేయించుకుంటున్నారు, తిరిగి దాన్ని మళ్లీ ఇన్‌స్టాల్ చేయిస్తున్నారు. నరసింహయ్యగారు చెప్పినట్లు, కనెక్టింగ్ మెటీరియల్ కావలసినపుడు డిపార్టుమెంటు వాళ్లు మా దగ్గర లేదన్నపుడు కూడా రైతులే ఆ మెటీరియల్‌ను కొనుగోలు చేస్తున్నారు, కనెక్షన్స్ తీసుకుంటున్నారు, ఇదంతా శాంక్షన్ అయిన వాటికి సంబంధించి. కాని అది ఇది కాదు, అసలు ట్రాన్స్‌ఫార్మర్స్‌కు శాంక్షన్ లేకుండా , దానికి

సంబంధించి ఎక్కడా కూడా పరిశీలన, మంజూరీలు లేకుండా జరిగినట్లుగా సమాచారం వుంది. 305 ట్రాన్స్‌ఫార్మర్స్ ఆవిధంగా పెట్టారు . నేను మొట్టమొదటే చెప్పాను, స్థానికంగా ఉన్న అధికారుల తోడ్పాటు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ పెట్టడం రైతుకు సాధ్యం కాదు, అత్యంత ప్రమాదకరం కూడా, ఇది అందరికీ తెలుసు . కావున ఇది ఎలా జరిగింది, ఒకవేళ డిపార్టుమెంటు దగ్గర కావలసిన సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్స్ లేకనా, లేకపోతే కొత్తగా లైన్ వేయలేకనా అన్నది that is a separate matter. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, అనాథరైజ్డ్‌గా పెట్టిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను రెగ్యులరైజ్ చేసి వాటికి రియాంబర్స్‌మెంటు ఇవ్వాలని అడుగుతున్నారు. నిజమే, ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిన సదుపాయం చేయలేకపోతే రైతులే పెట్టుకున్న మాట వాస్తవం . కాని 14.5.2004 నుంచి Free power to Agriculture అనే మాట అమలులోకి వచ్చిన విషయం మనకందరికీ తెలుసు . ఇంతకు ముందు ఎన్నేళ్ల నుంచి వీళ్లు ఫ్రీ పవర్ వాడుకుంటున్నారు, మీటరింగ్ లేకుండా, పర్మిషన్ లేకుండా ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ మీద ఎన్ని కనెక్షన్స్ తీసుకున్నారనే విషయం తెలుసుకోవాలి. రఫ్ ఎస్టిమేట్ ప్రకారంగా నాలుగువేల అగ్రికల్చరల్ కనెక్షన్స్ ఈ విధంగా వున్నాయని అంటున్నారు, it is only a rough estimate. కరెక్ట్‌గా నేను చెప్పలేను. మరొకసారి మనవి చేస్తున్నాను, జరిగిందేదో జరిగింది, దీన్ని ఎలా రెక్టిఫై చేయాలి, రైతులకు ఏవిధంగా సహాయపడాలన్నది మనసులో పెట్టుకుని ఒక టెక్నికల్ అధికారితో సమగ్రంగా విచారణ చేయించి సంపూర్ణమైన వివరాలను సభ ముందు ఉంచుతాను.

(అంతరాయం )

MR. SPEAKER : Minister is very clear. సీనియర్ అధికారిచే ఎంక్వైరీ చేయిస్తామని చెప్పారు కదా, let him enquire, that is the Government's view.

శ్రీమతి డి. కె. అరుణ : అధ్యక్షా, కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లుగా వుంది ఇది. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, గతంలో రైతులు ఎంత విద్యుత్ వాడుకున్నారన్నది ఇక్కడ అనవసరం . ప్రభుత్వం రైతులకు సంబంధించిన విద్యుత్ పాత బకాయిలన్నింటినీ కూడా మాఫీ చేయడం జరిగింది. కాబట్టి రైతులను ఇంకా ఏవిధంగా ఆదుకుంటామో ఆలోచించవలసిన అవసరం వుంది. రైతులు తామే స్వయంగా ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్స్‌ను, కనెక్షన్స్‌ను రెగ్యులర్ చేయండి, చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ప్రభుత్వపరంగా రిపేర్ చేయించండి. దీని మీద ఎంక్వైరేమీ అవసరం లేదు. ఎంక్వైరీ చేయదలుచుకుంటే అధికారుల మీద చేయండి, రైతుల మీద కాదు. దయచేసి ఇబ్బందుల్లో వున్న రైతులను ఆదుకోమని కోరుతున్నాం, రైతులకు న్యాయం చేయమని అడుగుతున్నాం . అధ్యక్షా, నాగం జనార్థన్‌రెడ్డి గార్కి ఎప్పుడూ సభను, సబ్జెక్ట్ ను డీవియేట్ చేయడం అలవాటు . గతంలో మా జిల్లాపరిషత్‌లో కూడా చూశాం, అక్కడ కూడా అదే విధంగా చేసే వారు. సమస్యను తప్పుదారి పట్టిస్తున్నారు. దయచేసి రైతులకు న్యాయం చేయాలి. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్నాం కాబట్టి రైతులకు సంబంధించిన ఈ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను రెగ్యులరైజ్ చేసి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే, ప్రభుత్వ ఉద్దేశ్యం రైతుల మీద పెనాల్టీ వేయడం కానే కాదు, రైతుల మీద చర్యలు తీసుకోవడం అంత కన్నా కాదు. అసలు ఇది ఎలా జరిగింది, అధికారులు ఎవరు, దీని వెనక వున్న మహానుభావులెవరు, ఎవరి ప్రోత్సాహంతో ఇది జరిగిందనే దిశలో వీటన్నింటి మీద విచారణ చేయిస్తామని చెప్పామే తప్ప రైతులను పీనలైజ్ చేయడానికి కాదు. ఉన్నటువంటి పరిస్థితిని ఎలా రెక్టిఫై చేయాలి, భవిష్యత్తులో ఇది పునరావృతం కాకుండా ఎలా చూడాలన్నది మాత్రమే చెప్పాను.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి): అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులు లో ఓల్టేజీ వల్ల, ఓవర్‌లోడ్ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు, గతంలో అనేక సార్లు ఈ విషయంపై ఉద్యమాలు కూడా చేశారు. ఏమాత్రం సాగునీటి సౌకర్యం లేక

విద్యుత్ మోటార్లతో బోర్లు, బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న రైతుల పరిస్థితి కడు దయనీయంగా వుంది. గతంలో అవసరం వున్నచోట, మంజూరు అయిన చోట కాకుండా వాళ్లు(తెలుగుదేశం) చెప్పిన చోట నలుగురు, ఐదుగురికి ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చారు. పదవ శాసనసభలో నేను కూడా శాసనసభ్యుడినే. ఆనాడు ఎసిడిపి లో రైతులు డబ్బులు కట్టినా, శాసనసభ్యులుగా మేము డబ్బులు కట్టినా వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను రెండు నెలల పాటు నిలుపుదల చేశారు. నియమ నిబంధనలు లేకుండా, పద్ధతి లేకుండా వాళ్ల ఎంఎల్ఏ లకు అవసరమైన యాభై, వంద ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చారు . ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్ కింద 20 నుంచి 30 మంది రైతులున్నారు. ఈ 305 ట్రాన్స్‌ఫార్మర్ల కింద 900 నుంచి 1000 వరకు రైతులున్నారు. వాళ్లకు తెలియకుండా ఎలా కనెక్షన్స్ ఇచ్చారు, వాళ్లకు తెలియకుండా ఇన్ని రోజులు రైతులు ఏవిధంగా పంటలు పండించుకు న్నారు? ఇది చాలా దయనీయమైన పరిస్థితి . ఇవే గాకుండా మిగతా ట్రాన్స్‌ఫార్మర్స్ విషయం కూడా చూడాలి. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు తప్పనిసరిగా వీటిని రిపేర్ చేయాలి. అక్కడ రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . రైతులను ఆదుకునే విషయానికి సంబంధించి నేను రెండు సార్లు ఆమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భంలో సిపిఎం నాయకులు గఫూర్‌గారు కూడా కల్వకుర్తి ప్రాంతంలో పర్యటించి రైతులు ఎదుర్కొంటున్న కరెంటు ఇబ్బందులను చూశారు. ..................

ఉ.11.00

SRI P.KESHAV(Uravakonda): One suggestion. సర్ మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. I want to ask only one question. ఏ అధికారి ఈ పొరపాటు చేశారో వారి వెనుక ఉండి ప్రోత్సాహం ఇచ్చిన పెద్ద మనుష్యులు ఎవరు? మేమైనా, మీరైనా సభ ముందు పెడతామన్నారు. తప్పు చేసిన అధికారులు ఎవరు? వారికి ప్రోత్సాహం ఇచ్చిన వారి మీద సీనియర్ అధికారి చేత సర్వే చేయించి ఎప్పటి లోగా సభలో పెడతారు?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, 24 గంటలు, 36 గంటలు అని చెప్పి సభలో నివేదిక పెడతానని అనడం లేదు. అప్పటి ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్న మహబూబ్‌నగర్‌లో ఎలా జరిగిందో చూడాలి. అవన్నీ చూసి నివేదిక ఇస్తాను.

## జీరో అవర్

MR.SPEAKER: Now we are going on to the Zero Hour. మీరు ఇచ్చిన సబ్జక్ట్ రైల్వే బడ్జెట్‌కు సంబందించిందన్నారు. మార్నింగ్ అడ్జర్న్‌మెంట్ మోషన్ పైన It was not allowed. It was disallowed to the reason that it is not a subject related to the State.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్): ఈ రాష్ట్రం గురించి శాసనసభలో ప్రస్తావించదలచుకున్నాను. రైల్వే బడ్జెట్ చూశారు. దానిలో మన రాష్ట్రానికి సంబందించినంత వరకు ఎలాంటి కొత్త ప్రతిపాదనలు లేవు. కొత్త లైన్స్ కాని గేజ్ మార్పిడి కాని కొత్త ట్రెయిన్స్ కాని లేవు. ఆంధ్ర ప్రదేశ్‌ను పూర్తిగా నెగ్లెక్ట్ చేశారు. 8వ తేదిన కేంద్ర బడ్జెట్ పెడుతున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా దీని గురించి తమ ఆందోళన వెలిబుచ్చారు. ప్రతిపక్షనాయకులు కూడా తమ ఆందోళన వెలిబుచ్చారు. దీనిపై భేధాభిప్రాయాలు ఉన్నాయని అనుకోవడం లేదు. ఇంత పెద్ద రాష్ట్రానికి సంబందించి ఏ మాత్రం పట్టించుకోలేదు. రైల్వేలు మన ఆర్థిక వ్యవస్థలో చాలా కీలక పాత్ర వహిస్తున్నాయి. ఏ ప్రాజెక్టు చేపట్టకుండా రైల్వే బడ్జెట్ పెట్టడం జరిగింది. ఈ హౌస్ లోపల ఒక తీర్మానం చేయాలి. దానిని ముఖ్యమంత్రిగారు కేంద్రానికి పంపాలని సజెషన్ చేస్తున్నాము. ఒక తీర్మానం పెడదాము. దానిని ఆమోదం చేసినట్లయితే..........

MR.SPEAKER: You are not allowed to move the Resolution without the permission.

SRI T.DEVENDER GOUD: I am taking your permission.

MR.SPEAKER: Your request is before me. I will look into it and I will inform you about my decision. You are not supposed to read out the Resolution. Devender Goud Garu, please take your seat.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః తీర్మానం చదువుతాను.

MR.SPEAKER: Your request is before the Chair. I will decide and inform you. Now, you can complete. Your request is before me. I will examine it and let you know.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ఃఈ తీర్మానం ఎందుకు పెట్టదలచుకున్నామో చెప్పాలి కదా. అతి కీలకమైనది. ఇప్పుడున్న సమయం తక్కువగా ఉంది. నిన్న రైల్వే బడ్జెట్ పెట్టారు. ఇంత పెద్దయెత్తున రాష్ట్రానికి అన్యాయం ఎప్పుడూ జరగలేదు. ఇలా ఎందుకు జరిగిందో తెలియదు. కాంగ్రెసు సభ్యులను, మిత్రపక్షాలను గెలిపించినందుకు ఈ విధమైన బహుమానం ఇచ్చారా? ఇలా ఎందుకు జరిగింది? మా యొక్క ఆందోళన స్పీకర్‌గారు పర్మిషన్ ఇస్తే తీ ర్మానం చేస్తాము. ప్రభుత్వం తరపున తీర్మానం పెట్టినా మాకు అభ్యంతరం లేదు. రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి వాయిస్ రెయిజ్ చేయవలసిన అవసరం ఉంది. ఆ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని మనవి చేస్తున్నాను. తీర్మానం రూపంలో పంపితే సరి చేసుకుంటారని అనుకుంటున్నాము.

MR.SPEAKER: I will examine it.

శ్రీ కె.రోశయ్యః వారి కామెంట్సు నోట్ చేసుకోవడం జరిగింది.

MR.SPEAKER: Devender Goud has requested to move a Resolution.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, ఇది కరెక్ట్ కాదు. కామెంట్సు నోట్ చేసుకోవడం జరిగిందని అనడం మంచిది కాదు. జీరో అవర్ అయినా వారు ఆలోచించుకొని చెబుతారని అనుకున్నాము. చాలా అన్యాయం జరిగింది అని అంటే ఇలాంటి సంధర్భంలో గవర్నమెంట్ ముందుకు వచ్చి తీర్మానం పెడతారని అనుకున్నాము. ఈ విధంగా అనడం కరెక్ట్ కాదు. దీనిని ఖండిస్తున్నాను. దీని వల్ల రాష్ట్రానికి లాభం వస్తుంది. కనీసం ఢిల్లీ నుండి కొంత ఫండ్సు వచ్చే అవకాశం ఉంది. అపోజిషన్ వారు చెప్పారు కాబట్టి నెగెటివ్‌గా చేయాలని అనుకోకుండా మనం తీర్మానం పెడితే బాగుంటుంది.

శ్రీ కె.రోశయ్యః జీరో అవర్‌లో పరిమితంగా ఇష్యూను మెన్షన్ చేయడం జరుగుతుంది. వారికి వచ్చిన సలహా మంచి సలహా. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మీద ప్రెజర్ తెచ్చే విషయం . వద్దనే వారు ఎవరు ఉన్నారు? ట్రైయిట్ అనే చదవడం . గవర్నమెంట్ ప్రకటన చేస్తుంది అనుకున్నాను. కిషన్‌రెడ్డిగారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. మీరు ఎందుకు ఇవ్వలేదు. జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. నోట్ చేసుకున్నాము. గవర్నమెంట్‌వైపు నుండి ఎలా చేయాలో అలా చేద్దాము.

SRI T.DEVENDER GOUD: You have to listen to our limitations also.

MR.SPEAKER: Again let me not repeat. The Leader of the Opposition has made his stand.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః సభాపతిగా ఒక చిన్న అడ్వయిజ్ చేయండి. రెండు ప్రశ్నలు వస్తాయి. తరువాత 304లు రావు. పది రోజులైనా లేవు. అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు లిమిటేషన్స్ ఉన్నాయి. మా ఇంపార్టెంట్ ఇష్యూస్ ఎప్పుడు రెయిజ్ చేయాలి?

ఇది అందరికి సంబందించిన ఇష్యూ. ఏ సమయంలో ఎప్పుడు చేయాలో చెప్పండి. పెద్ద అపోజిషన్ పార్టీగా ఉన్న మాకు ప్రజలకు సంబందించిన ఇష్యూ రెయిజ్ చేయడానికి ఏ విధానంతో చేయాలో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ః మీరు కూర్చోండి. మీరు కొత్త సభ్యులు కారు. రెండుసార్లు ప్రభుత్వంలో ఉన్నారు. అప్పుడు వాచ్ చేస్తూ వచ్చారు. ఏ పద్ధతిలో అపోజిషన్‌వారు రెయిజ్ చేశారో ఆ పద్ధతి మీకు కూడా ఉంటుంది.

శ్రీ టి.వీరభద్రరావుః అధ్యక్షా, కాకతీయ యూనివర్సిటీ పరిధిలో బిఎస్‌సిలో ఎమ్ఎల్‌టి కోర్సును రద్దు చేశారు. మెడికల్ యూనివర్సిటీ ఒత్తిడి చేస్తుందనే పేరుతో ఈ మెడికల్ లాబ్ టెక్నీషియన్ కోర్సును రద్దు చేశారని అన్నారు. దీని వల్ల విద్యార్థులు చాలా పెద్దయెత్తున నష్టపోతున్నారు. గతంలో ఇంటర్మీడియెట్‌లో ఎమ్ఎల్‌టి కోర్సు చేసిన వారికి బిఎస్‌సిలో చదవడానికి వీలు లేకుండా పోయింది. వారికి ఏమి చేయాలో తెలియడం లేదు. బిఎస్‌సిలో ఎమ్ఎల్‌టి కోర్సు చేసిన వారికి ఎమ్ఎస్‌సిలో చదవడానికి అవకాశం లేదు. విద్యార్థుల యొక్క బాధను దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

ఉ. 11.10

అధ్యక్షా, హెల్త్ యూనివర్సిటీ వత్తిడి పైన ప్రైవేట్ మెడికల్ కాలేజీలు, పారా మెడికల్ కాలేజీల వత్తిడి వుంది. ఈ కోర్సును ఇక్కడ తీసివేసి వాళ్లకు అప్పజెప్పడం ద్వారా వారికి అధిక లాభాలు చేకూర్చే దానికి ఈ వత్తిడి వచ్చింది. కాబట్టి ఇది ఇలాగే కొనసాగితే విద్యార్థులు చాలా పెద్దయెత్తున నష్టపోతారు. ఇప్పుడు మెడికల్ ల్యాబ్ టెక్నిషయన్ కోర్సును బి.యస్.సి.,లో పూర్తి చేస్తే కేవలం 3,500 రూపాయల ఫీజు వుంది. దీనిని కనుక హెల్త్ యూనివర్సిటీ టేకప్ చేస్తే 35 వేల రూపాయల ఫీజు చెల్లించవలసి వుంది. ఇంతటి ఆర్థిక భారాన్ని పేద విద్యార్థులు భరించలేరు కాబట్టి ఇంతటి ముఖ్యమైన విషయాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కోర్సులను పునరుద్ధరించాలని చెప్పి నేను గట్టిగా డిమాండ్ చేస్తున్నాను. ప్రత్యేకించి ఈ కోర్సులను తీసివేయడం వలన ఖమ్మం జిల్లా ఎక్కువగా నష్టపోయింది. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో మొత్తం 8 కాలేజీలు వుంటే 4 కాలేజీలలో యం.యల్.టి. కోర్సులు ఖమ్మం జిల్లాలో వున్నాయి. మంత్రిగారు వెంటనే స్పందించి తగిన చర్య తీసుకొని ఈ సంవత్సరమే యం.యల్.టి. కోర్సును బి.యస్.సి.,లో తిరిగి పునరుద్ధరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.వెంకటేశ్వరరావు ః నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ పి. వెంకట రెడ్డి (మనుగోడు) ః అధ్యక్షా, ఈ రోజు 1,25,000 మంది దేవాదాయ, ధర్మాదాయ రైతులు గత ప్రభుత్వ విధానాల వలన విచిత్రమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. 379 జీవోను వక్రీకరించడం వలన ఈ రోజు కౌలు రైతులు తమ హక్కులను కోల్పోతున్నారు. 5 ఎకరాల మెట్ట, రెండున్నర ఎకరాల మాగాణి వున్న రైతులు హక్కుదారులుగా వున్నప్పటికీ ఒక సెంటు ఎక్కువగా వుండగానే వారి యాజమాన్య హక్కును కోల్పోయేటట్లుగా జీవోను చేయడం వలన వాళ్ల సొంత భూములు కలుపుకొని ఎక్కువ వున్న భూమిని తీసుకుంటే అభ్యంతరం లేదు గాని మొత్తం భూమిని ఆక్షన్ పెట్టే పరిస్థితి ఈ రోజు రాష్ట్రంలో కొనసాగుతుంది. దాని వలన ఈ రోజు గుంటూరు జిల్లాలో నాగభూషణం అనే కౌలు రైతు గత సంవత్సరం వేలం పాటలోనే గుండె ఆగి చనిపోయాడు. గత నెలలో గుంటూరు జిల్లాలో కె. శౌర్యులు అనే ఒక మహిళ, కౌలు రైతు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. తరువాత గాని ఆత్మహత్యా ప్రయత్నం ఆగిపోలేదు. అదే విధంగా మూడు రోజుల క్రితం గుంటూరు జిల్లాలో కౌలు రైతు తన కౌలు భూమిని వేలం పెట్టే ప్రయత్నం చేస్తే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకొనే

ప్రయత్నం చేశాడు. అందువల్ల దయచేసి మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు ఆలోచన చేసి ఈ 379 జీవోను సవరించి వారికి హక్కు కల్పించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. అట్లాగే తండ్రి చనిపోతే 40,50 సంవత్సరముల నుండి చేసుకుంటున్న భూమికి కొడుకులను వారసులుగా గుర్తించకుండా వారికి హక్కు లేదని వారిని ఆ భూముల నుండి బేధం చేస్తున్నారు. ఈ పరిస్థితిని కూడా ఆలోచన చేసి తండ్రి చేసే భూమికి కుమారులను వారసులుగా వారికి హక్కు కల్పించాలని మనవిచేస్తున్నాను. ఈరోజు వేలాది మంది రైతులు ఇక్కడకు వచ్చి సదస్సులు చేస్తున్నారు. సత్యనారాయణ గారు, ఈ సబ్జెక్ట్ గురించి ఇదివరకే మీతో మాట్లాడాము. మీద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే రైతుల సదస్సుకు మీరు కూడా హాజరై, వారి కోర్కెలను అంగీకరించి ఈ 379 జీవోను సవరించి, వారికి న్యాయం చేయాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

MR. SPEAKER : Minister made a note on it.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, ఈ ముందస్తు ఎన్నికలు తెలుగుదేశం పుట్టి ముంచడమే కాకుండా జాలర్ల పుట్టిని కూడా ముంచింది. 20 వేల మంది జాలర్లు శ్రీశైలం పరీవాహక ప్రాంతంలో ముందస్తు ఎన్నికల సందర్భంగా నక్సల్స్‌ను అక్కడి నుండి తరిమివేసే కార్యక్రమంలో భాగంగా 20 వేల మంది జాలర్లు అన్యాయంగా, అక్రమంగా వారి వృత్తులను వదులుకున్నారు. చేపలు పడితే తప్ప వారికి బతికే పరిస్థితి లేదు. ఈ శ్రీశైలం ముంపు గ్రామాలలో వారికి జీవనాధారం పోయింది. వారు చేపలు పట్టుకొని బతుకులు వెళ్లదీసుకునే వారికి సంబంధించిన బుట్టలు గాని, వలలు గాని వారిని తీసుకెళ్లనీయకుండా ఏకాఏకిన రాత్రికి రాత్రే మొత్తం 20 వేల మందిని అక్కడి నుండి తరలించిన కారణంగా ఈ రోజు ఎన్నికలు అయిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నక్సలైట్స్ ఇస్యూలో చర్చలు జరిగిన సందర్భంగా మరలా ఆ యొక్క జాలర్లకు వారి బతుకుదెరువు గురించి అక్కడకు వెళితే వారికి సంబంధించిన బుట్టలు గాని, వలలు గాని ఏవీ లేకుండా వారికి ఈ రోజు ఆధారం లేకుండా పోయింది. ఇది ప్రభుత్వ బాధ్యతగా మీద్వారా మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను. వారికి సంబంధించి ఆర్థిక సహకారం చేసి, వారిని చేపలు పట్టుకొనే వలలు, బుట్టలు ఇచ్చి 20 వేల కుటుంబాలను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ డి. రెడ్యా నాయక్ : అధ్యక్షా, ఈ విషయాన్ని నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి చెబుతాను.

جناب سید احمد پاشاہ قادری ۔ جناب اسپیکر صاحب ایک اہم مسئلہ آپ کے ذریعہ حکومت کے علم میں لانا چاہتاہوں اور حکومت کو توجہ دلاتاہوں کہ فضائی آلودگی جسے pollution کہاجاتاہے ۔ شہر حیدرآباد کے رہائشی علاقوں کے اندر ایسی فیکٹریاں قائم ہوگئیں ہیں جس سے زہریلی گیس کا اخراج عمل میں آرہا ہے ۔ جس کی وجہ سے لوگ بیمار پڑ رہے ہیں ۔ بلخصوص پرانے اور نئے شہر کے ان علاقوں میں جیسے چندرائن گٹہ ' بہادر پورہ' شاستری پورم' رحمت پورہ' چندولال بارہدری' آصف نگر ' مشیر آباد اور صنعت نگر علاقوں میں بڑی بڑی فیکٹریاں قائم ہوگئی ہیں جو صرف زہریلی گیس خارج کرتی ہیں۔ جسکی وجہ سے لوگ بیمارپڑ رہے ہیں۔ چند دن قبل چندرائن گٹہ میں ایک بھیانک سڑک حادثہ ہوا ' جسمیں 6 آدمی مرگئے نتیجہ یہ ہوا کہ وہاں پر ٹرافک کو روکنا پڑا۔ قریب ہی چند فیکٹریاں ہیں جس سے دھویں اور زہریلی گیس کا اخراج عمل میں آتاہے جس کی وجہ سے تھوڑی ہی دیر میں لوگوں کے آنکھوں میں آنسو آگئے تھے۔ اس فضائی آلودگی کی وجہ سے لوگ بیمار ہوتے جارہے ہیں اور مرتے جارہے ہیں۔ میں حکومت سے پوچھنا چاہتاہوں کہ رہائشی علاقوں میں فیکٹریاں قائم کرنے کے لئے اجازت دینے والے کونسے عہدیدار ہیں اور کونسے طریقے کو ملحوظ رکھتے ہوئے اجازت دے رہے ہیں ۔ تیل کی فیکٹریاں 'گیس فیکٹریاں ' پلاسٹک فیکریاں وغیرہ جس میں سے زہریلی گیس نکلتی ہے پولوشن کنٹرول والے عہدیدار ان فیکٹریوں کو کیسے اجازت دے رہے ہیں۔ ایسا معلوم ہوتاہیکہ وہ صرف معمول وصول کررہے ہیں اور غریب لوگوں کے رہائشی علاقوں کے اندر رشوت لیتےہوئے فیکٹریاں قائم کرنے کی اجازت دےرہے ہیں۔ میں حکومت سے مطالبہ کرتاہوں کہ یہ نہایت ہی اہم اور حساس مسئلہ ہے جسکی طرف خصوصی توجہ دینے کی ضرورت اور رہائشی علاقوں سے ایسے فیکٹریوں کوفوری برخواست کریں۔ تاکہ لوگوں کی قیمتی زندگیاں بچ سکیں اور انہیں ایک اچھی زندگی گزارنے کاموقع مل سکے۔

جناب محمد علی شبیر ۔ ابھی سید احمد پاشاہ قادری صاحب نے جس مسئلہ کو اٹھایا میں اسے نوٹ کرلیا ہوں ۔ ضرور متعلقہ منسٹر صاحب کے حوالہ کروں گا۔

MR. SPEAKER : Both the Ministers have responded. That is good.

*శ్రీ యం. సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, నిన్న రాత్రి 7 గంటలకు వరంగల్ నగరంలో జిల్లా కేంద్రం నడిబొడ్డున వున్న డి.ఐ.జి. గారి అధికార బంగ్లా పక్కన వున్న డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్‌లోని హోటల్‌కి ఇద్దరు పోలీసు గన్‌మెన్‌లు వెళ్లి బార్‌లో బాగా తాగి 10,12 మద్యం సీసాలు ఫ్రీగా పట్టుకువెళుతుంటే బార్ యజమాని, ఇతను టి.ఆర్.యస్. జిల్లా కార్యదర్శి. డబ్బులు ఇవ్వకుండా మీరు పోవడం ఏమిటి, బిల్లు చెల్లించడని అడిగితే వారు దౌర్జన్యంగా మమ్ములను బిల్లు అడుగుతావురా, నీ ధైర్యం ఎంతరా, నువ్వు ఎంతరా అని చేతిలో వున్న రివాల్వర్ తీసి గణేష్‌ను కాల్చారు. అతనికి చావు బతుకుల మధ్య వరంగల్‌లోని రోహిణి హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ జరిగింది. ప్రాణాపాయ పరిస్థితిలో ఈరోజు ఉదయం ఆరున్నర గంటలకు కేర్ హాస్పిటల్‌కు వెళ్లారు. అతనికి తుపాకీ గుండు దవడల గుండా మెడ వెనుక భాగంలో నుండి బయటకు వెళ్లింది. అతని పరిస్థితి చాలా తీవ్రంగా వుంది. నేను అడిగేదేమిటంటే నక్సల్స్‌తో చర్చలకు ఉపక్రమించి రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని ఒక వైపున ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న సమయంలోనే పోలీసుల దౌర్జన్యం ఈ విధంగా వుంది. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నిర్బంధం కొనసాగినప్పుడు ప్రజల మీద, మారుమూల గ్రామాలలోని ప్రజానీకం మీద పోలీసులు ఎంత దౌర్జన్యం చేశారో దీనిని బట్టి తెలుస్తుంది. ఇది చాలా తీవ్రమైన విషయం. రెండవది అక్కడ వున్న బ్రాంది షాపుల మీద, మద్యం షాపుల మీద ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం ఎక్సైజ్ డిపార్టుమెంట్ ద్వారానే వస్తుంది. ఎక్కువ ఆదాయం ఈ బ్రాంది షాపుల మీదనే వుంది.
ఉ. 11.20

అధ్యక్షా, ఆదాయం వచ్చేది బ్రాంది షాపుల మీదనే. బ్రాంది షాపుల మీద పోలీసులు ప్రతిరోజు దాడి చేస్తున్నారు. అది ఎక్సైజ్ పెత్తనమో, పోలీసుల పెత్తనమో తెలియదు. దీనిని నిరోధించాలని మనవి చేస్తున్నాను. కాల్పులకు గురైన బాధితునికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రకటించి వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని కోరుతున్నాను. రెండవది, వరంగల్ చుట్టుప్రక్కల మద్యం వ్యాపారులను పోలీసులు వేధిస్తున్నారు, వాటిని ఆపాలని, పోలీసులంటే రక్షక భటులే కాని భక్షక భటులు కాదనే నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఈ ప్రభుత్వం కలిగించాలని, హోం మినిస్టరు గారు ఇక్కడ లేరు కాబట్టి, పెద్దలు సీనియర్ నాయకులైన ఆర్థిక శాఖామాత్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో ఇంత కంటే ఎక్కువ జవాబు రాదు. సత్యనారాయణ రెడ్డి గారు మీరు కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, విద్యార్థులు ఎన్నో రోజులుగా బి.ఇ.డి నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తారా అని ఎదురుచూస్తున్నారు. గత సంవత్సరం ఇదే సమయంలో ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదలై, ఎంట్రన్స్ కూడా నిర్వహించడం జరిగింది. కాని, ఈ సంవత్సరం ఇప్పటివరకు నోటిఫికేషన్ రాలేదు. నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుంది, ఎంట్రన్స్ ఎప్పుడు పూర్తవుతుంది? ఈ సంవత్సరం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బి.ఇ.డి నోటిఫికేషన్ ఇవ్వకుండా, జీరో ఇయర్‌గా ప్రకటించే అవకాశం ఉందని ఈ మధ్య పత్రికలలో వచ్చింది. ఇది వాస్తవమేనా? గత ఏడాది 25 వేల బి.ఇ.డి సీట్లకు రెండు లక్షల డబ్బై రెండు వేల తొమ్మిది వందల తొంభై నాలుగు మంది హాజరు అయ్యారు. ఖాళీగా ఉన్నటువంటి సీట్లను భర్తీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. సుమారు మూడు లక్షల యాభై వేల మంది విద్యార్థులు ఈ బి.ఇ.డి నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. బి.ఇ.డి నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో

* An asterisk before the name indicates confirfmation by the Member

తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక వేళ లేట్ అయితే ఆ విషయం కూడా తెలియజేయాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటే విద్యార్థులు దీని కోసమే ఎదురుచూడకుండా ప్రత్యామ్నాయంగా ఫ్యూచర్ కోర్సులకు వెళ్లే అవకాశం ఉంటుంది. దీనిని వెంటనే ప్రభుత్వం క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, త్వరలో చర్య తీసుకుంటాము.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు): అధ్యక్షా, 2003-04 ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ అఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ వారు ఏ.పి.పి.జి మెడికల్ కౌన్సిలింగ్‌కి సంబంధించి జి.ఒ.ఎం.ఎస్ నెం. 719ను ఆధారంగా చేసుకొని రోస్టర్ విధానాన్ని పాటిస్తూ ఈ కౌన్సిలింగ్ నిర్వహించడం వల్ల ఇక్కడ విద్యార్థులకు అన్యాయం జరిగింది. అడ్మిషన్లలో బి.సి, ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లలో అక్రమాలు జరిగాయి. 719 జి.ఒ అనేది రూల్ అఫ్ రిజర్వేషన్‌కి వ్యతిరేకం. దీని వల్ల ప్రతిభ గల విద్యార్థులకు ఓపెన్ క్యాటగిరీ సీట్లు రాకుండా అన్యాయం జరిగింది. పి.జి సీట్ల కౌన్సిలింగ్ అమలులో జరిగిన విధానం వల్ల, మౌలిక రిజర్వేషన్ స్ఫూర్తికి, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా జరిగింది. ఈ పద్ధతి వల్ల విద్యార్థులు సుమారు 200 సీట్లు కోల్పోతున్నారు. రోస్టర్ విధానం ఎడ్యుకేషనల్ ఇన్స్‌టిట్యూషన్స్‌లో అమలు చేయకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉంది. అయినా దానిని దిక్కరించి అధికారులు 719 జి.ఒను ఆధారం చేసుకొని రోస్టర్ సిస్టమ్‌ను ఎందుకు ఫాలో అయ్యారో అర్థం కావడం లేదు. కులాలతో నిమిత్తం లేకుండా ఓపెన్ క్యాటగిరీ సీట్లు భర్తీ చేయాలి. ఆ తరువాత రిజర్వేషన్ సీట్లు భర్తీ చేయాలి. ఒక వేళ రిజర్వేషన్ అభ్యర్థికి ఓపెన్ క్యాటగిరీలో వచ్చిన సీటును వదిలేస్తే ఆ సీటును అదే రిజర్వేషన్‌తో భర్తీ చేయాలి. కాని, జి.ఒ. 719 దీనికి వ్యతిరేకంగా ఉంది. కాబట్టి ఆ జి.ఓను వెంటనే రద్దు చేయాలి. జి.ఒ. 550 ప్రకారంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని, రోస్టర్ విధానాన్ని ఖచ్చితంగా పాటించాలని, 2004వ సంవత్సరం కౌన్సిలింగ్‌ని రద్దు చేసి రీ కౌన్సిలింగ్ చేయించాలని, అవసరమైతే సభాసంఘాన్ని వేసి దర్యాప్తు చేసి దీనికి గల కారణాలేమిటి, అధికారులు ఆ విధంగా అక్రమాలకు ఎందుకు పాల్పడవలసి వచ్చిందో తెలియజేయవలసిన అవసరం ఉందని, ఈ విధంగా చేస్తే తప్ప రిజర్వేషన్ క్యాటగిరీలకు సంబంధించిన విద్యార్థులకు న్యాయం జరిగే అవకాశం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను, గౌరవసభ్యులకు తెలియజేస్తాను.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, మెట్‌పల్లి నియోజకవర్గంలో మేడిపల్లి అనే గ్రామం ఉంది. అక్కడ ఒక పెద్ద ఫైర్ యాక్సిడెంట్ అయి అగ్నితో ఇళ్లు కాలిపోతే స్థానికంగా ఉన్న ఫైర్ ఇంజన్ రావడం ఆలస్యం అయితే జగిత్యాల నుండి ఫైర్ ఇంజన్ వచ్చింది. అక్కడ ఉన్నటువంటి డైరక్టర్ జనరల్‌ని కలిసి మాట్లాడగా మా దగ్గర ఎక్విప్‌మెంట్ లేదని, మనుషులు లేరని, మా డిపార్ట్‌మెంట్ పనిచేసే పరిస్థితిలో లేదని వారు సమాధానం చెప్పారు. దయచేసి హోంమినిస్టర్ గారిని ఒక సీనియర్ అధికారిని కాని డైరక్టర్ జనరల్‌ని కాని అక్కడకు పంపించాలని కోరుతున్నాను. కాలిపోయిన ఇళ్లకు నష్టపరిహారం ఇప్పించాలని, అక్కడ ఎక్విప్‌మెంట్‌ని, స్టాఫ్‌ను ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సంబంధిత మినిస్టర్ గారికి చెబుతాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల): అధ్యక్షా, ఇది ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారికి సంబంధించిన ప్రశ్న. వారు ఇక్కడ లేరు.

మిస్టర్ స్పీకర్: పరవాలేదు నోట్ చేసుకుంటారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, రవాణా శాఖలో లైసెన్సులు ఇష్యూ చేసి గుర్తింపు పొందినటువంటి సహాయకులను నియమించడం జరిగింది. వెహికల్ రిజిస్ట్రేషన్‌కి సంబంధించి, రెనివల్స్‌కి సంబంధించి, టాక్స్ పేమెంట్‌కి సంబంధించి, పెనాలిటీస్‌ను పేమంట్‌చేయడానికి వాహన యాజమాన్యులకు స్వయంగా కార్యాలయాన్ని సందర్శించడానికి సమయభావాన్ని దృష్టిలో పెట్టుకొని రికగ్నైజ్డ్ ఏజెంట్స్ ద్వారా చెల్లింపులు చేయడానికి 29.6.88లో జి.ఒ.ఎం.ఎస్.నం. 207ని ఇష్యూ చేయడం జరిగింది. దీని వల్ల లక్షలాది మంది యాజమాన్యులకి సౌకర్యం కలిగించడంతోబాటు వేలాది మంది యువకులకు ఉపాధి పొందే అవకాశం కలిగింది. కాని గత ప్రభుత్వం ఫాస్ట్ సౌకర్యాలను ఏర్పాటుచేయాలనే నెపంతో ఈ జి.ఒను రద్దు చేసిన కారణంగా గుర్తింపు పొందినటువంటి రికగ్నైజ్డ్ ఏజెంట్స్ రోడ్డున పడ్డారు. యాజమాన్యులు దీనికి సంబంధించినటువంటి కార్యాలయాన్ని సందర్శించాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిని హైకోర్టు ప్రశ్నించడం జరిగింది. Government has every right to appoint or remove అని ప్రభుత్వానికి అనుకూలంగా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దానిపై సుప్రీం కోర్టులో స్పెషల్ పిటీషన్‌ను వేసారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల పర్యటన సందర్భంగా వారి సమస్యను సానుకూలంగా పరిశీలించడం జరుగుతుందని నమ్మకాన్ని తెలియజేయడంతో సుప్రీంకోర్టులో వారు ఫైల్ చేసినటువంటి ఎస్.ఎల్.పిని విత్‌డ్రా చేసుకున్నారు. ఇంకా ప్రభుత్వం ఏ విధమైన నిర్ణయాలు తీసుకోకపోవడంతో ప్రతి చిన్న విషయానికి వాహన యజమానులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగులైన రికగ్నైజ్డ్ ఏజెంట్స్ కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మధ్య కరీంనగర్ ఏ.సి.బి వాళ్లు రెయిడ్ చేసినప్పుడు ఎవరైనా సహకరించడానికి ప్రయత్నం చేస్తే వాళ్ల పై కూడా కేసు వేయడం జరుగుతుందన్నారు.
ఉ.11.30

సాధ్యమైనంత త్వరలో చేయాలి. కార్యాలయాలలో ఎలా ఉంటుందో తెలియంది కాదు. We will send our brother or friend or somebody. రవాణాశాఖలో చిన్న మోటారు బైక్ కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ చేయడానికి కార్యాలయాన్ని సందర్శించాలంటే కష్టమవుతుంది. టాక్స్ పేమెంట్, పెనాల్టి పెమెంట్ ఉంటుంది. రెవిన్యూ కలెక్షన్సులో ఏజెంట్సు ప్రభుత్వానికి సహకరిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖామంత్రిగారు చొరవ తీసుకొని సాధ్యమైనంత త్వరలో జి.ఒ.నెం .207ను రివైవ్‌చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ.చంద్రశేఖర్ః నోట్ చేసుకున్నాము. కన్‌సర్న్డ్ మినిస్టర్‌కు పంపించి చేయిస్తాము.

శ్రీ పై.రాజా రామచందర్(కైకలూరు)ః అధ్యక్షా, త్రాగునీటి సమస్యకు సంబందించింది. పొన్నాల లక్ష్మయ్యగారికి సంబందించింది. కైకలూరు, బందరు, మల్లేశ్వరం, ముదినేపల్లి, పెడన, గుడివాడ, మున్సిపాలిటీలకు సంబందించిన విషయం . కైకలూరు నియోజక వర్గంలో కొల్లేరు 70వేల ఎకరాలలో ఉంది. అది చరిత్రలో ఎన్నడూ ఎండిపోలేదు. రెండు, మూడు సంవత్సరాలనుండి ఎండిపోతుంది. సముద్రానికి వచ్చే మురికినీరు కాకుండా పెద్ద డ్రెయిన్సు ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి వెళుతాయి. అక్కడి నుండి ఉప్పుటేరు ద్వారా మా నియోజక వర్గంలో ఉన్న డ్రెయిన్సు అన్ని వచ్చి మా నియోజక వర్గంలో కలవటం వల్ల మంచినీరంతా ఉప్పునీరుగా తయారైంది. అందువల్ల మంచినీరు లేని పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రిగారిని మంచినీరు ఇవ్వమని అడగాలి. రాయలసీమ , తెలంగాణా శాసనసభ్యులు కాని ఇకముందు త్రాగునీరు కావాలని అడగాలని తెలియచేస్తున్నాను. కృష్ణా డెల్టాలో పంటలు పండించుకుంటున్నారని అంటున్నారు. వారికి మనవి చేసేది, త్రాగునీరు ఇచ్చి మనుష్యులను బ్రతికించిన తరువాత ఏ రకంగా ఇవ్వాలనే కార్యక్రమం తీసుకొని, మంచినీరు లేని పరిస్థితి నుండి కాపాడాలని కోరుతున్నాను. గుంటూరు జిల్లాలో కూడా నీరు లేని పరిస్థితి ఉంది. కృష్ణా జిల్లాలో 300 గ్రామాలలో త్రాగునీరు లేని పరిస్థితి ఉంది. వెంటనే ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.చంద్రశేఖర్ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. కన్‌సర్న్డ్ మినిస్టర్‌గారికి తెలియచేస్తాము.

MR.SPEAKER: Paper included in the agenda is deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

A copy of the 26th Annual Report of the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited for the year 2000-2001, as required under Section 619(A) of the Companies Act, 1956.

MR.SPEAKER: Now Tea Break for ten minutes.

(The House adjourned for Tea Break for ten minutes at 11.33 a.m.)

**(టీ విరామం తరువాత సభ తిరిగి ఉదయం 11.50 గంటలకు ప్రారంభమైనది)**
**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

## 304 నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము
## " రాష్ట్రంలో బాలకార్మికులు,జూన్ 16 వ తేదీన సంఘీ స్పిన్నింగ్ పరిశ్రమల వాహనానికి జరిగిన ప్రమాదం గురించి ".

డా. ఎన్. జనార్థన రెడ్డి:- అధ్యక్షా, రోశయ్య గారు లేరు. ముఖ్యమంత్రి గారు లేరు. ఇతర మంత్రులు కూడా ఎవ్వరూ సభలో లేరు సర్. వారు అందరూ సభలో ఉంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- సంబంధిత కార్మిక **శాఖా మంత్రి గారు** ఉన్నారు. మీరు స్టార్ట్ చేయండి.

డా. ఎన్. జనార్థన రెడ్డి:- అధ్యక్షా, కార్మిక మంత్రి గారు ఒక నోట్ సభ ముందు ఉంచారు. నేను దీనిని 10 సార్లు చదివాను. దీనిలో ఎక్కడా కూడా దీనికి బాధ్యులు ఎవరు, వెహికల్ నెంబరు ఏమిటి, ఆ వెహికల్ ఎవరిది, పేరేమిటి, ఆ ఫ్యాక్టరీ

ఎవరిది, ఏమి ఫ్యాక్టరీ అన్న వివరాలు ఒక్క అక్షరం కూడా రాయలేదు. ఇది ఎట్లా అధ్యక్షా? పూర్తిగా దీనిని షీల్డ్ చేయదలచుకున్నారా? సమాచారం పూర్తిగా సభ ముందు ఉంచడానికి భయపడుతున్నారా? ఆ ఫ్యాక్టరీ పేరు కాని, యాజమాన్యం పేరు కాని శాసన సభ రికార్డులలో ఉండకూడదు అనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఎవరి డైరెక్షన్ వల్ల ఇటువంటి నోట్ ఇచ్చారు? ఒకసారి పరిశీలించండి. అసలు ఏ విధంగా ఈ నోట్ చూసి మాట్లాడాలి?

మిస్టర్ స్పీకర్:-దానిపైన అబ్జెక్షన్స్ ఉంటే చెప్పండి. మినిస్టర్ గారు రిప్లయ్‌లో చెబుతారు.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- నోట్‌లో ఎక్కడ, ఏ సమయంలో జరిగింది ఈ ఇన్సిడెంట్, ఏ వెహికల్ అన్న సమాచారం ఉండదా సర్? ఎవరికి సంబంధించింది అని ఉండదా? యాజమాన్యం ఎవరు అన్నది ఉండదా?

మిస్టర్ స్పీకర్:- మీరు అడగండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి:- ఇటువంటి ప్రయత్నం బిగినింగ్‌లోనే చేస్తున్నారు. రేపు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేస్తారు? ఏ విధంగా చర్య తీసుకుంటారు అని అనుమానాస్పదంగా ఉంది.

(Interuption by Sri M. Ranga Reddy )

ఇటువంటి మంత్రి గారు ఏ విధంగా మాట్లాడుతారు? మేము 281 నోటీసు కూడా ఇచ్చాము. రంగారెడ్డి గారు ఈ విషయంలో ఎందుకు బాలకార్మిక వ్యవస్థను బలపరుస్తున్నారో దానికి కూడా వారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

జూన్ 15 వ తేదీన వ్యాన్ ప్రమాదం వల్ల సంఘీ ఇండస్ట్రీలో బాల కార్మికులు ---

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు ఇచ్చాము అంటున్నారు. I have not received any notice on this.

శ్రీ పి. కేశవ్:- మేము నోటీసు ఇచ్చాము సర్. I have given it to the Secretary.

MR. SPEAKER : Ok. In the meanwhile I will verify it. Mr. Janardhana Reddy garu, you can continue your speech.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- సంఘీలో బాల కార్మిక వ్యవస్థ, లేకపోతే ఈ దురాగతం ఇంకా కొనసాగుతోంది. ఇక్కడ మూడువేల మంది కార్మికులు పని చేస్తున్నారు అన్న విషయం అన్ని పత్రికలలో వచ్చినా కాని ఒక్క పత్రికలో మాత్రం ఈ విషయం రావడం లేదు. ఈ యాక్సిడెంట్ అయిన తరువాత కామినేని హాస్పిటల్‌కు, అంకిత హాస్పిటల్‌కు తీసుకు వెళ్లి చేర్పించారు. 15 వ తీదీనాడు ఈ సంఘటన జరిగింది. తరువాత నిమ్స్‌కు తరలించారు. కానీ ఇంతవరకు ఆ ఇండస్ట్రీ తరఫున కాని ఇతరత్రా కాని ఎవరూ వచ్చి పలకరించిన పాపాన పోలేదు. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు వచ్చి వీటిని ధృవపరుస్తూ, అక్కడ ఇండస్ట్రీలో పెద్ద ఎత్తున బాల కార్మిక వ్యవస్థ నడుస్తున్నదని ఆందోళన చేస్తున్నారు. కాని మన ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం, ఆందోళన చెందకపోవడం ఎంతో సిగ్గు చేటు అని అంటున్నాను.

(అంతరాయం)

బాల కార్మిక వ్యవస్థను ఇక్కడున్న గౌరవ శాసన సభ్యులము అందరమూ రూపుమాపడానికి ప్రయత్నం చేయాలని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అన్ని చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. సంబంధించిన దోషులు ముఖ్యమంత్రిగారికి స్నేహితులని, వారికి ఇతరత్రా సహాయం చేసే సంస్థ అని వెనకేసుకు వస్తున్నారా అని మంత్రిగారు వివరంగా తెలియజేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

ప్రమాదానికి గురైన వాహనం ఎవరిదీ అన్న వాటికి సంబంధించిన సమాచారం పూర్తిగా సభ ముందు ఉంచాలని మనవి చేస్తున్నాను.

మ.12.00

ఏ ఫ్యాక్టరీకి సంబంధించింది అని అడుగుతున్నాను. దాని యజమానులు ఎవరు? అధ్యక్షా, 65 మంది బాల కార్మికులను హెఆ వ్యాన్ తీసుకువెడుతున్నదని చెప్పారు. ఆ పర్టిక్యులర్స్ ఎందుకు సభముందు వుంచలేదని అడుగుతున్నాను. వారు యిచ్చిన వివరాల్లో యాక్సిడెంట్ ఎప్పుడు అయిందనేది వుద్దేశపూర్వకంగా తెలియజేయలేదు. 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు వున్న బాల కార్మికులను ఎడాలసెంట్స్ అంటారు. వారి చేత రాత్రి పూట పని చేయించుకోవడం నిషేధించబడింది. ఇవన్నీ కప్పిపుచ్చడం కోసం వుద్దేశ పూర్వకంగానే ఈ నోట్‌లో యివ్వలేదనే విషయం మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి: నోట్‌లో ఏజ్ వివరాలు వున్నాయి కదా.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: మీకు యిచ్చిన నోట్‌లో వున్నాయేమో కాని మాకు యిచ్చిన నోట్‌లో ఎక్కడా లేదు. కాంగ్రెస్ పార్టీకి వేరుగా తయారు చేయించి సర్క్యులేట్ చేయించారేమో నాకు తెలియదు. ఈ నోట్‌లో ఎక్కడ వుంది అధ్యక్షా?

మిష్టర్ స్పీకర్: స్టేట్‌మెంట్‌లోని పేజ్‌నంబర్ మూడు చూడండి.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: ఛీఫ్ విప్ చాలా ఉత్సాహంగా వున్నారు. ఒక్క పేరైనా చూపమనండి అధ్యక్షా. ఛైల్డ్ అంటే ఏమిటో, ఎడాలసెంట్ అంటే ఏమిటో వుంది. వారు సభను తప్పు తోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారు అధ్యక్షా.

( శ్రీ యస్. రామలింగేశ్వరరావు '' వార్త'' పేపర్ ఎత్తి చూపుతూ ఏదో చెప్పడానికి ప్రయత్నించసాగారు)

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: ' వార్త ' పేపర్ అంటే కాంగ్రెస్ వారి ఫాంప్లెట్ అధ్యక్షా. ' వార్త ' పత్రికా విలేకరులుగా పని చేసిన కొందరు శాసనసభ్యులు వున్నారు. వారు కోపంతో పత్రిక ఎత్తి చూపుతున్నారు అధ్యక్షా.

మిష్టర్ స్పీకర్: సబ్జెక్ట్ మీద మాట్లాడండి.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: మిత్రపక్షాల వారు రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. రోశయ్య గారికి మిత్రపక్షాల వారు మాట్లాడింది కనబడదు. ఎప్పుడూ మమ్ములనే కామెంట్ చేస్తారు. అధ్యక్షా, ఈ సంఘటన జరిగిన వెంటనే కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఫ్యాక్టరీల శాఖ డైరెక్టర్, మిగతా సిబ్బంది అక్కడ విచారణ చేసినట్లుగా ఈ నోట్‌లో పేర్కొన్నారు. ఆవిచారణ పూర్తి పాఠాన్ని సభ ముందు వుంచుతారా అని అడుగుతున్నాను. ఆరిపోర్టును సభకు సమర్పిస్తారా? అక్కడ వుండే యంఆర్‌వో, సిబ్బందితో వెళ్లి యాక్సిడెంట్ జరిగిన వ్యక్తుల పేర్లను నమోదు చేసుకున్నారు. దాన్ని సభముందు వుంచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రిపోర్టు ద్వారా ఎంతమంది బాల కార్మికులు వున్నారనేది తెలుస్తుంది. బాల కార్మికులు లేరని మంత్రిగారు అంటున్నారు. 15వ తేదీ రాత్రి సంఘటన జరిగింది. వీరు సంఘటనా స్థలానికి ఎప్పుడు పోయారు? 17, 18, 19, 21 తేదీలలో పోయారు. అక్కడ వుండే పరిస్థితులు గాని, ఫ్యాక్ట్స్ గాని , రికార్డ్స్ గాని తొలగించడానికి అవకాశం యిచ్చి ఒక రోజు ఆలశ్యంగా వెడితే ఎట్లా ప్రయోజనకరంగా వుంటుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, గాయపడిన బాల బాలికల లిస్ట్ అడుగుతున్నాను. నేచర్ ఆఫ్ ఇంజురీస్ గురించి అడుగుతున్నాను. కొంతమందికి కిడ్నీస్ ఫెయిల్ అయినాయి. కొంతమందికి లెగ్ ఫ్రాక్చర్స్ అయినాయి. కొంతమందికి కాలర్ బోన్ ఫ్రాక్చర్స్ వున్నాయి. ఈరకంగా వివిధ రకాల యింజురీస్ వున్నాయి. ఆ పర్టిక్యులర్స్ యివ్వవలసిందిగా కోరుతున్నా ను. కార్మిక శాఖ అధికారులు ఎప్పుడైనా ఆ ఫ్యాక్టరీలో తనిఖీలు నిర్వహించారా? అధ్యక్షా, వీరు యిచ్చిన నోట్ చూడండి. ' ఆఫ్యాక్టరీ' అన్నారు, అంటే ఆ ఫ్యాక్టరీకి పేరు లేదా అధ్యక్షా. ఏ రకంగా సీల్డ్ చేయడానికి ప్రయత్నం చేశారో చూడండి. ప్రమాదం గురించి మాకు సమాచారం అందిన వెంటనే ఫ్యాక్టరీల శాఖ, కార్మిక శాఖల వారు 2004 సంవత్సరం జూన్ నెల 17, 18, 19, 21 తేదీలలో అనేక ఆకస్మిక తనిఖీలు చేసినట్లుగా చెప్పారు. ఎందుకు ఆ ఫ్యాక్టరీ పేరు మెన్షన్ చేయలేదు? వారిని ఎందుకు సీల్డ్ చేయవలసిన అవసరం వచ్చిందని అడుగుతున్నాను. వీరి తనిఖీలో బాల కార్మికులను ఎవరినీ కనుగొనలేదట. 16.6.04 తేదీన కౌమార దశలో వున్న 16, 18 సంవత్సరాల వయసుగల వారు 10 మందిని, 14, 15 సంవత్సరాల వయసుగలవారు యిద్దరు పిల్లలు మాత్రమే ఆ ఫ్యాక్టరీలో పని చేస్తున్నట్లు కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అందులో నలుగురు మగవారు, ఎనిమిది మంది ఆడవారు. వీరందరినీ చట్టప్రకారం ఛైల్డ్ లేబర్ ప్రొహిబిషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ 1986 లోని సెక్షన్ మూడు ప్రకారం " Prohibition of employment of children in certain occupations and processes...No child shall be employed in certain processes and occupations set forth in 40 (b) schedule in any workshop ."అధ్యక్షా, చట్టం క్లియర్‌గా చెబుతోంది. పిల్లలకు పార్ట్-ఎ, పార్ట్- బి అన్నప్పుడు, పార్ట్-బి లో కాటన్ జిన్నింగ్ అండ్ ప్రాసెసింగ్, స్పిన్నింగ్ ఆఫ్ హోజరీ గూడ్స్‌లో తీసుకోరు. అంతే కాకుండా సెక్షన్ 7 ప్రకారం రెస్ట్ అండ్ పీరియడ్ ఆఫ్ వర్క్ గురించి వుంది. Sir, it says that no child shall be required or permitted to work in any establishment in excess and in such large numbers of hours as may be prescribed for such establishment or parts of establishment. The period of work on each day shall be so fixed that no period shall exceed three hours and no child shall work for more than three hours before he has had an interval for at least for one hour. The period of work shall be so arranged as described under Section-2 which shall not spread over more than 6 hours, including the time spent in waiting in a day." కౌమార దశ అయినా, ఏ దశ అయినా పిల్లలను ఫ్యాక్టరీలో వర్క్ చేయడానికి అనుమతించకూడదు అధ్యక్షా. ఈయొక్క వాహనం రాత్రి పదిన్నర గంటలకు సంస్థయొక్క బాల కార్మికులను తీసుకుపోతూ వుంటే యాక్సిడెంట్ జరిగింది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకున్నారా?

మ.12.10

వాళ్లు ఎన్ని గంటలు పనిచేస్తున్నారో మీరు క్షుణ్ణంగా విచారణ జరిపించారా అని మీ ద్వారా మంత్రిని అడుగుతున్నాను. అధ్యక్షా, సెక్షన్ 10 కింద కేసులు పెట్టామని వాళ్ల నోట్‌లో చెప్పారు. ఈ యాక్ట్ ప్రకారం -- Section 10 – Disputes as to the Age: " If any question arises between an Inspector and an Occupier as to the age of any child, who is employed or is permitted to work by him in any establishment, the question shall, in the absence of a certificate as to the age of such law granted by the prescribed medical authority, be referred by the

Inspector for decision to the prescribed medical authority. " అధ్యక్షా, వాళ్లు ఇన్స్పెక్షన్ చేసినపుడు 16వ తేదీ పోలేదు. ఒక రోజు గ్యాప్ ఇచ్చి వెళ్లారు. అంతేకాకుండా సెక్షన్ 11 ప్రకారం ఒక రిజిస్టర్ మేయిన్‌టేయిన్ చేయాలి. ఈ సెక్షన్ ప్రకారం, Maintenance of Register:- " there shall be maintained by every Occupier in respect of children employed or permitted to work in any establishment, a Register to be available for inspection by an Inspector at all times during working hours or when work is being carried on in any such establishment showing :-

(a) the name and date of birth of every child so employed or permitted to work
(b) hours and periods of work of any such child and the intervals of rest to which he is entitled
(c) the nature of work of any such child; and
(d) such other particulars as may be prescribed "

అని క్లియర్‌గా ఉంది రిజిస్టర్ మేయిన్‌టేయిన్ చేయాలని. మీ అధికారులు తనిఖీ చేసినపుడు రిజిస్టర్లు ఏమైనా ఉన్నాయా? ఆ రిజిస్టర్‌లో ఎంత మంది పిల్లలు ఉన్నారు, వారి వయస్సులు సరిగా నమోదు చేయబడి ఉన్నాయా? అందుకు సరైన సర్టిఫికేట్స్ ఉన్నాయా? సర్టిఫికేట్సు లేకపోతే అక్కడకు డాక్టర్లను ఏమైనా పిలిపించి ఇష్యూ చేయించిన సర్టిఫికేట్లు ఏమైనా ఉన్నాయా? సెక్షన్ 12 కింద " Display of Notice containing abstract of Sections 3 and 14 " ఉండాలి. హెల్త్ అండ్ సేఫ్టీ మెజర్స్ కూడా ఉండాలి. తరువాత పెనాల్టీస్‌కు చెందిన సెక్షన్‌లో కూడా క్లియర్‌గా ఉంది. దానికి వస్తాను.

(అంతరాయం )

అధ్యక్షా, ఇంకొకటి, అసలు ఈ ఫ్యాక్టరీకి కంట్రాక్టు లేబర్ లైసెన్సు ఉందా అని అడుగుతున్నాను. మంత్రిగారు చెపుతున్నారు. అక్కడ కొంత మంది బాల కార్మికులను కనుగొనడం జరిగిందని. మీ యొక్క అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారమే అక్కడ సర్టిఫికేట్స్ లేవని తెలుస్తున్నది. ఒక వార్తా పత్రికలో కూడా వచ్చింది –– సాంఘీ అరెస్టు అసాధ్యమా? మూడు నోటీసులు ఇచ్చినా సమాధానం ఇవ్వని కంపెనీ, కంట్రాక్టు లైసెన్సు లేదని అధికారులు చెప్పినా సమాధానం చెప్పని కంపెనీ –అని. తనిఖీలో కంట్రాక్టు చట్టంలోని కొన్ని నిబంధనలను ఉల్లంఘించినట్లు నోట్‌లో చెప్పారు. ఏ నిబంధనలు ఉల్లంఘించారు? వాటిని సభ ముందు ఉంచమని మనవి చేస్తున్నాను. షో కాజ్ నోటీసులు ఇచ్చారు, కేసులు బుక్ చేశారా అని వారిని అడుగుతున్నాను. ఈ ఫ్యాక్టరీ గత 20 సంవత్సరాలుగా కేవలం బాల కార్మికులతోనే పని చేయించుకుంటున్నది.....

(కాంగ్రెస్ పార్టీ గౌ.సభ్యుల నుండి అంతరాయం )

మీకు సంతోషమా బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించడం? అధ్యక్షా, గౌరవ సభ్యులు ....

(అంతరాయం )

MR. SPEAKER: Let him complete, please sit down.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, నేను మొట్టమొదటే చెప్పాను .....

(శ్రీ ఎన్. దివాకర్‌రావు నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దివాకర్‌రావుగారూ కూర్చోండి. Let him complete. You are not allowed.

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, నేను మొట్టమొదటే చెప్పాను. ఈ వాహనం కనుక యాక్సిడెంట్‌కు గురికాకపోతే, ఈ విషయం ఎప్పటికీ వెలుగులోకి రాకుండా పోయేది. ఆ విషయం బయటకు రాకుండా పకడ్బందీగా ఆ వార్తా పత్రిక వారు నడుపుతున్నారు. మమ్మల్ని చట్టం ఏమి చేయలేదు, మా తప్పులన్నింటిని కప్పిపుచ్చుకోగలము అనే పద్ధతిలో ఈనాడు ఆ సంస్థ నడుస్తున్నది......

(అంతరాయం )

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : నీ కుంభకోణాలు బయటకు రాకపోతే ఇవన్నీ వచ్చేవా?

శ్రీ ఎం . రంగారెడ్డి (మలక్‌పేట): నీ కుంభకోణాలు వస్తున్నాయి అని నీకు బాధగా ఉందా?

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కూర్చోండి. జనార్దనరెడ్డిగారూ మీరు కంప్లీట్ చేయండి.

డా.ఎన్. జనార్దన రెడ్డి : మల్‌రెడ్డి రంగారెడ్డి నువ్వు రాజీవ్ పల్లెబాట అని చెప్పి ముఖ్యమంత్రిగారిని అక్కడకు తీసుకొనిపోయావు.......

MR. SPEAKER: Please get into the subject. Please conclude.

డా.ఎన్. జనార్దన రెడ్డి : నేను సబ్జెక్టులోకే పోతున్నాను అధ్యక్షా. ముఖ్యమంత్రిని నువ్వు (శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డినుద్దేశించి) సాంఘి స్పిన్నింగ్ మిల్లుకు తీసుకొని పోయావు. అక్కడి బాల కార్మికులందరి చేత కల్పించినావు. అక్కడ వాళ్లనుద్దేశించి ఉపన్యాసాలు చేశారు. అక్కడ విందు కూడా ఆరగించి వచ్చారు. రాత్రి 12 గంటల వరకు నువ్వు, ముఖ్యమంత్రిగారు అక్కడే ఉన్నారు.....

(అంతరాయం )

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : తప్పా అది?

మిస్టర్ స్పీకర్ : జనార్దనరెడ్డిగారూ సబ్జెక్టులోకి రండి.

డా.ఎన్. జనార్దనరెడ్డి : అధ్యక్షా, పత్రికలో వచ్చింది. ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్పిన్నర్స్ పనితీరును ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించి, తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట జి.ఎం . కె.శ్రీనివాస్ (హెచ్ఆర్‌డి) తదితర అధికారులున్నారు. అనంతరం సాంఘీ దేవాలయాన్ని సందర్శించి, అక్కడ ప్రత్యేక పూజలో పాల్గొనారు, అనంతరం సాంఘీ వారు ఏర్పాటు చేసిన విందుకు హాజరయ్యారు అని క్లియర్‌గా వ్రాశారు అధ్యక్షా . లేకపోతే నాకెట్లా తెలుస్తుంది? నేనేమైనా అక్కడ ఉన్నానా? వార్తాపత్రికలో వచ్చింది చెపుతున్నాను. ఇదంతా ఎందుకు చెపుతున్నాను అంటే ...

(అంతరాయం )

MR. SPEAKER : Let him complete. వారిని పూర్తి చేయనీయండి.

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ఈనాడు 10 వేల మంది సాంఘీ ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్నారు. అందులో మూడు వేల మంది బాల కార్మికులు ఉన్నారు. .....

(అంతరాయం )

అధ్యక్షా, ఉత్తరప్రదేశ్, బీహార్, గుజరాత్ వంటి ఇతర రాష్ట్రాల నుండి బాలలను తెప్పించుకుని 11 మాసాల కాంట్రాక్టు మీద పని చేయించుకుంటున్నారు. దీని మీద కూడా దృష్టి పెట్టగలరని గవర్నమెంట్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి సరైనటువంటి వేతనాలు ఇస్తున్నారా లేదా తెలుసుకోవలసిన అవసరం ఉంది...

(అంతరాయం )

తెలుసుకోండి, సహకరించండి. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు మనమందరం సహకరిద్దాము. మీరు సహకరించండి.

అధ్యక్షా, ఈ సమాజ నిర్మాణంలో ఈనాటి బాలలే రేపటి పౌరులు ......

(అంతరాయం )

ఏమిటి అధ్యక్షా, దీనికి కూడా హేళన చేయాలా? ఇది వాస్తవం కాదా? అధ్యక్షా, మీకు తెలుసు, గతంలో కూడా మీరు శాసనసభ్యులుగా ఉన్నారు. పిల్లలతో పనులు చేయించుకోవద్దు, బడుల్లో చేర్పించమని గత ప్రభుత్వంలో చెప్పడం జరిగింది. లక్షలాది మందిని మేము ఆ విధంగా బళ్లల్లో చేర్పించాము. బాల కార్మికులను ఎవరినైనా ఉద్యోగస్థులు పెట్టుకుంటే, వారి మీద కేసులు పెట్టమని చెప్పాము. వారి దగ్గర నుండి పెనాల్టీ వసూలు చేసిన సంఘటనలు కోకొల్లలు. కాబట్టి ఒక మంచి సమాజం రావాలంటే పిల్లల భవిష్యత్‌ను మీరు అయోమయంలో పడివేయవద్దు. వారి ఉసురు పట్టొద్దు మీకు. ఎందుకు అట్లా మాట్లాడుతారు మీరు? ముఖ్యంగా అధ్యక్షా ముక్కుపచ్చలారని ఈ చిన్న పిల్లలను ......

(శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి నుండి అంతరాయం )

మ.12.20

Article 24 of Constitution of India has provided categorical explanation about the prohibition of child labour. As per Article 24, no child below the age of fourteen years shall be employed to work in any factory or mine or in any hazardous employment. The Supreme Court while deciding the case of Peoples Union of Democracy Vs. Union of India (A.I.R. 84, SC 1099) observed that under Article 24, it is mandatory that no one can employ a child below the age of fourteen years in any hazardous employment.

మిస్టర్ స్పీకర్ : జనార్దనరెడ్డి గారూ, please conclude.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ఎమ్మార్వో గారు తేది 15.6.2004నాడు 11.30 గంటలకు ఇంజ్యూర్డ్ లిస్టు ఒకటి తయారు చేశారు. ఒకసారి చూడండి.

పట్టి కళావతి, గొల్ల, 13 ఏళ్లు, 8వ క్లాసు. ఎం. సురేష్, 14 ఏళ్లు, 9వ క్లాసు. బోడ జగన్, 7వ క్లాసు. పల్లె చైతన్య, 16 ఏళ్లు. షంషుద్దీన్ బాబు 35 ఏళ్లు. జ్యోతి 14 ఏళ్లు, కురుమ. వనిత, 13 ఏళ్లు, ఎస్టి. ముత్యాల సునీత, 17 ఏళ్లు. సంధ్య 15 ఏళ్లు. ఆండాళ్లు 16 ఏళ్లు. పల్లె సుమలత 13 ఏళ్లు. రాజు 16 ఏళ్లు. గడ్డం స్వరూప 15 ఏళ్లు. మ్యాడం ప్రభాకర్, 15 ఏళ్లు. కృష్ణ16 ఏళ్లు. పార్వతి 11 ఏళ్లు. 11 ఏళ్లు సార్. యామిజాల లక్ష్మ కుమార్, 16 ఏళ్లు. సైద, 15 ఏళ్లు. మనీల 16 ఏళ్లు. మల్లేష్ 14 ఏళ్లు. భాగ్యలక్ష్మి 17 ఏళ్లు. సునీత, 13 ఏళ్లు. జ్యోతి, 15 ఏళ్లు. రజియ, 13 ఏళ్లు. సంపూర్ణ, పార్వతమ్మ, 13 ఏళ్లు. ఈ విధంగా 55 మంది ఇంజ్యూర్డు లిస్టు ఎమ్మార్వో తయారు చేశారు. దానిలో 28 మంది బాల కార్మికులు ఉన్నారు. 15 ఏళ్ల లోపు ఉన్న వాళ్లు 28 మంది ఉన్నారు.

అధ్యక్షా, వాళ్లు దీనిని చాలా ఈజీగా తీసుకుంటున్నారు. సంఘీ వాళ్లు వీళ్లకేమైనా చుట్టమా? ఈవేళ ముఖ్యమంత్రి గారికి స్నేహితులైతే కావచ్చు గానీ, ప్రతి ఎమ్మెల్యేకూనా? ఎన్నికలలో ఏమో చేశారని, కేవలం పత్రికలలో ప్రచురించి సహాయం చేశారని అనుకుంటున్నారు, వట్టిగా ఏం చేయలేదాయన.

MR. SPEAKER: It is almost half-an-hour, please conclude.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ముక్కుపచ్చలారని పిల్లలు. చూడండి. ( కొన్ని ఐడెంటిటీ కార్డులు ఎత్తి చూపేరు.)

మిస్టర్ స్పీకర్ : పంపించండి.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి : ముక్కు పచ్చలారని పిల్లలు. వీళ్లకి ఐడెంటిటీ కార్డు లిచ్చారు. సంఘీ అటెండెన్సులో ఉన్నారు. వాళ్లకు కేవలం రూ.30 ఇచ్చేవారు. నెలకు ఒక రోజు సెలవు కూడా లేదు. ఒక్క రోజు ఆబ్సెంట్ అయితే రూ.100 కట్ చేసేవారు. ఇంత ఘోరమైన సంస్థ, ఫ్యాక్టరీ మొత్తం భారత దేశంలోనే ఎక్కడా లేదు. ఇన్ని వేల మందితో ఘోరంగా పని చేస్తున్న సంస్థ ఎక్కడా లేదు. ఇది చాలా ఘోరం. మీకు వీటి ఫొటోస్టాట్ కాపీలు పంపిస్తున్నాను. ఎందుకంటే ఈ కార్డులు మళ్లీ పిల్లలకు ఇవ్వాలి. లేకపోతే వీరికి జీతాలు కూడా రావు.

మిస్టర్ స్పీకర్ : పూర్తి చేయండి. I have been asking you to conclude.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ప్రభుత్వపరంగా ఈ ఇన్సిడెంట్ గురించి స్టేట్మెంట్ ఇచ్చారు. స్టేట్మెంటు గౌరవ సభ్యుల వద్ద ఉంది. దాని మీద ఎలాంటి డౌట్సు వచ్చి, అడిగినా తప్పు లేదు. కాని 304 మీద ఇలా గంటల తరబడి స్పీచి ఇస్తే ఎంత వరకూ కరెక్టు?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, నేను అడిగినవన్నీ క్వశ్చన్సు. స్ట్రెయిట్ ఫార్వర్డుగా సమయం వృధా చేయకుండా కేవలం నా అనుమానాలను నివృత్తి చేసుకోడానికి మినిస్టరు గారి దృష్టికి తెచ్చాను. ఒక పోస్టుపోన్డు క్వశ్చను గురించి 3-4 గంటలు చర్చించిన వారు, 3 వేల మంది బాల కార్మికుల మీద చర్చించడానికి ఎందుకు ఈ ప్రభుత్వం ముందుకు రావడం లేదు?

అధ్యక్షా, ఈ నాడు మేము కొన్ని డిమాండ్సు ప్రభుత్వం ముందు ఉంచుతున్నాము. ప్రభుత్వాన్ని సవినియంగా మనవి చేసుకుంటున్నాను. వాటి నన్నింటినీ పరిశీలించాలి. వారు హామీలు ఇవ్వాలి. మా సిపిఐ లీడర్సు ఎక్కడకు పోయారు? వాళ్లకు సంబంధించిన మహిళా సంఘాలు, యువజన సంఘాలు యాజిటేట్ చేస్తున్నాయి. ఇంత మంచి చర్చ జరుగుతూ వుంటే వాళ్లు సభలో లేరు. నర్సింహయ్య గారు మమ్మల్ని తప్పులు పడుతూ వుంటాడు, ఆయన సభలో లేడు.

MR. SPEAKER: You are not supposed to comment on other Members. You tell about your demands.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, 5 డిమాండ్సు ప్రధానంగా ఉన్నాయి. వేల మంది బాల కార్మికులతో పని చేయిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న సంఘీ స్పిన్నింగ్ మిల్సు యాజమాన్యం మీద చట్ట రీత్యా చర్యలు తీసుకుని, యజమానులను అరెస్టు చేయాలని డిమాండు చేస్తున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER: I will come to you. Please take your seats.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి : మల్‌రెడ్డి రంగారెడ్డి గారు ఆయనకు స్నేహితుడు కావచ్చు. రాజకీయ గురువు కావచ్చు. అంత మాత్రం చేత బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా వారిని ఉద్యోగంలో పెట్టుకున్నవారిని బలపరిచే విధంగా చేస్తే, ఆయన నియోజకవర్గ ప్రజలు కూడా చూస్తున్నారు. వచ్చే ఎన్నికలలో బుద్ధి చెబుతారు. ఆయన ఎక్కువ మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, జనార్ధన రెడ్డి చాలా నీతులు వల్లిస్తున్నాడు. తేది 14.5.04 నాడు రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. చేస్తే నువ్వు మూడు వేల మంది, ఐదు వేల మంది ఉన్నారని చెబుతున్నావు. అంతకు ముందు ఏం చేశావు అన్నది చెప్పమనండి. నా పేరెందుకు తీస్తాడు అధ్యక్షా?
మ 12 . 30

శ్రీ ఎన్ జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నేను మొట్టమొదటే చెప్పాను . ఈ యాక్సిడెంట్ జరుగకుండా ఉంటే బయటపడేది కాదు . అధ్యక్షా, నిన్న మేము గీ పెట్టుకున్నా మాకు సమయం దొరకలేదు . 20 సంవత్సరాల అనుభవం ఉన్న వాడి ని పోడియం దగ్గరకు వస్తే గానీ మైక్ రాలేదు . అక్కడ లేస్తే మైక్ పోతుంది . దయచేసి మా మీద కూడా అదే ప్రేమ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాను . సంఘి స్పినింగ్ మిల్లులో కార్మిక వ్యతిరేక విధానాలు బయటపెట్టడానికి , బాల కార్మికుల వివరాలు తెలుసుకోడానికి బాలలపై జరిగే చిత్రహింసల నివారణకు ప్రభుత్వం వెంటనే న్యాయ విచారణకు ఆదేశించాలి . బాల కార్మికులకు మినిమం వేజెస్ ఇవ్వాలి . గతంలో రు 25 వేలు ఫైన్ వేసి ఒక్కొక్క కుటుంబానికి మినిమం వేజెస్, ఫైన్ ఈ సంస్థ చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాను . బాల కార్మికులకు ప్రభుత్వం రెసిడెన్షియల్ ప్రాజెక్టు స్కూల్ ప్రారంభించి ఆ యాజమాన్యం ఖర్చులు, పిల్లల బాధ్యత భరించేవిధంగా చర్యలు తీసుకోవాలి . మిల్లులో పనిచేసే కార్మికులకు మినిమం వేజెస్ ఇవ్వడంలేదు . వీరే కాకుండా అక్కడ చాలామంది పనిచేస్తున్న కార్మికుల ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలి . ఈ రోజు పేపర్లో చాలామంది చూపిస్తున్నారు . బాల కార్మిక శక్తి, నాగం భవన నిర్మాణ కీర్తి . చాలామంది సభ్యులు అడుగుతున్నారు . నా మీద వచ్చిందని చూపిస్తున్నారు . వాళ్లుఆ పేపర్లో వచ్చిన దానిని చదువుకోవాలి . బాల కార్మికవ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని టిడిపి అభిప్రాయపడుతున్నది . కానీ వాస్తవానికి రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ఈ సమస్య చాపక్రింద నీరులా ఉంటుంది . దారిద్ర్యం, ఉపాధి వనరులు లేమి నిరక్షరాస్యత తదితర అంశాలు దీనికి ముఖ్య కారణంగా పేర్కొనవచ్చు . ఉదాహరణకు తెలుగుదేశం శాసనసభా పక్ష

ఉపాధ్యక్షులు,నాగర్‌కర్నూలు నియోజకవర్గం శాసనసభ్యులు  నాగం జనార్ధన రెడ్డి స్వగ్రామంలోనే బాల కార్మిక వ్యవస్థ సజావుగా వర్ధిల్లుతోంది . బాలకార్మికుల గురించే మాట్లాడుతున్నాను . నాగం జనార్ధన రెడ్డి స్వగ్రామం మహబూబ్ నగర్ జిల్లా గోపాలపేట మండలం నాగాపూరు . ఈ గ్రామంలో ఆయన చిరకాలస్వప్నం గ్రామీణ శిక్షణా కేంద్రాన్ని నిర్మించడంలో సఫలీకృతులయ్యారు . నాగం జనార్ధన రెడ్డి తల్లి నారాయణమ్మ 47 ఎకరాల పొలాన్ని ప్రభుత్వానికి దానం చేయగా నాగం వెంకట రెడ్డి గ్రామీణ శిక్షణా కేంద్రానికి  ఆర్భాటంగా ఈ ఏడాది ఫిబ్రవరి 16న శంకుస్థాపన చేశారు . దాదాపు కోటి రూపాయలతో ఈ శిక్షణా కేంద్రాన్ని నిర్మిస్తున్నారు . రైతుల, పేదలు, పొదుపుసంఘాల గ్రూపులకు ఈ సంస్థలో ప్రపంచం మార్కెట్ మారుతున్న స్థాయికి దీటుగా శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో  శిక్షణ కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు మార్కెట్ మహిళకు శిక్షణ అవసరమైన భవనంలో  హౌసింగ్ బోర్డు భవనంలో ఆధ్వర్యంలో రు 10 లక్షల రూపాయలతో నిర్వహిస్తున్నారు . అధికారుల పర్యవేక్షణలో  జనార్ధన రెడ్డి స్వగ్రామంలో నిర్మిస్తున్న ఈ ప్రభుత్వ భవనానికి బాలకార్మికులు పనిచేయడం ఆశ్చర్యకరం అంటున్నారు .  ఈ రోజు మా ప్రభుత్వం అధికారంలోలేదు అధ్యక్షా . రాజశేఖర రెడ్డిగారు, ఇక్కడ వినోద్‌గారు , ఆ భవనం నాది కాదు అధ్యక్షా .  కేవలం అక్కడ ఒక మంచి ఉద్దేశ్యంతో ఆ రోజు మా తల్లిగారు భూమిని దానం ఇచ్చింది .  పెద్దలు . ఆమెకు 75 సంవత్సరాలు, ముగ్గురు కొడుకులం వున్నాము . ఇద్దరు ఇంజనీర్లు నేను డాక్టరుగా ఉన్నాను . దీనిపై ఆధారపడి మేము బ్రతకడంలేదు . మంచి కార్యక్రమానికి  భూమి ఇచ్చి ప్రభుత్వం పని చేపడితే, దానిని పెద్దగా ప్రచురించి మొన్న నామీద ఫుడ్ ఫర్ వర్క్, ఇంకొకరోజు కోర్టులో వున్న కేసు , నేను బాల కార్మిక వ్యవస్థ గురించి మాట్లాడుతున్నానని, నా నోరు నొక్కడానికి పత్రికలలో ప్రచురిస్తే ఈ పత్రికకు విలువ ఉంటుందా ? ఇది ఒక పాంప్లెట్ కాదా ? ఇక్కడ వున్న గౌరవ సభ్యులందరికీ తెలుసు . ఆయనకు తెలుసు . ఎన్నికల్లో ఈ  పేపర్ ఏమి చేసింది ? ఎవరు డబ్బులు ఇస్తే తందాన అనుకుంటూ వార్తలు రాసింది . ఈ విధంగా ఏ పేపర్‌కైనా విలువ ఉంటుందా ? నేను ఒక డాక్టరుగా ప్రజలకు సేవచేసి రాజకీయాలకు వచ్చానుగానీ ఇటువంటి వార్తాపత్రికలలో తప్పుడు వార్తలు రాసి రాలేదు .

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యుడు శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి తమకు అవకాశం ఇవాలని కోరసాగారు )

మిస్టర్ స్పీకర్ : రంగారెడ్డిగారూ, ప్లీజ్ కూర్చోండి . జనార్ధన రెడ్డిగారు, ఇప్పటికి 40 నిముషాలు అయింది . కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ ఎన్ జనార్ధన రెడ్డి :  ఈ సభ ద్వారా గౌరవసభ్యులకు, ప్రజానీకానికి అందరికీ మనవి చేస్తున్నాను .  ఈ రోజు మాట్లాడాను . రేపటి నుండి పేపర్లో రోజుకు ఒక వార్త రాస్తారు . నేను కాళ్లు ఎక్కడ పెట్టింది, ఎక్కడ పండుకున్నదీ, ఎక్కడ తిన్నదీ, అందులో ఏమి తిన్నదీ ఇవన్నీ కూడా రాస్తారు . ఇందులో ఒకటి గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను . రాష్ట్రంలో బాల కార్మికవ్యవస్థ ఉండడానికి వీలులేదు, అందరూ దానికి సహకరించాలని కోరుతున్నాను . మాటి మాటికి లేచే మా రోశయ్యగారు వారు కూడా సమాధానం చెప్పడంలేదు . వారంతా కూడా సహకరించి వారి వారి అభిప్రాయాలు తెలియజేయాలి . బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి . దీనిపై జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి . వెంటనే మేము కోరిన డిమాండ్‌కు వారు ఒప్పుకోవాలని ప్రభుత్వం వారితో సవినయంగా మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన  మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

•శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, జనార్ధన రెడ్డిగారు మాట్లాడిన విషయాల జోలికి పోవడంలేదు . అతను ఏదయితే సమాచారం సభముందు పెట్టారో మంత్రిగారు దానికి రిప్లయి ఇస్తారు . గవర్నమెంట్ చైల్డ్ లేబర్ రూపుమాపాలనే ఉద్దేశ్యంతో ఉంది . దురదృష్టవశాత్తు, గత ప్రభుత్వ పాలసీల వలన చైల్డ్ లేబర్ బాగా కనిపిస్తున్నది . We will take all the measures.

• An asterisk before the name indicates confirmation by the Member.

That is a different thing. అయితే, ఒక దినపత్రిక వార్తను తీసుకుని పాంప్లెట్ అని కించపరిచే విధంగా మాట్లాడడం అనేది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు . ఏ పేపర్ అయినా కానీ రాస్తుంటారు . మనం తప్పులు చేస్తే మన మీద రాస్తుంటారు . అది చెప్పడానికే పత్రికలు వున్నాయి . అపోజిషన్ మాట్లాడినా, మేము మాట్లాడినా, ప్రభుత్వం చేసింది, మీరు చేసింది పేపర్లో రాస్తుంటారు . దానిని డైజెస్ట్ చేసుకునే కెపాసిటీ ఒక సీనియర్ లెజిస్లేటర్‌గా వుండి లేదంటే బాధ కలుగుతుంది . అది అతని విజ్ఞతకే వదిలివేస్తున్నాను . It is better to withdraw such remarks. ఏదయినా ఒక పేపర్ ఆవిధంగా రాస్తే అది సత్యమా, అసత్యమా అనేది నాకైతే తెలియదు గానీ రిజాండర్ అడగవచ్చు , కావాలంటే అది వాస్తవం కాదని చెప్పవచ్చు గానీ అది పాంప్లెట్ అనడం, అతనికి అనుకూలంగా రాస్తే మహా గొప్ప పత్రిక అనడం, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ఉందని కాంగ్రెస్‌పార్టీ భావిస్తున్నది . ఈ విధమైన రిమార్కును మేము ఖండిస్తున్నాము .

శ్రీ ఎన్ జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నాకు పత్రికలంటే అపారమైన గౌరవం ఉంది . రఘువీరా రెడ్డిగారితో పాఠాలు చెప్పించుకోవాల్సిన అవసరం లేదు . ఇక్కడ వుండే గౌరవసభ్యులందరికీ తెలుసు . ఈ పత్రిక ఏ విధంగా వార్తలు రాసింది ప్రపంచం మొత్తానికి తెలుసు . రెండవది ఈ పత్రిక ఎవరిది ? వాళ్ల ఎంపిది . ఎన్నికలప్పుడు ఏదైతే అన్ని రకాలుగా సహాయం చేసినందుకు వారికి రివార్డు ఇచ్చారు . అతనిని ఎంపి చేశారు . వారు రాసినదానిలో ఇందులో నాకేమయినా సంబంధం ఉందా చెప్పమనండి .

మ.12.40

ఈవాళ ఏ పేపర్ అయినా ఇట్లా వస్తోందా ? ఎందుకు ఈ పేపర్‌లోనే ఇట్లా రావడం ? దీంట్లో నా తప్పేమైనా వుందా ? నేను తప్పు చేస్తే, గవర్నమెంట్ వారిది కాబట్టి, వారు నన్ను శిక్షించవచ్చు. ఎందుకు ఇట్లా మాట్లాడతారు ?

అధ్యక్షా, జుడిషియరీ, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్ తరువాత పత్రికలు 'ఫోర్త్ ఎస్టేట్' క్రిందకు వస్తాయి. సరియైన వార్తలు ప్రచురించాలి, వాస్తవాలను ప్రచురించాలి, ప్రజలకు ఉపయోగపడేవి ప్రచురించాలి. నేను ఈ అంశంపై సభలో మాట్లాడబోతున్నాను అనగానే వరుసగా 3 రోజులు, రోజుకొక రకమైన వార్త నాకు వ్యతిరేకంగా వచ్చింది. అధ్యక్షా, మీరు నా రెస్క్యూకు రావాలి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, చర్చ మరీ పక్క దారి పడుతోంది. వారు కన్‌క్లూజన్‌లో ఒక మాట చెప్పారు, నేను కూడా దానితో నూటికి నూరు శాతం ఏకీభవిస్తున్నాను. ' బాల కార్మిక వ్యవస్థ ' ను రూపుమాపాల్సి వుంది. దాంట్లో రెండవ అభిప్రాయం లేదు. గతంలో మీరు కొంత పనిచేసారు. కేంద్ర చట్టం వుంది, రాష్ట్ర చట్టం వుంది. అయినప్పటికీ బాల కార్మికులు మనకు తెలియకుండా పనిచేస్తున్నారు, వారే అంగీకరించారు. మనం ఎంతగా ప్రయత్నించినా దొరకకుండా పోయారు, వారు అన్నీ పక్కాగా చేసుకున్నారని అన్నారు. అటువంటివి జరుగుతూ వుంటాయి.

ఏది ఏమైనా, ఈ ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ 14-5-2004 నాడు రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత, ' బాల కార్మిక వ్యవస్థ ' కొనసాగడానికి గాని, పట్టీ పట్టనట్లుగా వుండడానికి గాని మేము తయారుగా లేము. ' బాల కార్మిక వ్యవస్థ 'ను నిర్మూలన చేయడానికి మీరు ఎంత పట్టుదలతో వున్నారో, మేము ఇంకొంచం ఎక్కువగా పట్టుదలతో వున్నాము.

కొన్ని సంఘటనలు బయటకు వస్తూ వుంటాయి. సబ్జెక్ట్‌కు మాత్రమే మనం పరిమితమై మాట్లాడుకుంటే బాగుంటుంది కాని ఒక పర్టిక్యులర్ ఇన్‌సిడెంట్‌కు సంబంధించి ఎలాబొరేట్ చేసి పత్రికల మీద, వ్యక్తిగతంగా వెళ్లే కంటే 'బాల కార్మిక వ్యవస్థ' ను ఈ రాష్ట్రంలో కంప్లీట్‌గా నిర్మూలన చేసే శక్తి వుందో లేదో కాని, దానిని తగ్గించడానికి, కంట్రోల్ చేయడానికి, ఆ వ్యవస్థ పెరగకుండా చూడడానికి మనం అందరం ప్రయత్నిద్దాము, ప్రభుత్వం దానికి కట్టుబడి వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, జనార్ధన రెడ్డిగారు ఒక న్యూస్ ఐటమ్‌ను తీసుకుని, ఒక పత్రికను గురించి ఆ విధంగా మాట్లాడడం మంచిది కాదు. There is a popular saying to the effect, 'For, the news paper is in all littleness the Bible of Democracy. The book out of which people determine its conduct. It is the only serious book most people read. It is the only book they read every day. " ఒక పత్రిక మీ గురించి వ్యతిరేకంగా ఏమైనా వ్రాసి వుంటే, దాని మీద ఇక్కడ చర్చ చేయడం మంచిది కాదు. మీరు గౌరవంగా విత్‌డ్రా చేసుకోండి. పత్రికలు ప్రతిరోజూ ఎవరో ఒకరిని గురించి వ్రాస్తూ వుంటాయి. దానికి అంత ఇంపార్టెన్స్ ఇచ్చి ఇక్కడ చర్చించవలసిన అవసరం లేదు. ప్రెస్‌కు ఫ్రీడమ్ వుంది. మీకు కనుక ఏమైనా బాధ కలిగి వుంటే, .you can go to the court. కోర్ట్‌లో డిఫమేషన్ వేసుకోవచ్చు, ఇక్కడ చర్చించవలసిన అవసరం లేదని మీద్వారా మనవి చేస్తున్నాను.

డా. నాగం జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నేను డిమాండ్ చేసింది కాని, చర్చించింది కాని కేవలం ఈ 'బాల కార్మిక వ్యవస్థ' ను గురించే. అయితే ఇక్కడ కొంతమంది మా మిత్రులు పేపర్ చూపించి, మాటి మాటికీ 'నీ ఇంట్లో, నీ ఇంట్లో' అంటున్నారు. కాని అది నా ఇల్లు కానే కాదు. అది గవర్నమెంట్ బిల్డింగ్. ఇక తరువాత, మీడియా సంస్కృతినే మార్చివేసిన ఘనత, సాంప్రదాయం ' వార్త ' పేపర్‌ది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

డా. నాగం జనార్ధన రెడ్డి : ఈనాడు సంఘీ పేరు కాదు, స్పిన్నింగ్ మిల్ పేరు కాదు, వార్త పేరు కాదు. అవన్నీ ఒక్కరికి సంబంధించినవే. ఈ మూడూ ఒక దానికి మరొకటి ముడి పడి వున్నాయి. సంఘీ స్పిన్నింగ్ మిల్స్‌లో ఈనాడు బాల కార్మికులను తీసుకొచ్చి, ఫాక్టరీని నడిపించి, చిన్న పిల్లల రక్తంతో వారు అభివృద్ధి చెందుతూ వున్నారు. నేను సభలో మాట్లాడడానికి మా పార్టీ వారు నాకు అవకాశం కల్పిస్తే, వారు నా నోరు నొక్కడానికి ఈ విధమైన ప్రచురణలు చేస్తూ వుంటే ఈ పేపర్‌ను గౌరవించమంటే ఏ విధంగా గౌరవిస్తాను ?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడదామనే అనుకుంటున్నాను. కాని నేను ఎప్పుడు లేచినా నాగం జనార్ధనరెడ్డి ప్రతిసారీ అడ్డమే. ఈనాటి 304 గురించి చర్చించుకోవాలనుకుంటే ఈ 'బాల కార్మిక వ్యవస్థ' ఒక సాంఘిక దురాచారం, సామాజిక దురాచారం తప్ప మరొకటి కాదు. ఇది ఈనాటిది కాదు, స్వాతంత్ర్యం రాకముందు నుంచీ కూడా బ్రిటిష్ కాలం నుంచీ, రాచరికం వున్నప్పటి నుంచీ ఈ 'బాల కార్మిక వ్యవస్థ' వుంది.

శ్రీ నాగం జనార్ధన రెడ్డి : సాంఘిక దురాచారమా లేక సంఘీ దురాచారమా ?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అయ్యా అన్నీ చెబుతాను, కూర్చోండి. ఈ మానవీయ సమాజంలో ఈ దురాచారాన్ని ఎదుర్కొని, దానిని రూపుమాపవలసిన బాధ్యత మన అందరిపైనా వుంది. ఇది ఈనాడు ఇప్పుడే వచ్చింది కాదు. మనం హిపోక్రసీలోకి పోకూడదు. మనం ఎక్కడో వున్నామనే భావన కలగ కూడదు. మనకు లైవ్ టెలికాస్ట్ వుంది. ఎవరైనా పసి పిల్లలు

వింటే,  ' పాపం, వారికి తెలియదేమో, టీ కప్పులు కడిగే బాల కార్మికులు వారికి కనబడలేదేమో, భవన నిర్మాణంలో పనిచేసే బాల కార్మికులు కనపడలేదేమో' అనుకునే ప్రమాదం వుంది.  మోటార్ మెకానిక్ షాపులలో వుండి, టైర్లు మార్చే పసిపిల్లలు ఈ రాజకీయ నాయకులందరికీ కనపడలేదేమో అని వారు అనుకుంటారు.

ఎంత బాగా చెప్పారు, ఆయన ఇంటి ముందు జరిగే భవన నిర్మాణంలో వుండే బాల కార్మికులు ఆయనకు కనపడలేదు కాని, ఎక్కడో పత్రికలలో వచ్చే విషయాలు ఆయనకు కనపడుతున్నాయి.  అయినా తప్పేమీ లేదు, అప్పుడప్పుడు చెత్వారం వస్తుంది కదా, ఉదయాన్నే కనపడదు ఎవరికీ కూడా.  మన ఇళ్లలో పాచి పనిచేసే పసిపిల్లలు మనకు కనపడరు. ఈ విషయాలన్నీ ఎవరూ గోప్యంగా వుంచలేము.  ఇవన్నీ సత్యాలు.  ఈ సత్యాల నుంచి నిజాలు బయటకు తీసుకొచ్చి వారికి ఉపశమనం కల్పించవలసిన గురుతరమైన బాధ్యత ఈ సభ మీద వుందనేది నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

సర్, ఇది కాని ఎదుర్కోవలసి వస్తే దీని గురించి మనం మాట్లాడవలసి వస్తే, దాదాపు 15 సంవత్సరాల నుంచీ, ముఖ్యంగా 9 సంవత్సరాల నుంచీ గతంలో వున్న ప్రభుత్వం పెంచి పోషించింది.  ఈ దురాచారాన్ని మా మీద పెట్టడం అనేది చాలా అన్యాయమని మాత్రమే మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను.  9 సంవత్సరాల కాలంలో ముఖ్యంగా రాజకీయ నాయకుల ఆర్భాటాల కోసం, అవసరాలు తీర్చడం కోసం, పసి పిల్లలకు పేపర్ టోపీలు పెట్టి, జన్మభూమి టోపీలు పెట్టి, ఎండల్లో, వానల్లో మానవ హారాలు ఏర్పాటు చేసి, నిట్ట నిలువునా నడి రోడ్డులో నిలబెట్టిన ఘన కీర్తి మీదే, మాకు తెలియవండీ ఇవన్నీ.  వారినందరినీ విద్యార్థి 'బాల కార్మికులుగా మార్చిన ఘన కీర్తి మీదేనన్నా, మాకు తెలియదన్నా.

( ట్రెజరీ బెంచెస్ నుంచి 'తప్పట్లు' )
( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

బాల కార్మికుల గురించి మాట్లాడే హక్కు కాని, అర్హత కాని మీకు లేదు సర్.  నేను మనవి చేస్తున్నాను, బాల కార్మికుల గురించి కాని, ఆ వ్యవస్థ గురించి కాని చర్చించే హక్కు మాత్రం వారికి లేదు.  ఎందుకంటే, ఈనాడు పేపర్ తీసిన తరువాత  ...

( తిరిగి అంతరాయం )

మ.12.50

శ్రీ కె. అచ్చన్నాయుడుః  ఈరోజు రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థ సమూలంగా రద్దు చేయాలనే ఉద్దేశ్యంతో చర్చిస్తున్నాము. సభ్యులు దీనిని ప్రక్కదారి పట్టిస్తున్నారు.  ప్రజలలో ఒక చైతన్యం తీసుకురావడానికి చిన్నప్పటి నుండి వారిలో ఆ భావాలు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఆ రోజు పిల్లలను  జన్మభూమిలో తీసుకువస్తే, దానిలో ఏమో పని చేయించినట్లుగా చెప్పడం భావ్యం కాదు.  రెడ్డిగారు  మొదట చెప్పారు.  సమూలంగా బాల కార్మిక వ్యవస్థని నాశనం చేయాలన్నారు, ఇక్కడ చర్చిద్దామని అన్నారు. దాని గురించి మాట్లాడమనండి, వాస్తవాలను చర్చించమనండి.   ఈ రోజు 304 దాని మీద ఉంది.  దేని గురించో మాట్లాడుతున్నారు.  అందులో మీ మనుషులు ఉన్నారు, మా మనుషులు ఉన్నారు, మా ఇంట్లో పని చేస్తున్నారు, మీ ఇంట్లో పని చేస్తున్నారు.  ఇలా మాట్లాడడం  కాదు.  బాల కార్మికవ్యవస్థను సమూలంగా రద్దు చేయాలి.  దానిలో జన్మభూమి నాయకుల ఆర్భాటం అంటూ, నాయకులు వచ్చినప్పుడు పిల్లలను ఎండలో నిలబెట్టారని మాట్లాడుతూ, చర్చను పక్కదారి పట్టించడం భావ్యం కాదు.  జరిగిన విషయం మళ్లి మళ్లీ జరగకుండా ప్రభుత్వానికి తగు సలహాలు ఇస్తే బాగుంటుంది.  తప్పు దోవ పట్టించడం భావ్యం కాదు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః నేను పక్కదారి ఎప్పుడు పట్టాను అధ్యక్షా, నాది ఒకే దారి. ఆ ప్రక్క, ఈ ప్రక్క పోయేవాడిని కాదు. నేను ఒక్కదారినే పోయేవాడిని. ఒక్క విషయం గుర్తు చేస్తున్నాను. బాల కార్మిక వ్యవస్థ గురించి మాట్లాడాలంటే, వార్తా పత్రికల గురించి మాట్లాడవలసిన అవసరం ఏమి వచ్చింది. దాని కోసం మాట్లాడానుతప్ప ఇంకో విషయం కాదు. బాలల సంరక్షణకానీ, రక్షణకానీ వాటి గురించి మాట్లాడే హక్కు కేవలం కాంగ్రెస్ పార్టీ వారికి మాత్రమే ఉంది. అది వాస్తవం. బాలల దినం అంటే చాచా నెహ్రు దినోత్సవంగా ప్రకటించిన పార్టీ మాది. ఒక్కసారి నెహ్రుగారి మాటలు మనం గుర్తు చేసుకుంటే,' గులాబి రేకులలాంటి వారు పిల్లలు, వాడని పసి పూలు పిల్లలుఅని' చెప్పారు. ఈ రోజు రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఈ సామాజిక వటవృక్షపు వేళ్లను కూకటివేళ్లతో పెకలించడమే మా పార్టీ నినాదం. దీనికి మూలం కనుక్కోవాలి. దీనిని తొలగించాలంటే దీని మూలం ఏమిటో చర్చించాలి. అది పోయి, ఎక్కడి వార్త, ఎక్కడి పత్రిక, ఎక్కడి ఇండస్ట్రీ, ఇవన్నీ మాట్లాడవలసిన అవసరం లేదు. నా ఉద్ధేశ్యం ప్రకారంగా నాకు తెలిసినవరకూ ఈ బాలకార్మిక వ్యవస్థ మూడు కారణాలవల్ల పెరుగుతోంది. 1) పేదరికం , ఈ దేశంలోఉన్న దారిద్ర్యం. అది కాకుండా 2)కుటుంబ నియంత్రణ సరిగ్గా అమలు జరగకపోవడం, 3)అక్షరాస్యత సరిగ్గా లేకపోవడం . ఈ మూడు సరిఅయినప్పుడు బాలకార్మిక వ్యవస్థ ఉండనే ఉండదు. అది ఈ దేశంలో, ఈ ప్రపంచంలో ఉండనే ఉండదు. రు.20, రు.30 కోసం తమ పసి బిడ్డలను ఆ తల్లిదండ్రులు ఒప్పించి వారిని పంపిస్తున్నారు. ఈ బాల కార్మికవ్యవస్థలో అనేకం ఉన్నాయి. ముఖ్యంగా పాచి పనులు చేయడానికి, మెకానిక్ పనులకు, కాఫీ కప్పులు కడగడానికి మొదలైన పనులకు ఆ తల్లిదండ్రులు పంపిస్తున్నారు. సరయిన తిండిలేని పరిస్థితిలో తప్ప ఇటువంటి పరిస్థితి ఏ రోజు రాదు.

ఈ బాల కార్మిక వ్యవస్థ పోవాలంటే పేదరికం పోవాలి. ప్రజలలో అవగాహన రావాలి. కుటుంబనియంత్రణ సమగ్రంగా పాటించాలి. అటువంటి పరిస్థితుల్లో తప్ప బ్రిడ్జ్ స్కూల్స్‌వల్లనో, ఇంకేదో చేయడం వల్ల ఈ బాల కార్మిక వ్యవస్థ పోదు. 10 రోజులు ఒక కార్యక్రమం చేస్తూ, 10 రోజులూ టోపీలు పెట్టుకొని ఊరూరు తిప్పడం వల్ల ఈ బాల కార్మిక వ్యవస్థ పోదు. హైటెక్ విధానాలు కూడా పని చేయవు. ఈ రోజు వాస్తవానికి వస్తే, మన ప్రభుత్వం వారు ఇచ్చిన రిపోర్ట్‌లో పేరు లేదు, ఆఖరు నిమిషం వరకూ ఇందులో పేరు చెప్పడానికి వారికి ధైర్యం రాలేదు. ఎవరు, ఏమిటి, ఆ ఫ్యాక్టరీ ఎవరిదిఅని చెప్పడానికి ధైర్యం రాలేదు. ప్రభుత్వం మీద నిందలు వేశారు. సంఘీ ఇండస్ట్రీస్ విషయంలో ఒక్కసారి ఆలోచిస్తే, ఒక్క విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈఇండస్ట్రీకి నాలుగు ప్రతిష్టాత్మక అవార్డులు వచ్చాయి. గత ప్రభుత్వం బెస్ట్ వర్కర్స్ వెల్ఫేర్ యాక్టివిటి అవార్డ్ ఇవ్వడం జరిగింది. 9 సంవత్సరాలు ఈ నగరం చుట్టు ప్రక్కల ఉండే ఈ బాల కార్మిక వ్యవస్థను చూడలేని పరిస్థితిలో గత ప్రభుత్వం ఉండింది. ఆ రోజుల్లో వారు సరిగ్గా చేయలేదు. పేదల ఆకలి చూడలేదు. పేదల బాధలు చూడలేదు. బషీర్‌బాగ్‌లో ఏమి జరిగిందో అందరికి తెలిసిందే. ఆఖరికి అంగన్‌వాడీ టీచర్స్ వస్తే, ఏ విధంగా వారిని లాఠీలతో కొట్టించి , గుర్రాలతో తొక్కించారో చూడని పరిస్థితి ఉండింది. చూసి కూడా చూడలేదేమోఅనేటట్లు చేశారు.

( అంతరాయం )

ఇక సంఘీ ఇండస్ట్రీస్‌కి వచ్చిన అవార్డ్స్ గురించి చూసినట్లయితే, హైఎస్ట్ ఎక్స్‌పోర్ట్ టర్నోవర్ అవార్డ్, , బెస్ట్ఎక్స్‌పోర్ట్ అవార్డ్, బెస్ట్ ఇండస్ట్రీస్ అవార్డ్, బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ పొల్యూషన్ కంట్రోల్ అవార్డ్ వచ్చాయి. ఇది కాకుండా, సంఘీ నగర్ టౌన్‌షిప్‌లో వైద్య, విద్యా, రవాణా తదితర సౌకర్యాలు కార్మికులకే కాకుండా, అక్కడుండే పరిసర గ్రామాలకు ఈ సేవలను అందించి పూర్తి స్థాయి టౌన్‌షిప్‌ని అభివృద్ధి చేయడం జరిగింది. ఇండస్ట్రీలలో ఎవరు తప్పు చేసినా అది సంఘీ అయి ఉండవచ్చు ,ఇంకో ఇండస్ట్రీ అయి ఉండవచ్చు, హెరిటేజ్ సీ ఫుడ్స్ అయి ఉండవచ్చు, హెరిటేజ్ మిల్క్అయి ఉండవచ్చు, ఎవరు తప్పు చేసినా ఆ విషయంలో వెనుకకు పోయే అవకాశం లేదు. చట్టానికి ఎవరూ అతీతులు కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ రోజు వై.ఎస్. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో ప్రజారంజక పాలనలో ఎవరికీ అన్యాయం జరగదని సభాముఖంగా హామీ ఇస్తున్నాము. ఎవరు ఎంతటివారయినా వెనుకడుగు వేసేది లేదు. ఒక్కవిషయాన్ని ఈ సంధర్భంగా గుర్తు చేస్తున్నాను. కేవలం కక్షతోనో, కార్పణ్యాలతోనో, వారి మీద ఉండే అక్కసుతో పేపర్లో వచ్చిన సమాచారంతో కేసులు పెట్టడం కుదరదు. అరెస్ట్ చేయడం కుదరదు.

( అంతరాయం )

(శ్రీ నాగం జనార్ధనరెడ్డిగారు ఇదేమి మాట్లాడుతున్నారు, రిలవెంట్ కాదని అనసాగారు )

ఆయన తమ ప్రక్క తిరిగి మాట్లాడితే ఫరవాలేదు, నా ప్రక్కకు తిరిగి మాట్లాడితే నాకు భయంగా ఉంటుంది. అవినీతి కార్యక్రమాలు, విధానాల గురించి ఒక పత్రికలో వార్తలు వచ్చాయి. ఆ పత్రికలకు సంబంధించిన మొత్తం ఇండస్ట్రీస్ మీద కక్ష కట్టడం సబబయిన పద్ధతి కాదు. దేనికయినా విచారణకావాలి. లేబర్ ఆఫీసర్స్ ఉన్నారు. చట్టం తన పని చేసుకుంటుందితప్ప వారి మాటలతో పేపర్ స్టేట్మెంట్లతో ఎవరి చేతులూ కట్టడానికి వీలు లేదు.

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః ఇవన్నీ చెప్పడానికి ఆయన ఎవరు? బాల కార్మిక వ్యవస్థ గురించి చెప్పమనండి...

మిస్టర్ స్పీకర్ః ఎవరి అభిప్రాయాలు వారివి.

మ.1.00

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: కం. : అధ్యక్షా, నేను సిగ్నిటరీని. నా ఇష్టం వచ్చింది నేను మాట్లాడతాను. మిమ్మల్ని ఏమైనా అన్నానా? మీ మాదిరిగా నేను కూడా సంతకం పెడితినే. అది కాదన్నా, నీ మాదిరిగానే నేను కూడా సంతకం పెట్టాను. నీ మాదిరిగానే ఓట్లు వేయించుకుంటినే. నేను ఇక్కడకు వచ్చి మాట్లాడే పని లేదా? అధ్యక్షా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఏ వాగ్దానాలు అయితే చేశామో ఆ వాగ్దానాలను నెరవేర్చే ప్రభుత్వంగా ఆంధ్రరాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేరుపొందింది. రైతుల కడగండ్లను రాజశేఖరరెడ్డిగారు ఏ చేతితో అయితే తుడిచారో అటువంటి హస్తాన్ని పసిపిల్లలకు కూడా అందివ్వబోతున్నారు. చిత్తశుద్ధితో, నిబద్ధతతో పనిచేస్తాము. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపటానికి మీయొక్క సహాయసహకారాలు, సూచనలు అందించండి తప్ప ఈ మాదిరిగా ఎక్కబొడవటం, గిల్లటం, గిచ్చటం, మాట్లాడేప్పుడు ఊరికే రన్నింగ్ కామెంట్రీ చేయటం తప్పు. ఇలా చేయకండి. ఈ బురదచల్లే కార్యక్రమాలు ఆపండి. రాజశేఖరరెడ్డిగారిని ఆదర్శంగా తీసుకోండి. పేదప్రజల బాధలను తొలగించే దిశగా అందరం పయనిద్దాము. నేను చెప్పే ప్రతిదానికీ మీరు ఆవేశపడుతున్నారు, ప్రతిదానికీ మైకులు విరిచేస్తున్నారు, పేపర్లు విసిరి పారేస్తున్నారు, ఏదేదో చేస్తున్నారు. అదే రాజశేఖరరెడ్డిగారిని చూడండి. మీరు చేసే విమర్శలను చిరునవ్వుతో సద్విమర్శలుగా స్వీకరిస్తున్నారు. ఆయన్ను చూసి నేర్చుకోండని మనవిచేస్తున్నాను. మనందరం కూడా రాజశేఖరరెడ్డిగారితో చేయికలుపుదాం. ఆయన అడుగులో అడుగువేస్తూ బాలకార్మిక వ్యవస్థను ఈ ప్రపంచంలోనే లేకుండా చేద్దాం.

రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో ఎవరి మీదా కక్ష్య సాధింపు చర్యలు ఉండవు. అలా జరగదని మీకు వాగ్దానం చేస్తున్నాను. ఇందాక వారు మాట్లాడుతూ మాకు 'చుట్టాలు' అని అన్నారు. మాకు చుట్టాలు ఎవరూ లేరు. చట్టానికి చుట్టాలు ఎవరూ ఉండరు. ఎవరైనా ఒక్కటే. ఇండస్ట్రియల్ ఎస్టేట్ వారైనా ఒకటే, సామాన్యుడైనా ఒకటే, లక్షాధికారి అయినా ఒకటే, సినిమా హీరో అయినా మాకు ఒక్కటే అని మనవిచేస్తున్నాను. ఎవరికైనా సరైన న్యాయం చేయటానికి మేము కట్టుబడి ఉంటాము. రాజకీయాలకు అతీతంగా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోందని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం మీదగాని, రాజశేఖరరెడ్డిగారి నాయకత్వం మీదగాని ఎవరూ బెంగపెట్టుకోవలసిన అవసరం లేదు. ఎటువంటి వారి విషయంలోనైనా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోంది. చట్టానికి ఎవ్వరూ అతీతులు కారనేది చేసి చూపిస్తామని మనవిచేస్తున్నాను. ఈ సమస్యకు ఇది వేదిక మాత్రమే. ఇది సభ మాత్రమే. ఈ సభలో ఏదంటే అది చేయటానికి వీలులేదు. వినగానే కేసులు పెట్టటానికి వీలులేదు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం): చెక్క భజన చేస్తున్నారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: మీరు చెక్క భజన చేసిచేసి పాపం మా బాబును అక్కడ కూర్చోపెట్టారు. ఊరుకోండయ్యా, మీరేమి మాట్లాడుతున్నారు? ప్రొద్దుగూకులూ మీకు ఇదే భజనా? మీకంటే భజనపరులు ఎవ్వరూ లేరు. కాంగ్రెస్‌పార్టీ కంటే స్వతంత్ర్యంగా మాట్లాడగలిగేవారు ఏ పార్టీలోనూ లేరు. వాక్‌స్వాతంత్ర్యం మాకు ఉంది. మా అభిప్రాయాలను తెలియచేసే హక్కు మా పార్టీ మాకు ఇచ్చింది. ఇంకెవ్వరూ ఇవ్వలేదు. గమ్మున కూర్చో. మనందరం నిజాన్ని నిర్భయంగా ఒప్పుకోవాలి. ఏదైనా తప్పు ఉంటే ఆ తప్పును తొలగించటానికి మనందరం కలసి పనిచేయాలి. అటువంటివాటిల్లో చంద్రబాబునాయుడుగారు నిజంగా ముందు ఉంటారు. వారందరూ కలసి ఆయన్ను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారిని అన్యాయంగా ఎటో తీసుకెళుతున్నారు. నాకు తెలిసినంతవరకు he is a corporate politician. వారు మంచిని ఎప్పుడూ మంచే అంటారు. చెడును ఎప్పుడూ చెడని అంటారు. కాని ఈ మధ్య కాలంలో వారి మాటలు విని ఏదేదో చెబుతున్నారు.

ఈ బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలి. దీనిని ఒక పద్ధతి ప్రకారం రూపుమాపుదాం. ఈ పద్ధతిని మనం తప్పవద్దు. వ్యక్తిగత విషయాల్లోకి మనం పోవద్దని సభను కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: చాలా సీరియస్ అంశం ఈ సభ ముందుకు వచ్చింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు, ఒకరినొకరు పొగుడుకోవటం బాగానే ఉంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు మనం ఏమిచేయాలనేది చాలా సీరియస్ అంశము. మేము చిత్తశుద్ధితో చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఏ ఇండస్ట్రీ అయినా, ఎంత పెద్దవారైనా చట్టానికి అతీతులు కారని గౌరవసభ్యులుచెప్పారు. ఇచ్చిన ఆన్సర్‌లో 15-06-04వ తేదీనాడు లేట్ అవర్స్‌లో ఒక యాక్సిడెంట్ జరిగిందని చెప్పారు. ఈ యాక్సిడెంట్ లేబరర్స్‌కు జరిగిందని చెప్పారు. వారు ఏ ఇండస్ట్రీవారు? వారు చెప్పారా లేక మీరికే తెలిసిందా అనే కనక్షన్ ఎక్కడా లేదు. ఆ తరువాత 17, 18, 19, 23, 24వ తేదీలలో రైడ్స్ చేశామని, సర్‌ప్రైజ్ ఇన్‌స్పెక్షన్స్ చేశామని చెప్పారు. ఏ ఇండస్ట్రీపైన చేశారు? నిజాయితీ అనేది మాటల్లోనే కాదు, నిజాయితీ చేతల్లో కూడా ఉండాలి. తెలుగుదేశం వారికి సంబంధించినది తరువాత చెబుతాను. ఇటువంటి సంఘటనలు ఈ రాష్ట్రంలో జరుగుతున్నప్పుడు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందనే సంకేతం ఈ సభద్వారా ప్రజల్లోకి పోవాలి. అది ప్రభుత్వానికి కూడా మంచిది. వారి ఇమేజ్ కూడా పెరుగుతుంది. జరిగిన ఈ సంఘటనకు సంబంధించి ఏ ఇండస్ట్రీ అనేది ఆన్సర్‌లో వ్రాయలేదు. కాబట్టి గౌరవ మంత్రిగారుచెప్పాలి. యాజమాన్యం మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు? ఒక అమ్మాయి చనిపోయింది. 15 మంది కాళ్లూ చేతులు విరిగాయి. ఒక అమ్మాయి కన్నుపోయింది. ఒక అమ్మాయికో, అబ్బాయికో కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. మనం నవ్వుకోవటానికి, ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవటానికి ఇది సందర్భం కాదు. చిన్నపిల్లలైన వారంతా ఎవరో పత్రికల్లో వచ్చింది. దురదృష్టం కొద్దీ పేదవారి కడుపులో పుట్టటమే వారు చేసిన నేరమా? శెలవలు ఉన్నాయి కాబట్టి బడిలో ఫీజులు కట్టటానికి డబ్బు సంపాదించుకోవాలని వారు పనుల్లోకి వచ్చారు. పనిచేస్తే డబ్బు దొరుకుతుందని ఆ నెలరోజులు పనిచేశారు. కూలి సరిగా ఇవ్వలేదు. కూలి మరుసటి రోజు ఇస్తామని అన్నారు. అందుకని ఆ రోజు పనిలోకి పోయినట్లుగా పత్రికల్లో వచ్చింది. తమ చదువు కొనసాగించటానికై కూలి పని చేయవలసిన దుర్భర పరిస్థితుల్లో వారు ఉన్నారు. వారందరూ దళితుల పిల్లలు, బీదవారి పిల్లలు. చదువు కొనసాగించటానికని కూలి చేసుకోవటానికిపోతే దురదృష్టకర సంఘటన జరిగింది. దాంట్లో వారు చనిపోయారు. ఎంతోమందికి సీరియస్‌గా గాయాలయ్యాయి.

వీరు బాలకార్మికులు అవునా, కాదా? ప్రభుత్వం వారికి 14 ఏళ్లు నిండాయి, 15 ఏళ్ల మధ్యలో ఉన్నాయని చెప్పారు. గౌరవసభ్యులు ఆధారాలతో సహా ఎమ్.ఆర్.ఓ. ఇచ్చారని చెబుతున్నారు. మనకు దాపరికం ఎందుకు? ఒక ఇండస్ట్రీ చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆ ఇండస్ట్రీపైన యాక్షన్ తీసుకునే విషయంలో ప్రభుత్వం వెనక్కుపోతే ఎటువంటి సందేశం పోతుంది? దురదృష్టవశాత్తు భారతదేశంలో అత్యధిక సంఖ్యలో బాలకార్మికులు ఆంధ్రరాష్ట్రంలోనే ఉన్నారు. మన రాష్ట్రంలో 16,61,000 మంది

బాలకార్మికులు ఉన్నారు. బీహార్‌ను చాలా వెనుకబడిన రాష్ట్రమని అంటాము. అటువంటి బీహార్‌లో 9,42,000 మంది బాలకార్మికులు మాత్రమే ఉన్నారు. వెస్ట్ బెంగాల్‌లో 7,00,000, ఉత్తరప్రదేశ్‌లో 14,00,000 మంది బాలకార్మికులు ఉన్నారు. Highest number of Child Labour మన రాష్ట్రంలోనే ఉన్నారు. అటువంటి ఒక దురదృష్టకర వ్యవస్థ ఈ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్నప్పుడు, పిల్లలు తమ చదువును కొనసాగించటానికి ఈ వ్యవస్థను ఆశ్రయించినప్పుడు వారిని ఆదుకోవటానికి మనం ఏమి చేస్తున్నాము? అటువంటి వ్యవస్థను నిర్మూలించటానికి మనం ఏమి చేయాలనేదాంట్లో గవర్నమెంట్ సీరియస్‌గా ఉంటే ఆన్సర్ ఇట్లా దాటవేతతో ఉండేది కాదని మనవిచేస్తున్నాను. అది ఏ ఇండస్ట్రీ అనేది చెప్పండి. వారిపై ఎటువంటి యాక్షన్ తీసుకున్నారో చెప్పండి. ఒకవైపు లేబర్ లాస్ వయొలేషన్ జరగలేదని చెబుతూ రెండవ వైపున ఫ్యాక్టరీస్ యాక్ట్‌క్రింద కొన్ని కేసులు పెట్టామని చెబుతున్నారు.

మ. 1.10

వయలెన్స్ జరగకపోతే కేసులు ఎందుకు పెట్టారు? తర్వాత వారి పరిశీలనలో వాళ్లు మాకు ఇచ్చిన ఈ నోట్‌లో బాల కార్మికులు ఉన్నారని సర్టిఫికేషన్ చేయలేదు. అయితే చైల్డ్ లేబర్ యాక్ట్ కింద కేసులు పెట్టామన్నారు. ఎలా పెట్టారు? తెలిసుంటే, ఉంటే ఉన్నారని చెప్పండి. లేకపోతే లేరని ధైర్యంగా చెప్పాలి. మరి లేకపోతే చైల్డ్ లేబర్ యాక్ట్ ఎందుకు పెట్టారు? మున్సిఫ్ మేజిస్ట్రేట్ చెబితే తప్ప బాల కార్మికులు అని తెలియదా? అధికారులు ఏమి చేస్తున్నారు? అంటే ఒక పెద్ద వ్యక్తి ఉంటే, ఆ వ్యక్తికి సంబంధించిన ఇండస్ట్రీ అయితే వదలి వేయవచ్చునా? ఎవరితో నిమిత్తం లేకుండా కఠినంగా వ్యవహరించవలసిన సందర్భం ఇది. ఆ సంకేతాన్ని ప్రభుత్వం సమాజానికి అందించాలి.

ఇది కొత్త ప్రభుత్వం . ఈ ప్రభుత్వం నిష్కర్షగా వ్యవహరిస్తుంది అనేటటువంటి మంచి పేరు తెచ్చుకోవాలి. ఈ విధంగా డోలాయమానంగా, దాటవేతగా కాకుండా కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నాను. ఇప్పుడు ఈ వ్యవస్థ ఎందుకు ఉంది? ఇది ఒక్కటే బాలకార్మికులకు సంబంధించిన ఇన్సిడెంట్ కాదు. పత్రికలలో ఇటువంటి అనేక విషయాలు వచ్చాయి. నాగర్ కర్నూల్ నియోజక వర్గంలో ఒక బాల కార్మికుని హత్య చేశారు. కర్నూలు జిల్లా , పత్తికొండలో ఒక బాల కార్మికుడు చేలో పనికి పోయి ప్రత్తి చేనులో క్రిమి సంహారక మందులను కొడుతూ, ఆ మందు ప్రభావానికి లోనై చనిపోయాడు. ఈ విధంగా రకరకాలుగా పత్రికలలో వార్తలు వస్తున్నాయి. గ్రామాలలో ఈ బాల కార్మిక వ్యవస్థ ప్రబలమైంది. సుప్రీం కోర్టు దీని నిర్మూలనకు సంబంధించి స్పష్టంగా చెప్పింది. అందులో భూ సంస్కరణలు అమలు చేయడం గురించి చెప్పింది. తల్లితండ్రులు ఎవరైతే తమ పిల్లలను పనికి పంపవలసిన దుస్థితిలో ఉన్నారో, ఎన్ని కుటుంబాలు ఆ విధంగా ఉన్నాయో గమనించి, ఆ కుటుంబ యజమానులకు ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించాలని చెప్పింది. ఆ పిల్లల కోసం పాఠశాలలను తెరవ వలసిందిగా తెలిపింది.

చైల్డ్ లేబర్ ఇరాడికేషన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండే కాకుండా నేడు యొనెస్కో నుండి కూడా గ్రాంట్స్ మనకు వస్తున్నాయి. ప్రభుత్వం దానిని పెద్ద ప్రాజెక్టుగా తీసుకుని సీరియస్‌గా ఏ విధంగా చేస్తే బాగుంటుందన్న ఆలోచన చేయాలి. దానివలన బాల కార్మి క వ్యవస్థ ను మొత్తం రాష్ట్రంలో నిర్మూలించేందుకు గాను ఒక ప్లాన్ తయారు చేసి, అవసరమైన విధంగా ఇన్‌స్పెక్ట్ చేయించాల్సి ఉంది. లొసుగులుంటే కఠినంగా వ్యవహరించాలి. బాల కార్మికులను ఆదుకునేలా ఒక మంచి సంకేతాన్ని ఈ ప్రభుత్వం ఇవ్వాలి.

ఇకపోతే దురదృష్టం ఏమిటంటే, జనార్ధన రెడ్డి గారు చాలా సేపు మాట్లాడేరు, కానీ పరిస్థితికి ఎక్కడ పునాది వచ్చింది? ఎవరి ప్రభుత్వంలో ఇంత దుర్మార్గం జరిగిందంటే – ఏ ఇండస్ట్రియలిస్టు, షాప్పు కూడా సంవత్సరానికి ఒకసారే లేబర్ ఇన్స్పెక్షన్ చేయాలని, ముందు చేయడానికి వీలు లేదని చట్టం చేసి, లేబరు అధికారులను పని చేయనీయకుండా చేసింది. ఈ దుర్మార్గం ఎవరి ప్రభుత్వంలో జరిగింది? ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది. గతంలో ఈ సభలో ఈ విషయమై చర్చ జరిగింది. అప్పుడు నేనున్నాను. ఇద్దరు పెళ్లికాని అమ్మాయిలు మహబూబునగరులోని స్పిన్నింగ్ మిల్లులో పని చేస్తున్నవారు అత్యాచారానికి గురై హత్యకు గురయ్యారు. దానిని గురించి మేమంతా గొంతు చించుకు అరిచాము. యజమానికి రక్షణగా ప్రభుత్వం నిలబడి, కనీసం విచారణ లేకుండా మమ్మల్ని సస్పెండు చేసి, బయటకు పంపించారు తప్ప కనీసం విచారణ కూడా చేయించలేదు. అదే మహబూబు నగరు స్పిన్నింగ్ ఇండస్ట్రీ, సంఘీ ఇండస్ట్రీలు గురించి చెబుతున్నారో, సంఘీకి సంబంధించిన స్పిన్నింగ్ ఇండస్ట్రీ ఎక్కడైతే ఉందో, మహబూబు నగరు సూర్యజ్యోతి, సూర్యలక్ష్మి ... జనార్ధన రెడ్డి గారికి మనవి చేస్తున్నాను. ఒకసారి మీ జిల్లాకు పోయి, చూడండి. వాళ్లందరికీ మీరు పెద్ద కాపులు. ప్రభుత్వం అక్కడి వాళ్లను కాపాడుతూ వచ్చింది. ఏ డిస్ప్యూట్ అక్కడ వచ్చినా, పోలీసులను ఉపయోగించి ఆ ట్రేడ్ యూనియన్‌ను కర్కశంగా కట్ చేశారు తప్ప, పూర్తి యజమాని రక్షణకు ప్రభుత్వం ఉంది తప్ప, వేరేగా ఆ రోజులలో వ్యవహరించలేదు. ప్రభుత్వం ఎప్పుడైతే యజమానులను ప్రోత్సహిస్తూ వచ్చారో అప్పుడు ఈ దుస్తితి వచ్చింది. దీనిని కొనసాగించడం మూలంగా ఈ రోజు సంఘీ ఇండస్ట్రీ పరిస్థితి ఈ విధంగా కనబడుతోంది. నేను రుజువులు లేకుండా ఆధారాలు లేకుండా మాట్లాడటం లేదు. ఈ సభలో రికార్డులు ఉన్నాయి.

దయచేసి, మనవి చేసేది, రాజకీయం చేయకుండా సంఘీ ఇండస్ట్రీలో జరిగిందంటే స్పష్టంగా రండి. దాని యజమాని ఎవరు? అతని మీద కేసు పెట్టండి. బాల కార్మికులు ఉంటే కేసులు పెట్టాలి. ఈరోజు లోకల్ ఎమ్మెల్యే చాలా ఆవేదన చెందుతున్నారు. వారికి రెండు నిమిషాలు టైమిస్తే వారి ఆవేదన చెబుతారు. దయచేసి నేను బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించడం కోసం ప్రభుత్వం కఠినంగా వ్యవహరించవలసి ఉందనే సందేశం ప్రజలకు పోయేలా ఈ సభలో తీర్మానం చేయాలని మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI G.VINOD: Respected Speaker Sir, I have gone through the points given by Janardhana Reddy Garu. The first and foremost point I would like to share in the august House is that the child labour is certainly a very serious issue. చైల్డ్ లేబర్ అనేది సోషల్ ఈవిల్. దీనిని దూరం చేయాలంటే, ప్రతి ఆర్గనైజేషను నుంచి we need support. ఇది చాలా కాలం నుంచి వస్తున్నది. ఈ జరిగిన యాక్సిడెంటు ద్వారా ఈ హౌసుకి తెలిసింది. 15-6-2004 రాత్రి 11.30 గంటలకు యాక్సిడెంటు జరిగింది. ఎవరూ దీనిని గురించి పట్టించుకోలేదన్న మాట జనార్ధనరెడ్డి గారు అన్నారు. It is not coming today. ఎందుకంటే, 16వ తేదీన ఉదయాన్నే ఎమ్మార్వో గారు అక్కడకు వెళ్లి చెక్ చేశారు. ఆ రోజు నేను ఊళ్లోలేను. స్టాఫ్‌ను తీసుకుని, 17వ తేదీన అప్పటికే హాస్పిటల్సులో ఉన్న వారిని చెక్ చేశాము. అందరితో కలిశాము. ఈ సంఘటన తర్వాత వారికి ట్రీట్‌మెంటు ఇచ్చారు. వారిలో ఒక వ్యక్తి చనిపోయారు. 16 మంది ఇంజ్యూర్డు. కామినేని హాస్పిటల్‌లో ఒక అబ్బాయి శివకుమార్‌ని పర్సనల్‌గా నేను కలిశాను. అతని తలకు గాయం అయింది. అతనిని నేను మందలించాను. కామినేని హాస్పిటల్‌లో కూడా వాళ్లందరికీ మెడిసిన్సు ప్రొవైడ్ చేయడం జరిగింది. He is today out of danger. తక్కిన వాళ్లను అంకిత హాస్పిటల్‌లో చెక్ చేసిన తర్వాత ప్రత్యేకంగా కొంతమందిని 'నిమ్సు'కు తీసుకువెళ్లారు. కొంతమందికి సీరియస్ ఇంజ్యూరీస్ అయ్యాయి. అంటే సంఘటన జరిగిన తర్వాత వారికి ఇచ్చిన ట్రీట్‌మెంటు అంకిత హాస్పిటల్‌లో బాగానే ఉంది. నేనక్కడకు వెళ్లే సరికి కొంతమంది డిస్‌ఛార్జి అయ్యారు. అప్పటికే కొంతమంది మారిపోయారు. పెద్దలు మా ముఖ్యమంత్రి వెంటనే దీనిని గురించి చర్చ చేయాలని చెప్పారు. ఈ కంపెనీ గురించి మేము రిపోర్టు ఇచ్చాము. ఆ పేరు ఎందుకు ఇవ్వలేదంటే యాక్సిడెంటు అయినపుడు ఈ కంపెనీ అని తెలియదు. అక్కడ ఐ.డి. కార్డులు చూసిన తర్వాత సంఘీ ఇండస్ట్రీస్ అని, ఆ బండి వాళ్లదని తెలిసింది. వెంటనే మా ఆఫీసర్లు వెళ్లి, కంప్లీట్‌గా ఇన్స్‌పెక్ట్ చేశారు. తర్వాత వారికి తెలిసింది ఏమిటంటే, చైల్డ్ లేబరు ఎవరూ లేరని. There was no child below 14 years. All children were above 14 years.

This was established on the inspection. వాళ్లు వెళ్లి ఇన్స్పెక్ట్ చేశాక తెలిసింది. వెంటనే మినిమం వేజ్ గురించి ఇబ్బంది అయినపుడు షో కాజ్ నోటీసు ఇచ్చి, అప్పుడు మేనేజ్మెంటు మీద వాళ్లు మొత్తం they said that you are not implementing minimum wage. అది ఇచ్చిన తర్వాత వారు దానికి రిప్లయి ఇవ్వకుండా ఉంటే, we have done proceedings under the law. యాక్షను తీసుకున్నాము. ఆ షో కాజ్ నోటీసు రిప్లయి సరిగా ఇవ్వనందుకు we have commenced proceedings against them. మేనేజ్మెంటుకి ఇచ్చాము.

శ్రీమతి పి. అరుణ(గజపతి నగరం) : అధ్యక్షా, ఇండస్ట్రీ పేరు సరిగా చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : చెబుతున్నారు. వారు రిప్లయి ఇచ్చేక మీరు అడగండి.

శ్రీ జి. వినోద్ : చెబుతానమ్మా. అది సంఘీ కంపెనీ. మేము షోకాజ్ నోటీసు ఇచ్చాము. దానికి రిప్లయ్ ఇవ్వనందుకు మేము ఆల్రెడీ ప్రొసీడింగ్సు మొదలు పెట్టాము. ఈ ప్రభుత్వం ఏ వ్యక్తినీ డిఫెండ్ చేయడం లేదు. According to law what action has to be taken, it will be taken. Under Article 24 of Prohibition of Child Labour, no child will be working under 14 years. It has been established in this Company. Any child who is aged between 14-15 has been considered adolescent and anybody above 16 is considered as adolescent worker. Child labour has not been established in Sanghi Industries.
మ.1.20

ప్రత్యేకంగా నేను చెబున్నాను. ఈ ప్రభుత్వం చైల్డు లేబర్ని ఎప్పుడు ఎంకరేజ్ చేయదు. నేను రికార్డ్సు అన్ని కూడాచూశాను. దాదాపు 16 లక్షల మంది చైల్డు లేబర్ ఉండే మాట వాస్తవం, అది తగ్గి 5 లక్షల వరకు వచ్చింది. చైల్డు లేబర్ ఎందుకు ఉంది అంటే బికాజ్ ఆఫ్ అనెంప్లాయిమెంటు, ఈ అనెంప్లాయిమెంటు ఎందుకంటే ప్రత్యేకంగా ఏ గ్రామానికి పోయినా కూడా అసలు ఏ ప్రభుత్వానికి అయినా కాని at the minute is not in a position to increase the employment. అది కానందుకు ఈ చైల్డు లేబరు అవుతుంది. మేము ఇన్వెస్టిగేషన్ డీప్గా చేయిస్తున్నాము to reduce and to totally close the child labour. We are not encouraging the child labour. ఈసభకు తెలియచేస్తున్నాను. సంఘి కంపెనీ వాళ్లకు మేము ఇచ్చిన షోకాజ్ లా ప్రొసీడింగ్స్కి పరంగా మేము యాక్షన్ తీసుకోవాలి, అవి సక్రమంగా నడస్తున్నాయి. We are waiting for the Report. ఈవెన్ మెడికల్ రిపోర్టుకి వెయిట్ చేస్తున్నాము. పెద్దలు రాజశేఖరురెడ్డిగారు మెడికల్ రిపోర్టు కూడా తెప్పించమన్నారు. చైల్డు లేబర్ బిలో 14 సంవత్సరాలు లేరని మేము నిరూపించుకుంటాము. ప్రభుత్వం ఎవరిని లా ప్రకారం సపోర్టు చేయడం లేదు.

(అంతరాయం)

Ultimately I would like to submit one point. నేను ప్రభుత్వం గురించి చెబుతున్నాను. మీరే ప్రత్యేకంగా సంఘి గురించి అడిగారు. I would like to submit that మేము చైల్డు లేబర్ని ఎంకరేజి చేయమని and also, we are not supporting any industry. We are not in favour of child labour under any circumstances. మేము అధికారంలోకి వచ్చి 47 రోజులైనది. మాకు ఇనఫర్మేషన్ రాగానే మేము యాక్షన్ తీసుకున్నాము. మేము చైల్డు లేబర్ని రిమూవ్ చేయడానికి. We will certainly prove it. We are certainly willing to take up this responsibility. We are bound to handle this issue of Child Labour. We are not at all going to support this in any forum. We want all the children below the age of 14 to go to school and we will encourage them to seek education.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Minister Garu, do not get distracted. You address the Chair.

SRI G.VINOD: What I am sharing is that we are not encouraging the child labour. We want to wipe out the child labour. It is a very bad practice. We are having an Integrated Action Plan. ప్రత్యేకంగా ప్లాన్ ఈ హౌస్‌లో సబ్‌మిట్ చేసే బాధ్యత తీసుకుంటాము. జనార్దనరెడ్డిగారు 4 పాయింట్సు మీద ఏమి యాక్షన్ తీసుకున్నారని అడిగారు. There are 3,000 labourers in the Sanghi Industry. చైల్డు లేబర్ లేదు, నేను మళ్లీ అంటున్నాను, చైల్డు లేబర్ లేదు, ఇన్‌వెస్టిగేషన్ చేశామని and that there is no child labour below the age of 14. ఒక వేళ ఎవరైనా ఉన్నా law will take its own course of prosecution. ప్రాసిక్యూషన్ ప్రొసిడింగ్సు ఉన్నాయి, మళ్లీ ఇన్‌వెస్టిగేషన్ చేయిస్తున్నాము. According to law, we will take appropriate action.

(అంతరాయం)

జనార్దనరెడ్డిగారు ప్రత్యేకంగా సంఘి గురించి చెప్పమన్నందుకే ఇది టోటల్‌గా ఎంక్వైరీ చేయిస్తాము. We are not defending anybody. It is connected with Sanghi Industries. అన్నీ కేసులు బుక్ చేశాము. We are not shileding anybody. నా దగ్గర అన్ని ఉన్నాయి. ఇప్పుడు లా ప్రకారంగా మేము యాక్షన్ తీసుకోవాలి Government is taking appropriate action. వాళ్ల కోర్టు ప్రొసీడింగ్స్ ఉన్నాయి. వాళ్లు అండర్ 14 సంవత్సరాలు వుంటే చట్ట ప్రకారం మేము యాక్షన్ తీసుకుంటాము. Show cause notice has been issued and also proceedings under law are on the way. As per law, whatever we have to do, we have already done. ఇప్పుడు చేసిన ఇన్‌వెస్టిగేషన్ ప్రకారంగా బిలో 14 సంవత్సరాలు ఎవరు లేరని చెప్పాను.

డా.ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, కొంతమంది స్కూలు పిల్లలు ఉన్నారని ఇప్పుడే గఫూర్‌గారు చెప్పారు. ఒక అబ్బాయి పూర జగన్ సన్ ఆఫ్ శ్రీరాములు, bonafide and conduct certificate issued by the school, date of brith, 10-5-1992 14 సంవత్సరాలు నిండినాయా, మల్లేష్ సన్ ఆఫ్ ఇస్తారి date of birth, 12-8-1990, ఎన్.బాషా సన్ ఆఫ్ మల్లేష్ 12-4-1990, ఎం .సురేష్ సన్ ఆఫ్ బీరప్ప 28-6-1990, ఆర్ల లింగయ్య సన్ ఆఫ్ నరసింహ , 10-6-1993, కస్తూరి జ్యోతి 30-3-1989, కె. లింగయ్య సన్ ఆఫ్ సాయలు 10-8-1988, మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు వారి మీద చర్య తీసుకోలేదు. అందరు ధైర్యం ఇచ్చిన తరువాత సంఘి ఇండస్ట్రీ అని చెప్పినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని టోటల్‌గా షీల్డు చేయకపోతే మంత్రిగారు ఎందుకు తప్పుడు సమాచారం ఈ సభ ముందు ఉంచుతారు. ప్రభుత్వం ఏఏ సెక్షను క్రింద కేసులు పెట్టారని నేను అడిగాను. 18 సంవత్సరాల వరకు ఎవరు కూడా రాత్రి 7 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు పనిచేయడానికి వీలులేదు. కార్మికులను పనికి తీసుకువెళుతున్నప్పుడు జరిగింది. మంత్రిగారు దానికి ఏమి సమాధానం చెబుతారు? ఈ నాడు కాటన్ మిల్లులో కాని జ్యూట్ మిల్లులో కాని బాల కార్మికులు తీసుకోడానికి వీలులేదు. దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? మహబూబ్‌నగర్ జిల్లాలో వుంటే బరాబర్ తీసుకోండి, Nobody is preventing. నాకు ఏమి సంబంధం లేదు, దాంట్లో మీరు ఎందుకు లాగుతారు. మీరు రిజిస్టర్ ఏమైనా మెయిన్‌టైన్ చేస్తున్నారా? రిజిస్టర్‌ల్లో ఏమైనా వుందా? వాళ్లు అడిగాను. కాంట్రాక్టు లేబర్ లెసన్సు ఆ ఫ్యాక్టరీకి వుందా అని అడిగాను. 4,5 పాయింట్సుకు సమధానం చెప్పమంటే ఒక్క దానికి సమాధానం చెప్పలేదు. ఏ కేసులు పెడుతున్నారో చెప్పలేదు. 28 మంది బాల కార్మికులు ఉన్నారని ఎంఆర్ఒ సర్టిఫికెట్ ఇచ్చారు. అధికారులు ఏమో బాల కార్మికులు లేరని అంటారు. లేకుండా కూడా చర్య తీసుకుంటామని అంటారా? ఈ విధంగా సభను పూర్తి తప్పుదోవ పట్టించడం .............

మ.1.30

డా. ఎన్. జనార్దనరెడ్డి: కం. : ఈనాడు నాకు ఎంత బాధవేస్తోందంటే ఒకవైపు ఆ అమ్మాయి చనిపోయి దశ దిన కర్మలు జరుగుతుంటే ఇక్కడ వారందరూ విందు ఆరగిస్తున్నారు. 500 రకాల పిండివంటకాలతో విందు ఆరగించారు. మీరు ఏవిధంగా వారిపై చర్య తీసుకుంటారు? ఏవిధంగా బాలకార్మికులను రక్షిస్తారు? ఏవిధంగా న్యాయంచేస్తారు? ముఖ్యమంత్రిగారు లేరనే కారణంతో నిన్న 304 జరగలేదు.

మిష్టర్ స్పీకర్: కంప్లీట్ చేయండి.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, వివేకానందరెడ్డిగారు చెప్పారు. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి హోదాలో అక్కడకు వెళ్లినప్పుడు కొంతమంది బాలకార్మికులు వచ్చి తమను అక్కడ వినియోగించుకుంటున్నారని వారు చెప్పినప్పుడు యాజమాన్యంపై ఫైన్ వేసిన విషయం వారికి తెలియదా? 16 లక్షలమంది బాల కార్మికులు ఉన్నారని గఫూర్‌గారు చెప్పారు. ఆ సంఖ్య 5 లక్షలకు తగ్గిపోయిందని మంత్రిగారు చెబుతున్నారు. అంటే 9 సంవత్సరాల తెలుగుదేశం హయాంలో బాలకార్మిక వ్యవస్థ ఏవిధంగా నిర్మూలించబడిందో అర్థంచేసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. నరసింహ: అధ్యక్షా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలంలోని 5 గ్రామాలనుండి సంఘీ మిల్స్‌కు ఈ బాలకార్మికులు పని కోసం వెళుతుంటే రాత్రి 10.30 గంటలకు ఆ వ్యాన్ బోల్తాపడి కలమ్మ అనే అమ్మాయి చనిపోవటం జరిగింది. పల్లె శివకుమార్ అనే అతను ఇప్పటికీ కామినేని హాస్పటల్‌లో బెడ్ మీదనుండి లేవలేని పరిస్థితిలో ఉన్నాడు. 15 మందికి కాళ్లూచేతులు విరిగిపోయి ఇప్పటికీ లేవలేని పరిస్థితిలో ఉన్నారు. ఒకమ్మాయికి కిడ్నీలు రెండూ ఫెయిల్ అయి ఇప్పటికీ లేవలేని పరిస్థితిలో ఉన్నది. ఒక అబ్బాయికి కన్నుపోయింది. వారుంటున్న ప్రాంతంలో కరువు వచ్చినందువల్ల. అక్కడ ఉన్నవన్నీ దళిత కుటుంబాలు. తల్లిదండ్రులకు పిల్లలను చదివించే ఆర్థికభారం తగ్గించాలని భావించిన వారి పిల్లలు అక్కడ పనులకు పోవటం జరిగింది. చనిపోయిన కలమ్మ కుటుంబానికి, హాస్పటల్‌లో ఉన్న పల్లె శివకుమార్‌కు, కాళ్లూ చేతులు విరిగిపోయిన మిగిలిన 15 మందికీ తక్షణమే ప్రభుత్వంద్వారాగాని, సంఘీ మిల్స్‌వారిద్వారాగాని నష్టపరిహారం ఇప్పించాలని సభాముఖంగా మంత్రిగారిని కోరుతున్నాను. ఆ ప్రాంతంలో బండ్లమూరు విలేజ్ ఉంది. దాంట్లో మేము సర్వే నిర్వహించాము. బాలకార్మికులు సుమారు 150 మంది ఉన్నట్లు తెలిసింది. అందువలన ఈ ప్రాంతంలో ఖచ్చితంగా హాస్టల్ ఏర్పాటుచేయాలి. ఛైల్డ్ లేబర్ కొరకు ఆ ప్రాంతంలో హాస్టల్ ఏర్పాటుచేయాలి. గత ప్రభుత్వం బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిస్తామని, ప్రత్యేక చట్టం తీసుకువస్తామని చెప్పటం జరిగింది. అయితే ఆచరణలో అమలుచేయలేదు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఖచ్చితంగా హాస్టల్ నెలకొల్పి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రయత్నించాలని మనవిచేస్తున్నాను. ఇప్పటికీ హోటళ్లలో, మెకానికల్ షెడ్స్‌లో బాలకార్మికులు విపరీతంగా ఉన్నారు. బాలకార్మికులుగా మారటానికి ఆర్థిక ఇబ్బందులే ప్రధాన కారణం. ఈ ఆర్థిక ఇబ్బందులు దళితులకే ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వారు ప్రధానంగా బాలకార్మికులుగా మారుతున్నారు. చనిపోయిన కలమ్మ కుటుంబానికిగాని, తీవ్రంగా దెబ్బలు తగిలిన పల్లె శివకుమార్‌కుగాని, మిగిలినవారందరికీ ఎక్స్‌గ్రేషియా ఎప్పటిలోగా ఇస్తారు? ఎప్పుడు ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తారో తెలియచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

## 2004-2005వ సంవత్సరానికిగాను ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . XXXV(35) – ఇంధనం**
**అభ్యర్థన నెం . XXXIII (33) – భారీ మరియు మధ్యతరహా నీటి పారుదల**
**అభ్యర్థన నెం . XI(11) – రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు**
**అభ్యర్థన నెం . XXXIV(34) – చిన్నతరహా నీటి పారుదల (ప్రతిపాదించబడినవి)**

SRI K. ROSAIAH:(ON BEHALF OF Dr.Y.S. RAJASEKHARA REDDY) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2305,33,15,000/- under Demand No. XXXV (35) - Energy."

SRI K. ROSAIAH: (ON BEHALF OF SRI PONNALA LAKSHMAIAH) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5471,32,31,000/- under Demand No. XXXIII (33) - Major and Medium Irrigation."

SRI N. RAGHUVEERA REDDY:(ON BEHALF OF SRI J. RAMA MOHAN RAO) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1471,16,85,000/- under Demand No. XI (11) - Roads, Buildings and Ports."

SRI A. CHANDRASEKHAR: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.561,64,16,000 under Demand No.XXXIV (34) - Minor Irrigation"

MR. SPEAKER : Demands moved. Cut Motions Nos. 65 to 334 have deemed to have been moved.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో బాలకార్మిక వ్యవస్థ మరియు జూన్ 16వ తేదీన సంఘీ స్పిన్నింగ్ పరిశ్రమల వాహనానికి జరిగిన ప్రమాదం గురించి

(కొనసాగింపు)

శ్రీ జి. వినోద్: సర్, గౌరవనీయులైన సభ్యులు జనార్ధనరెడ్డిగారు కొన్ని సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఆ సర్టిఫికెట్స్‌పై ఎంక్వైరీ చేసి We will give an answer. యాక్సిడెంట్ అయిన తరువాత ఎమ్.ఆర్.ఓ.గారు, పోలీస్ అఫిషియల్స్ అందరూ వెళ్లి ఎంక్వైరీ చేశారు. To identify what exactly happened, ఏజ్ గురించి ఐడెంటిఫై చేయటానికి మెడికల్ డాక్టర్ ఎవైలబిలిటీలో లేరు. ఇప్పటివరకు దానిని మేము ఎగ్జామిన్ చేస్తున్నాము. The matter is being investigated. Merely because he has produced the copies of certificates does it mean that I have to accept them? This is under investigation. It is getting checked up.

(Interruptions)

Do not you allow me to explain? My submission is that ever since this incident happened we are taking necessary steps. We are not defending child labour. I have been telling from day one that the Congress Party has been totally dedicated to abolish child labour and not to encourage it as far as any industry is concerned. The Congress Government in the year 1986 did pass the bill in the Parliament for abolition of child labour. We have never been in support of child labour. At any point of time we never encouraged child labour. Since this incident has happened we have been taking all possible steps. We are putting agencies. ఛైల్డ్ లేబర్ ఎక్కడా ఉండవద్దు. మా డిపార్ట్‌మెంట్ అఫిషియల్స్ అందరూ ప్రతి ఏరియాల్ ఇన్‌స్పెక్షన్ చేస్తున్నారు. పోయిన ప్రభుత్వంలో మా ఇన్‌స్పెక్టర్‌కు ఛాన్స్ ఉండేది కాదు. I have never come across in the history of Andhra Pradesh where G.O is issued where five agencies have to go on one particular day in one year. It is totally surprising. ఇండస్ట్రీస్ నడిపించే వారు ఉన్నారు. చాలామంది ఉన్నారు. మేము ఇండస్ట్రీస్ నడిపాము. మా ఇండస్ట్రీలో కూడా చాలామంది వచ్చి ఇన్‌స్పెక్ట్ చేశారు. I have never come across any Government passing a resolution that five agencies have to do one inspection in one year. How is it possible for any official to

go to any company to find out చైల్డ్ లేబర్ ఉందా, లేదా? that too without advance information? The last inspection was done on 10th February, 2004 and today is what? 7th July. My submission is the Government is totally committed to abolish child labour or in fact, not at all encourage child labour. We are not defending anybody. What happened to register maintenance? What happened to the department? What happened in the company? What exactly has happened?

Sir, this incident has happened. Our Officers are investigating. We have launched proceedings against them. We have issued show-cause notice. We have filed proceedings in the Court of law. When all the procedural matters are going on we are not interfering. We are not trying to say you do this and you do that. It is only to ensure that the child labour is totally abolished. We are working in that direction. We are committed to it. We are not defending anybody. We are only going by the law. The law will take its own course. Whatever the questions and answers which Reddy garu has given I will certainly get them examined. As far as compensation is concerned we are actively examining it. We see how quickly we can try to settle this issue. This is my submission.
GYG/NSK
మ. 1.40

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా,హౌస్ ఆర్డర్‌లో లేదు. ఎలా మాట్లాడమంటారు? ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఎందుకంటే చైల్డ్ లేబర్ అనేది ప్రపంచవ్యాప్తంగా చాలా చర్చ జరుగుతున్న విషయం . ఐక్యరాజ్య సమితి కూడా దీనిని ఒక అజెండాగా చేసుకోవడం జరిగింది. మొత్తం ప్రపంచంలోనే దీనికి అత్యంత ప్రాముఖ్యత వుంది. ఐ ఎల్ ఓ కూడా దీనిపై కాన్‌సంట్రేట్ చేస్తున్నది. ఏవిధంగా చూసినా ఇది చాలా ప్రాముఖ్యమైన అంశం . అయితే దీనిని ఇక్కడ కొంతమంది పక్కదారి పట్టించాలని చూస్తున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా , వాళ్లేమో గంటలు గంటలు మాట్లాడితే మేము వింటున్నాము. నేను మాట్లాడడానికి లేస్తే ఒక నిమిషం కూడా కాకముందే అన్నీ గుర్తుకు వస్తాయి.

అధ్యక్షా, ఈ ఇస్యూలో మంత్రి గారు చాలా స్పష్టంగా ఒక్క విషయాన్ని ఒప్పుకున్నారు. 65 మంది రాత్రి 11 గంటలప్పుడు సంఘీ ఇండస్ట్రీస్‌లో పని చేయడానికిట్రావెల్ చేస్తున్నారన్న విషయాన్ని ఒప్పుకోవడం జరిగింది. ఆ 65 మంది ట్రావెల్ చేస్తున్నప్పుడు యాక్సిడెంట్ జరిగిన సందర్భంలో 55 మందికి దెబ్బలు తగిలాయి. అందులో ఒకరు చనిపోయారు. ఒకరు కోమాలోకి వెళ్లిపోయారు. అందులో 17 మందికిచాలా సీరియస్‌గా ఫ్రాక్చర్స్ అయ్యాయని ట్రీట్‌మెంటు కూడా ఇచ్చారని ఒప్పుకున్నారు. ఆ 55 మందిలో ఎవరెవరున్నారో ఆ పేర్లు మీ దగ్గరున్నాయా అని నేను అడుగుతున్నాను. ఆ పేర్లు మీ దగ్గర లేనే లేవు. మీ దగ్గర ఆ పేర్లు లేకపోతే నేను ఆ పేర్లు సర్క్యులేట్ చేస్తాను. అధ్యక్షా,ఆ 55 మందిలో చాల స్పష్టంగా పద్నాలుగేళ్ల లోపు పిల్లలు 28 మంది వున్నారు. దానికి సంబంధించిన డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా మీకు ఇచ్చాము. వారి ఏజ్‌కు సంబంధించి స్కూల్ సర్టిఫికెట్స్ కూడా ఇచ్చాము. అందులో 18 ఏళ్ల లోపు పిల్లలు 21 మంది వున్నారు. ఆ విధంగా మొత్తం 55 మందిలో 18 ఏళ్లలోపు పిల్లలు 49 మంది వున్నారు.18 ఏళ్ల లోపు పిల్లలు చైల్డ్ లేబర్ కిందికి రార ని, అ విధంగా చట్టం లేదని అంటున్నారు. డెఫినిషన్ ప్రకారం వారిని అడాలసెంట్ కింద పరిగణించాలని గవర్నడ్ రూల్స్ వున్నాయి. ఇవి వున్నప్పటికీ, ఇంత ఇన్‌ఫర్మేషన్ నేను స్పష్టంగా ఇచ్చినప్పటికీ బాధ్యత గల ఒక మంత్రి దగ్గర తగిన సమాచారం లేకపోవడం, అసలు అక్కడ చైల్డ్ లేబరే లేదని మాట్లాడడం చూస్తుంటే మీ వాదనను ఏవిధంగా సమర్థించుకోవాలని చూస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. first of all మీరు మా ప్రశ్నలకు సరిగా సమాధానాలు చెప్పలేకపోతున్నారు. 65 మంది యాక్సిడెంట్‌కు గురయ్యారని, 19 మందిని అంకిత హాస్పిటల్‌లో చేర్చారని, ఇంకా కొంతమంది ఆసుపత్రిలోనే వున్నారని అన్నారు. అదేవిధంగా మీరు డెఫినిషన్స్ గురించి మాట్లాడారు. కొన్ని చట్టాల ప్రకారం మేము ఇన్‌ఫర్మేషన్ అడిగామన్నారు. ఇప్పుడే మాట్లాడుతూ మేము అడిగిన ఇన్‌ఫర్మేషన్‌కువాళ్లు ఏమాత్రం బాధ్యత లేకుండా రిప్లై ఇచ్చారని అన్నారు. మళ్లీ పర్‌స్యూ చేస్తున్నామని, యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నారు. అధ్యక్షా, ప్రపంచం మొత్తం వాచ్ చేస్తున్నది. రంగారెడ్డి జిల్లాలో పల్లెబాటకు వెళ్లినప్పుడు ముఖ్యమంత్రి గారు అదేసంఘీ ఇండస్ట్రీస్‌లో అప్పుడు డిన్నర్

తీసుకొని ఆ ఇండస్ట్రీని ఇన్‌స్పెక్ట్ చేసిన మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. 65 మందికి యాక్సిడెంట్ అయితే 55 మందికి దెబ్బలు తగలగా అందులో 49 మంది 18 ఏళ్లలోపు పిల్లలు వున్న మాటా వాస్తవం కాదా? మేము అక్కడికి వెళ్లి ఎంక్వయిరీ చేసినప్పుడు ఆ ఇండస్ట్రీలో మొత్తం 80 శాతం మంది చిన్న పిల్లలే పని చేస్తున్నారని అక్కడి వారు చాలా స్పష్టంగా చెప్పారు. it is on record. మీ ప్రభుత్వం ఇందులో ఎస్కేప్ కాలేదు. పిల్లలు చనిపోయి వాళ్ల పెద్ద కర్మ చేసుకుంటుంటే రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన గిరీష్ సంఘీ గారు సంఘీ ఇండస్ట్రీస్ తరపున డిన్నర్ ఇస్తే మీ ఎమ్మెల్యేలందరూ(ఇన్‌క్లూడింగ్ సీ ఎమ్) కలిసి అక్కడికి వెళ్లారంటే ఇందులో మీ సిన్సియారిటీ ఏవిధంగా వుంటుందో అర్ధమౌతుంది. ఈ ఇస్యూలో మీకు చిత్తశుద్ధి లేదు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మీరు అంటున్నారే కాని చట్టం తన పని తాను చేసుకొనిపోకుండా మీరు అడ్డుపడుతున్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతే ఈ పరిస్థితి రాదు. ఈ సంఘటన జరిగి ఇంత మంది చిన్న పిల్లలు గాయాలపాలైనప్పుడు కనీసం మీరు పరామర్శించడానికి కూడా పోలేదంటే అది దేశానికి రాంగ్ సంకేతం వెళ్లదా అని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు వారిచ్చిన డిన్నర్‌లో షేర్ చేసుకున్నారంటే అంతకంటే తప్పుడు సంకేతం ఇంకేం వుంటుందని నేను అడుగుతున్నాను.ఈ చైల్డ్ లేబర్‌కు సంబంధించి రాజ్యాంగంలో చాలా క్లియర్‌గా వుంది. అదేవిధంగా సుప్రీంకోర్టు జడ్జిమెంట్లు కూడా స్పష్టంగా వున్నాయి. చైల్ట్ లేబర్ యాక్ట్, 1986 అనేది చాలా క్లియర్‌గా వుంది. ఇదంతా చూస్తు వుంటే మీకు చట్టాలంటే ఏమాత్రం పట్టలేదు. ఈ సంఘటన 14వ తేదీన జరిగితే మీరు అక్కడికి 17వ తేదీన వెళ్లారంటే ఈ లోపల మొత్తం అన్ని రికార్డ్స్ మార్చివేయడానికి అవకాశం కల్పించారు. జరిగిన సంఘటనల గురించి మా దగ్గర ఉన్న డాక్యుమెంటరీ ఎవిడెన్స్ అన్నీ ఇచ్చాము. మేము ఇచ్చిన వాటికి సరైన సమాధానం చెప్పకుండా అక్కడ చైల్డ్ లేబరే లేదని ఒకసారి, యాక్షన్ తీసుకుంటామని ఒకసారి మాట్లాడితే ఎవరు ఏ విధంగాను అప్రిషీయేట్ చెయ్యరు. కేవలం ఈ విషయాన్ని డైల్యూట్ చేయడమే తప్ప ఇది మరొకటి కాదు. భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున చైల్డ్ లేబరున్న సంఘటన మొట్టమొదటి సారిగా బయటకి వచ్చింది. ఇదిఒక పెద్ద సమస్య. ఇది నేషనల్ ఇశ్యూ. మీ పార్టీ తరపున దీనిని సమర్థిస్తే మీరు భారీ మూలం చెల్లించవలసి వస్తుంది. ఇది మంచిది కాదు. మేము చాలా స్పష్టంగా అడిగాము. ముఖ్యంగా ఈ సంఘీ ఇండస్ట్రీస యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేసి తక్షణమే తగిన చర్య తీసుకున్నప్పుడే రైట్ సిగ్నల్స్ బయటకి పోతాయని మనవి చేస్తున్నాను. మిమ్మల్ని చూస్తే ఏ మాత్రం ఈ సమస్య పై స్పందించే పరిస్థితి కనిపించడం లేదు. వారిచ్చిన డిన్నర్‌కి వెళ్లారంటే వాస్తవాలు ఏ విధంగా బయటకి వస్తాయో ఏ విధంగా న్యాయం జరుగుతుందో తెలుస్తూనే ఉంది. ఈ సంఘటనలో చనిపోయిన వారికి రెండు లక్షల చొప్పున సీరియస్ ఇంజూరీస్ జరిగిన వారికి యాభై వేల చొప్పున లైట్ ఇంజూరీస్ జరిగిన వారికి 25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా చైల్డ్ లేబర్ యాక్టును అతిక్రమించినందుకు 20 వేల రూపాయల ఫైన్ వేయవలసిన అవసరం ఉంది.అదే మాదిరిగా ఆ ఇండస్ట్రీస్‌లో మినిమమ్ వేజెస్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. మేము అధికారంలో ఉన్నప్పుడు చైల్డ్ లేబరును అరికట్టేందుకు ఎన్నో రెసిడెన్షియల్ స్కూల్స్, బ్రిడ్జి స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. 16 లక్షల మంది ఉన్న చైల్డ్ లేబరును 5 లక్షలకు త గ్గించామని వారే ఒప్పుకున్నారు. ఈ విధంగా చైల్డ్ లేబరును అరికట్టడానికి మేమే స్వయంగా ఫైన్ వేసిన సంధర్భాలున్నాయని గుర్తుచేస్తున్నాను. ఈ ఇశ్యూని డైల్యూట్ చేయకుండా ఫర్మ్ యాక్షన్ తీసుకోండి. చిన్న పిల్లలను క్షోభ పెడితే మీకు మంచి జరగదు. దయచేసి ఆలోచించుకొని తప్పకుండా దీనిపైన థరో ప్రోబ్ జరిగేలా చర్యలు తీసుకొని వారిని ప్రాసిక్యూట్ చేయాలని కోరుతూ మేము చేసిన 5 డిమాండ్లకు కన్సీడ్ కమ్మని కోరుతున్నాను. మిమ్మల్ని చూస్తే ఏ మాత్రం నమ్మకం కలగడం లేదు. ఎందుకంటే మీ సభ్యులు వివేకానంద రెడ్డి గారు మాట్లాడుతూ ఈ ఇశ్యూ పై మాట్లాడిన మాటలు వింటుంటే చాలా బాధ కలుగుతుంది. ప్రజలు వాచ్ చేస్తున్నారు. ప్రజలే నిర్ణయిస్తారు, నేను చాలా బాధతో చెబుతున్నాను. మీ సిన్సియారిటీని నిరూపించుకోండి. మేముఈ చైల్డ్ లేబర్‌గురించి వాలంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా టేకప్ చేసి పర్‌శ్యూ చేస్తున్నాము. నిన్న కూడా ఒక లెటర్ పింపించాము. కర్నూలులో చైల్డ్ లేబర్‌తో పత్తి చేనులో పనులు చేయిస్తున్నారని వారితో పెస్టిసైడ్స్ కూడా వారితో వేయిస్తున్నారని అందువల్ల ఇద్దరు చనిపోయారని తెలిసింది.

మ.1.50

ఇది మొన్న జరిగింది. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటే తప్ప ఇది సాధ్యం కాదు. మా అనుమా నాలు మాకున్నాయి, ఎందుకంటే సంఘీ ఇండస్ట్రీస్ యజమాని మీ ఎంపి. దీంట్లో అనుమానం లేదు, అది వాస్తవం . ఆ ఎంపి మీద ఏమి యాక్షన్ తీసుకుంటారో చెప్పాలి. అలాగే ఒక పేపర్ పెట్టుకుని మాపైన ఆర్టికిల్స్ వ్రాస్తున్నారు, రేపు వ్రాస్తారు, ఎల్లుండి కూడా వ్రాస్తారు, మాకేమీ భయం లేదు. ఎంపి ని, పేపర్‌ను పెట్టుకుని మీరు ఏమి కావాలంటే అది చేయండి గాని చట్టాన్ని ఉల్లంఘించకండి, చట్టాన్ని కాపాడండి, న్యాయం చేయండి. బాల కార్మిక వ్యవస్థ మీద మీకు ఏమాత్రం సిన్సియారిటీ వుంటే జరిగి నటువంటి సంఘటనకు సంబంధించి చర్యలు తీసుకుని మీ నిజాయితీని నిరూపించుకోమని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సమస్య తీవ్రతను తగ్గించేందుకుగాని, డైల్యూట్ చేయడానికో గాని ప్రయత్నం జరుగుతోందనే అనుమానం ఎవరికైనా వుంటే అది కేవలం అపోహ మాత్రమే . దయచేసి అలా భావించకండని కోరుతున్నాను. ఇందులో రెండు విషయాలున్నాయి. రాష్ట్రంలో ఛైల్డ్ లేబర్ ఐదు లక్షలు వుందా, పదహారు లక్షలుందా, పదకొండు లక్షలుందా అది వేరే విషయం . కొంతమంది వున్నారు, వాళ్ల సంఖ్యను క్రమక్రమంగా తగ్గించి ఛైల్డ్ లేబర్ లేకుండా ఒక మంచి వాతావరణం కల్పించడానికి ప్రయత్నం చేయాలి . 9 సంవత్సరాలు మీరు ప్రభుత్వంలో వుండి ఆ దిశలో ప్రయత్నం చేశారు, కొంత తగ్గించారు, చాలా సంతోషం . మిగిలిన వారి గురించి – కనీసం మమ్ములను ఒక రెండు నెలల తర్వాత అడిగి మీరు ఏమీ చేయలేదు, మేమే చేశా మని మాట్లాడితే ఫర్వాలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, you must come to our rescue. అధ్యక్షా, చంద్రబాబు గారు లెగుస్తూనే హౌస్ ఆర్డర్‌లో లేదు, ఏమి మాట్లాడ తా నని అంటారు, వారే చెప్పాలి, ఇది ఆర్డరా, ఇది పద్ధతా? మేము ఛైల్డ్ లేబర్ సంఖ్యను క్రమక్రమంగా తగ్గించి ఒక మంచి వాతావ రణం తీసుకరావడానికి ప్రయత్నం చేస్తాం, ఆ కమిట్‌మెంట్ ఈ ప్రభుత్వానికి వుంది. అది ఒక విషయం . రెండవ దేమంటే, ఒక ఇన్సిడెంట్ జరిగి దాంట్లో కొంతమంది ప్రమాదబారిన పడడం, వారిలో ఒకరు మరణించడం, కొంతమందికి తీవ్రమైన గాయాలు కావడం జరిగింది. అయితే గౌరవనీయులైన చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ మీ ఎంపి సంఘీ, మీ ఎంపి సంఘీ అని పదే పదే అన్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కొంచెం కంట్రోల్ చేసుకోకపోతే చాలా పేర్లు చెప్పవలసి వుంటుంది. ఇక్కడే గిరాగిరా తిరిగి బొంగరం పడ్డట్లు పడిపోతారు, ఏమి మాట్లాడుతున్నారు? (తీవ్ర స్వరంతో).

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

సంఘీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌లో వాళ్ల బ్రదర్స్‌కున్న ఇండస్ట్రీస్, పార్టనర్‌షిప్ గురించి నాకేమీ తెలియదు. ఎందుకంటే వారితో నాకు భాగస్వామ్యం లేదు, వారితో నాకు పరిచయాలు లేవు, పార్టీ ఫండ్‌కు గాని దేనికైనా కూడా వారి వద్దకు వెళ్లలేదు. కనుక వారితో నాకు సంబంధం ఏమీ లేదు. గిరీష్‌సంఘీ గారు ............

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, కేశవ్‌గారు ఏదో సెలవిస్తున్నట్లుంది.

శ్రీ పి. కేశవ్ ః  అధ్యక్షా, నేనెప్పుడూ కూడా వారిని ఇంటరప్ట్ చేయలేదు.  వెనక మాట్లాడుతున్న సభ్యులకు ఒక్కటే చెప్పాను, రోశయ్యగారు మన వైపు నుంచి  కామెంట్స్ వస్తాయేమోనిని వెయిట్ చేస్తున్నారు, దయచేసి మనం కొంచెం సైలెంట్‌గా వుందామన్నాను.  వారు నాకు సంఘీ తెలియదంటే, వారిద్దరినీ నేను రెండు, మూడు వేదికల మీద, ఒకే మీటింగులో కలుసుకున్నట్లు  నాకు గుర్తు వచ్చింది .  కాకపోతే ఎవిడెన్స్ లేదని గట్టిగా చెప్పలేదు. అది గుర్తుకు వచ్చిందనే  విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య ః  అధ్యక్షా, కేశవ్‌గారు బాగా చదవరి . యువకులు, ఉత్సాహవంతులు, పరిజ్ఞానం గలవారు.  నేను సంఘీగారి  దగ్గరకు వెళ్లడం గాని, ఆయనకు  ఏమి భాగస్వామ్యం  ఉందో  తెలియదని అన్నాను గాని  అసలు గిరీష్ సంఘీ గారు ఎవరో తెలియదని అన్నానా?  అధ్యక్షా, ఒకసారి రికార్డు తీయించండి.  చంద్రబాబు గారు నాకు తెలియదా?  చంద్రబాబు నాకు తెలియదంటే అంత కంటె అయోమయమైనది మరొకటి లేదు.  నేనే కాదు, చిన్న పిల్లలు కూడా ఎరిగుంటారు చంద్రబాబు గారిని.  కాబట్టి చంద్రబాబు ఎవరో తెలియదంటే ఎలా?  విషయమేమంటే, ఆ ఇండస్ట్రీస్‌కు  సంబంధించి  జరిగిన యాక్సిడెంట్  వాస్తవంగా అది ఇండస్ట్రీస్ బయట జరిగినటువంటి యాక్సిడెంట్, ఇది ఒకటి.  ఇండస్ట్రీస్‌లో జరగలేదు కాబట్టి ............

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి ః  ఆ వ్యాను ఎవరిది?

MR. SPEAKER :  Janardhan Reddy garu, don't interrupt like this,  let the Minister give his reply.

శ్రీ కె. రోశయ్య ః  అధ్యక్షా,  ఇక ఏమి వైద్యం చేయించుకోవాలో అర్థం కావడం లేదు.  నాకు కనబడుతున్నదేమంటే, వారు మాట్లాడినంత సేపు మాట్లాడి తిరిగి జవాబు వినడానికి తయారుగా లేరు.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః  మంత్రిగారు సమాధానం చెబుతారు.  మీరెందుకు చెబుతున్నారు?

శ్రీ కె. రోశయ్యః  ఇది జాయింట్ రెస్పాన్సిబిలిటీ, మీకు తెలియదేమో.  మీరు తొమ్మిదేళ్ల మంత్రివర్గంలో వుండి  బిజినెస్ రూల్స్ తెలుసుకోలేని పరిస్థితిలో వుంటే  ఇక ఆ భగవంతుడే  మిమ్ములను  రక్షించాలి, ఎవ్వరూ రక్షించలేరు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

పాపం చంద్రబాబు గారు ఏదో కోచింగ్ ఇస్తున్నారు గాని జనార్ధన్ రెడ్డిగారు అందుకోలేకపోతున్నారు.  సంఘీ ఇండస్ట్రీస్‌లో పని చేస్తున్న వాళ్ల బయటకు  వెళుతున్నపుడు జరిగిన ఇన్సిడెంట్ ఇది, ఈ అఫెన్సెస్ – they are not cognizable.

( ఈ సందర్భంగా డా. ఎన్. జనార్ధన్ రెడ్డి లేచి  మైకు లేకుండా మాట్లాడుతూ తనకు క్లారిఫికేషన్ కావాలని,  సంఘీ ఇండస్ట్రీస్‌కు వస్తున్నపుడు యాక్సిడెంట్  జరిగితే బయటకు వెళుతున్నపుడు జరిగిందని మంత్రిగారు వక్రీకరించి చెబుతున్నారన్నారు. )

MR. SPEAKER : Janardhan Reddy garu, let him complete. Please take your seat.  It is very bad attitude of yours. You cannot get up every minute. Let him complete, if there is any doubt, again I will come back to you.  Second to Second క్లారిఫికేషన్స్ అంటే ఎలా?

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, రామకృష్ణుడి గార్కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. చేయిబట్టి కూర్చోబెట్టేంతవరకు కూడా జనార్ధన్ రెడ్డిగారు ప్రయత్నం చేస్తున్నారు. సంఘీ ఇండస్ట్రీస్ యజమానిని అరెస్ట్ చేయండని అంటున్నారు. గిరీష్ సంఘీ భాగస్వామ్యం ఉన్నటువంటి ఇండస్ట్రీస్ తాలూకు గాని, మరొకటి మరొకటి గాని ఇవన్నీ కూడా ఎగ్జామిన్ చేయాలి. చట్టాల క్రింద వీరందరి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇష్యూ మేజిస్ట్రేట్ కోర్టులో వుంది, అనేక చట్టాల క్రింద కేసులు బుక్ చేశారు. అవన్నీ కూడా విచారణలో వున్నాయి . మీరు ఇచ్చిన సమాచారాన్ని పునఃపరిశీలన చేసి 14 ఏళ్ల లోపు ఎవరున్నారో తప్ప నిసరిగా ఎగ్జామిన్ చేస్తాం . ఎవ్వరినీ ప్రొటెక్ట్ చేయాలనే ఆలోచన లేదు, దయచేసి అర్థం చేసుకోండి. మరొక మాట ఏమంటే, గిరీష్ సంఘీ గారు కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఎంపికైతే, ఆయనను కాంగ్రెస్ పార్టీ షీల్డ్ చేస్తోందని, మీకు మీకు పరిచయా లున్నాయి కాబట్టి ఫ్యాక్ట్స్ ను హుష్ చేస్తున్నారని ఆరోపణల చేయడం న్యాయం కాదు. అధ్యక్షా, గతంలో నిజాంబాద్ జిల్లాలో రామకృష్ణగౌడ్ అనే వ్యక్తి రూ. 500 నోట్లను ప్రింట్ చేయడం మొదలు పెట్టాడు . అప్పటికి ఈదేశంలో చాలా హైయస్ట్ డెనా మినేషన్ వున్న నోట్ అది. అయితే ఆయన చంద్రబాబు నాయుడు గారితో కలిసి తీసుకున్న ఫోటో వుంది . ఆ విషయం పత్రిక లలో కూడా వచ్చింది. అంత మాత్రాన దాన్ని చంద్రబాబు గార్కి అంటగట్టడమా? రామకృష్ణగౌడ్, చంద్రబాబు నాయుడు గారు ఇద్దరు కలిసి నోట్లు ప్రింట్ చేశారని ఎవరైనా అంటారండీ? ఇదేమైనా ధర్మమా? మేము అలాంటి ఆరోపణలు చేయడం లేదే? చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వుంటే వారిని కలుసుకోవడానికి చాలా మంది వస్తుంటారు, అలా కలిసి వుంటారని అనుకున్నాం గాని ఫోటో వుంది కాబట్టి లింక్ చేసి ఫోటోలో వున్న ఆయన, ఈయన కలిసి నోట్లు ప్రింట్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అనలేదే **!**

**మ.2.00**

అధ్యక్షా, చట్టం తన పని తాను చేస్తుందంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఈ పట్టణంలో ఒక సంచలనాత్మకమైన సంఘటన జరిగితే, దానికి సంబంధించి వారిని పలకరించినంత మాత్రాన ఏమైనా అంటే ఎలా? ఎవరు వెళ్లి మాట్లాడరు? మీరు వారిని పలకరించినప్పుడు మేము ఏమైనా అన్నామా? చట్టం తన పని తను చేస్తుంది. మాట్లాడితే అంట కడతామా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఫ్రంట్ బెంచిలో కూర్చుని అలా మాట్లాడడం బాగాలేదు.

శ్రీ కె.రోశయ్యః గిరీష్ సంఘీ వారి ఫ్యామిలీ తరపున సాయంత్రం పూట పది మందిని భోజనానికి పిలిచారు. అనేక రంగాలకు చెందిన వారిని పిలిచారు. సినిమా రంగం నుండి, సాంస్కృతిక రంగం నుండి వచ్చారు. అధికారులు వచ్చారు. మేము కూడా వెళ్లి వచ్చాము. అన్ని పార్టీలు వచ్చాయి.

( ఈ సందర్భంలో తెలుగు దేశం సభ్యులు మేము వెళ్లలేదు అని అన్నారు)

మీ పార్టీ అని నేను చెప్పలేదు. మీది ఒక నేషనల్ పార్టీ అయితే కదా నేను చెప్పడానికి? భోజనానికి పిలిస్తే వెళ్లి రావడం నేరమా? మేమందరం తోడు దొంగలమా? రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నామా? మీరు ఎంత మంది ఇళ్లకు ఎన్నిసార్లు భోజనానికి వెళ్లి వచ్చారు? వారందరిని రక్షిస్తున్నారా? జనార్థన్ రెడ్డిగారు, యనమల రామకృష్ణుడుగారు కూడా నాకు స్నేహితులే. మీరు పిలిస్తే నేను రాకపోతే కదా . భోజనానికి దీనికి సంబంధం ఏమిటి? నన్ను కంప్లీట్ చేయనివ్వండి.

(జనార్ధన్ రెడ్డిగారిని ఉద్దేశించి నువ్వు పిలవ్వు మేము రాములే.)

నన్ను కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీయనమల రామకృష్ణుడు(తుని): రోశయ్యగారిలాంటి వారిని భరించవచ్చు. కాని సంఘీగారు లాంటి వారిని భరించలేము.

శ్రీ కె.రోశయ్య: తుమ్మల నాగేశ్వరరావుగారి అమ్మాయి వివాహానికి పిలిచారు. మీరు కూడా వచ్చారు. నేనూ వెళ్లాను. తప్పా? పార్టీలకు అతీతంగా పెండ్లిళ్లలో కలుస్తూ ఉంటాము. భోజనానికి వెళ్లినంత మాత్రాన అంటకట్టే ప్రయత్నం చేయకండి. సమస్యను సమస్యగా చూద్దాము. రెండు భాగాలుగా చూద్దాము. చట్ట ప్రకారంగా కేసులున్నాయి. ఎవరిని వదిలి పెట్టము. తప్పకుండా పరిహారం చెల్లించాలి. నేరం రద్దు అయినట్టా? షీల్డ్ చేయడానికి ప్రయత్నించడం లేదు. సమస్యను పక్కదారి పట్టించి ఎక్కడికెక్కడికో వెళుతున్నాము. ఆర్డినెన్సు ఉంది. దానిని రీప్లేస్ చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటికే 2.10 గంటలైంది. ఒక ఐదు నిమిషాలలో ఆర్డినెన్సును రీప్లేస్ చేస్తాను. మీరు జారీ చేసిన ఆర్డినెన్సు మీ పట్ల ఉన్న గౌరవంతో ల్యాప్స్ కాకుండా ఉండాలని ఆదుర్దా పడుతున్నాను.

శ్రీ ఎన్.నర్సింహయ్య: స్థానిక శాసనసభ్యులు నర్సింహ గారు కొన్ని పేర్లు స్పెసిఫిక్‌గా చెప్పారు. అంగవైకల్యం గురించి అనేక విషయాలు చెప్పారు. అనవసరమైన విషయాలలో ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. నష్టపరిహారం అన్నారు. అది ఇమ్మీడియట్‌గా చేతికి వచ్చేది కాదు. It takes much time. దయచేసి ప్రభుత్వం అనేక రకాలుగా ఆదుకోవడానికి వీలుంది. దళితులు, పిల్లలు , అంగవైకల్యం చెందిన వారున్నారు. వారికి ఎక్స్ గ్రేషియా ఇస్తారా? మా వైపు నుండి గఫూర్‌గారు చాలా విషయాలు చెప్పారు. న్యాయ విచారణ వేశారు. కార్మిక చట్టాలను అన్నింటిని ఉక్కు పాదం పెట్టి అణచి వేశారు. కార్మిక చట్టాలను రద్దు చేసే దుర్మార్గమైన పరిస్థితి ఉంది. దీని మీద న్యాయ విచారణ వేయాలి. ఎక్స్‌గ్రేషియా ఇప్పించండి. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఏ రకమైన పద్దతి ఉన్నా ఆషామాషీగా వినోదం కోసం చర్చ జరపము. అంటే ప్రజలు చూస్తున్నారు. ప్రజలంతా ఆలకిస్తున్నారు. చూస్తున్నారు. వారంతా అనేక రకాలుగా ఆలోచిస్తారు. ప్రభుత్వం స్పష్టమైన పద్దతులలో బాధితులకు నష్ట పరిహారం అందించాలి. లేకపోతే వారు మూవ్ అయ్యే పరిస్థితిలో లేరు. ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. సంఘీ కార్యక్రమం పద్ధతిలో చాలామంది ఉండవచ్చు. అటువంటి వారు చాలామంది ఉండవచ్చు. మొగుడు కొట్టినందుకు కాదు, సవతి నవ్వినందుకు అనే సామెత ఉంది. సంఘీగారికి సంబంధించినంత వరకు అనేక రకాల డాక్యుమెంట్సు తీసుకోవాలి. అన్ని విషయాలను పరిగణనలోనికి తీసుకోవాలి. ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

MR.SPEAKER: Leader of the Opposition. I called the Leader of the Opposition. వారు మాట్లాడుతానని అన్నారు. వారిని పిలిచాను. మీరు కూర్చోండి.

శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డి: నేను చేసిన నేరమేమిటి? బాలకార్మిక చట్టం గురించి మాట్లాడనివ్వరా?

మిస్టర్ స్పీకర్: వారు జవాబు చెప్పారు. I have calleld Leader of the Opposition.

DR. N.JANARDHAN REDDY: Please let me express my opinion.

మిస్టర్ స్పీకర్: మీరు ఈ విధంగా ఇంటరప్ట్ చేయవద్దు. నా పేరు పిలిచారు, నేను ఇంటరప్ట్ చేస్తాను అంటే మంచి పద్ధతి కాదు. అపోజిషన్ లీడర్‌ను పిలిచాను. వారి తరఫున మాట్లాడుతానంటే ఎలా?

శ్రీ ఎన్.జనార్థన్ రెడ్డి: నేను అడిగిన దానికి సమాధానం ఇచ్చారా? నేను మాట్లాడాలి. ఏమి చేశాను?

MR.SPEAKER: It is not proper. When I called the Leader of the Opposition--నేను మాట్లాడుతాను అంటే ఎలా? ఏమి చేశారు? ఏమి చేయలేదని కాదు. ప్రతి సారి నిలబడ్డాను ఇవ్వాలంటే ఎలా? If the Government has not responded, you have other options. But I cannot instruct the Government to implement whatever you are demanding. రెస్పాండ్ అయ్యారా, లేదా అనేది కాదు. When I called the Leader of the Opposition it is not proper for you to speak. It is not right behaviour. You have made your demand twice. Government responded. I called the Leader of the Opposition to speak.

మ.2.10

( అంతరాయం )

MR. SPEAKER : I called Leader of the Opposition. I am sorry. it became a very bad habit with you. మీరు ప్రతిసారి ఎవరో నా పేరు పిలిచారు, దానికి సమాధానంగా నేను మాట్లాడతామంటే ఎలా? మిగతావారు మాట్లాడవద్దా? నరేంద్ర కుమార్ గారు క్లారిఫికేషన్స్ అన్నీ అయిపోయాయి. Please resume your seat.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు గవర్నమెంట్ మాట్లాడుతూ చాలా లైటర్‌వైన్ లో మాట్లాడింది. రామకృష్ణ గౌడ్‌కి, ఇక్కడ దీనికి కంపేర్ చేశారు. నేను సామెతలకు పోలేదు ఎందుకంటే బాగుండదని. ఎప్పుడో, ఎవరో వస్తే, ౖట ౖ ఇజిజ్ఫీజ ఞేఝీజీట్టుటగా వారితో ఫోటోలు తీసుకున్న దానికి ఆయన ఇప్పుడు ఎక్కడ వున్నారు, ఏ పార్టీలో వున్నారు, వారితో ఏ విధంగా అలియన్స్ పెట్టుకున్నారు? అవన్నీ వారికే వదలిపెడుతున్నాను. నేను మాట్లాడలేదు. అవన్నీ మాట్లాడితే మనకు హుందాతనంగా వుండదు. కాని ఇప్పుడు ......

SRI G. VIJAYA RAMA RAO :Sir, Sri Ramakrishna Goud is not in TRS. He is continuing in TDP only. In fact, he never joined TRS. He is still continuing in TDP.

( అంతరాయం )

MR. SPEAKER: రామలింగారెడ్డి గారు మీరు కూర్చోండి. This is not proper. Kindly resume your seat and allow the Leader of the Opposition to continue his speech.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : ఏదైతే ఇలాంటి విషయాలలో ఒక పార్టీ ఎం.పి.గా వుండి వారి ఇండస్ట్రీలో జరిగిన దానికి కంపేర్ చేస్తే ప్రజలు వాచ్ చేస్తున్నారు. అంత చులకనగా, మరీ అంత ఇదిగా కంపేర్ చేయడం, అదే విధంగా మంత్రులు సమాచారం లేకుండా మాట్లాడడం ఏమీ బాగాలేదు. 30 మంది వెళ్లవలసిన వెహికల్‌లో 65 మంది వున్నారని మేము చాలా స్పష్టంగా చెప్పాము. దానిపైన సంఘీ వెహికల్ పేరు వుంది. 65 మంది తిరిగి వచ్చేటప్పుడు కాదు. 11.30 గంటలకు ఫ్యాక్టరీకి పనిచేయడానికి వెళుతున్నారని మీ మంత్రిగారే ఒప్పుకున్నారు. అప్పుడు మేము పేర్లు గవర్నమెంట్‌కి చాలా స్పష్టంగా ఇచ్చాము. మీరు దాచిపెట్టారు. మేము ఇచ్చిన 55 మందిలో 25 మంది 14 సంవత్సరాలలోపు వున్నవారు వున్నారు. అదే విధంగా 15,18 సంవత్సరాలలోపు వారు 21 మంది వున్నారు. 55 మందికి యాక్సిడెంట్ అయిన తరువాత 55 మందిలో 49 మంది 18 సంవత్సరాలు, 15 సంవత్సరాల లోపు వున్నవారు వున్నారు. అంటే ఇది సీరియస్ ఇష్యూ కాదా అని మిమ్ములను అడుగుతున్నాను.

ఇంకొక విషయం చెప్పారు. మీరు గవర్నమెంట్‌లో వున్నారు. మీరు గవర్నమెంట్‌లో వున్నప్పుడు ఏదైనా ఒక క్రైం గాని, ఒక సంఘటన గాని జరిగిన తరువాత మీరు భోజనాలకు వెళితే మీ క్రింది ఆఫీసర్లకు ఎలాంటి సిగ్నల్స్ ఇస్తున్నారని అడుగుతున్నాను. ఎందుకంటే ఈ రోజు మేము అపోజిషన్‌లో వున్నాము కనుక మేము ఇన్‌ఫ్లూయన్స్ చేసే పరిస్థితిలో వుండము. గవర్నమెంట్‌లో వున్న మంత్రులు, ముఖ్యమంత్రి కలసి ఈ ఎంక్వయిరీ జరిగేటప్పుడు భోజనాలు ఆరగించి వస్తే కనీసం మీకు చనిపోయిన వారిని పరామర్శించే టైం లేదు. 17 మందికి ఫ్రాక్చర్స్ అయితే పరామర్శించే వాళ్లు లేరు. మీరు మాత్రం పెద్దలు కాబట్టి డిన్నర్‌లు ఇచ్చుకుంటూ, డిన్నర్లు ఆరగించడానికి మీకు టైం వుంది. దీనికి మాత్రం టైం లేదు. దీనిని బట్టి అర్థమయినదేమంటే ప్రభుత్వం చాలా స్పష్టంగా ఈ సమాచారాన్ని దాచి వేయడానికి, ఎవరైతే ఇది కమిట్ అయినారో వారిని కాపాడడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు. అందుకని మేము స్పెసిఫిక్‌గా కొన్ని డిమాండ్స్ పెట్టాము. డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఇచ్చాము. ప్రైమాఫేసీ వుంది. మేము అడిగేదేమిటంటే ఇమ్మీడియట్‌గా, మేము ఇచ్చిన ఆధారాలుగా ఏవైతే విట్‌నెస్‌లుగా ఇచ్చామో వాటిని ఆధారంగా చేసుకొని అక్కడి మేనేజ్‌మెంట్‌ను ప్రాసిక్యూట్ చేయాలి. ఇదే వేరే వాళ్లు అయితే ప్రాసిక్యూట్ చేసేవారు. అదే మాదిరిగా టోటల్‌గా అన్ని విషయాలలో వాస్తవాలు బయటకు రావాలి. జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. దాని గురించి ఇంతకు మునుపే నోముల నర్సింహయ్య గారు చెప్పారు. ఈ విషయంలో ఇంత కాలయాపన ఎందుకని అడుగుతున్నాను. చనిపోయిన వారికి రెండు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేసియో ఇవ్వండి. సీరియస్‌గా ఇన్‌జ్యూర్ అయినవారికి 50 వేలు ఇవ్వండి. లైట్ ఇన్‌జ్యూరీ అయితే 25 వేలు ఇచ్చి వారిని ఆ విధంగా కాపాడండి. మినిమం వేజెస్ చట్టం వుంది. అదే మాదిరిగా చట్టాలు వున్నాయి. మా ఆవేదన అంతా కూడా చట్టాలు పనిచేసుకుంటూ పోతే ఫరవాలేదు కాని మీకు కావాలన్నప్పుడు పనిచేస్తాయని అంటారు. మీకు అవసరం లేకపోతే చట్టాలకు అడ్డం పడే పరిస్థితి వస్తుంది. అందుకని చట్టాలకు అడ్డం పడవద్దండీ. మీరు దయచేసి కావాలని ఉపన్యాసాలు చెప్పవద్దని అడుగుతున్నాము. 25 వేల రూపాయల ఫైన్ వుందని సుప్రీం కోర్టు జడ్జిమెంట్స్ వున్నాయి. రాజ్యాంగంలో వుంది. దీనికి యాక్ట్ వుంది. ఈ చట్టం ప్రకారం మినిమం వేజెస్ కలెక్ట్ చేయడం, 25 వేలు ఫైన్ వేయడం ఇవి చేయండి. ఒక రెసిడెన్షియల్ స్కూల్ పెట్టండి. పేద పిల్లలు, షెడ్యూల్డ్ కులాలు, తరగతులకు చెందిన పిల్లలు వున్నారు. వారికి ఒక రెసిడెన్షియల్ స్కూల్ పెట్టి వారిని చదివించండి. ఇంకా పేదరికం వున్నదని కొంతమంది మాట్లాడారు. పేదరికం వున్న ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి, ఆవిధంగా పిల్లలను స్కూలుకు తీసుకువచ్చి వారికి చదువు చెప్పించమని కోరుతున్నాను. ఈ విధంగా మినిమం వేజెస్ కూడా అక్కడ ఇవ్వడం లేదు. మినిమం వేజెస్‌కు హామీ ఇవ్వండి. మేము ఆపిల్లల దగ్గరకు వెళ్లినప్పుడు వారు చెప్పినదేమిటంటే వారు 30 రోజులు పనిచేస్తే పూర్తి జీతమిస్తున్నారు. ఒక్క రోజు నిలిచిపోతే నాలుగు రోజుల ఫైన్ వేస్తున్నారు. ఆ విధంగా కూడా డబ్బులు వసూలు చేసే పరిస్థితి వుంది. ఇవన్నీ కూడా మేము చెప్పడం కాదు, ఆ పిల్లలే చెబుతున్నారు. అధ్యక్షా, ఇవన్నీ చూసిన తరువాత మీకు ఏ మాత్రం సిన్సియారిటీ వున్నా, చిత్తశుద్ధి వున్నా వాదోపవాదాలు కాదు ఇక్కడ కావలసింది. అధికారంలోకి వచ్చి 47 రోజులు అయింది, 50 రోజులు అయిందని మీరు చాలాసార్లు చెప్పారు. మేము మొత్తం సమస్యను పరిష్కారం చేయమని కోరడం లేదు. 5 లక్షల మంది బాల కార్మికులున్నారని మీ మంత్రిగారు చెప్పారు. ఇంకా ఎక్కువగా వుందని మళ్లీ మీరు మాట్లాడుతున్నారు. ఆ విషయాలకు నేను పోవడం లేదు. మీరు సమయం తీసుకోకుండా సమస్య పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోండి. ఒక సంఘటన జరిగినప్పుడు దానిపై స్పందించడం మీ నైతిక బాధ్యత. తప్పకుండా మీరు యాక్షన్ తీసుకుంటేనే తప్ప దీనిపైన సిగ్నల్స్ పోవు, ప్రజలకు కూడా క్లారిటీ రాదు. ఆ విధంగా మీ మనుష్యులను మీరు సీల్డ్ చేసుకొని వేరే వాళ్లు వస్తే మాత్రం, వారిపై యాక్షన్ తీసుకోమంటే మాత్రం తీసుకోకుంటే దీనిని ప్రజలు ఒప్పుకోరు. అందుకని స్పెసిఫిక్‌గా నేను 6 డిమాండ్స్ పెట్టాను. వాటన్నింటిపైనా గవర్నమెంట్ స్పందించవలసిందిగా మరొక్కసారి కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు చెప్పిన సూచనలను అన్నీ కూడా ప్రభుత్వం నోట్ చేసుకుంది. పరిశీలన చేస్తాము. వారు చేసినటువంటి సూచనలను జాగ్రత్తగా పరిశీలించి ఈ ప్రభుత్వం ఏమి చేయాలి? ఇండస్ట్రియలిస్ట్స్‌ను ఏమి చేయవలసి వుందో జాగ్రత్తగా ఆలోచించి చేస్తాము. ఇదివరకు కూడా ఇట్లాంటివి అక్కడక్కడా జరిగాయి. జరిగినప్పుడు ఇదివరకు ఎట్లా స్పందించారు, ఏమి చేశారో ఆ విధంగా చేస్తాము. ఎందుకంటే గైడెన్స్ కోసం. ఇదివరకు జరిగిన సంఘటనలలో ఏమి చేశారో గైడెన్స్

తీసుకొని మంచి గైడెన్స్‌తో మేము కూడా నడుస్తాము. వారు చెప్పినటువంటి ప్రతి మాటా నోట్ చేసుకున్నాము. తగు విధంగా పరిశీలించి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాము.

**(Interruptions from Telugu Desam Party Members)**

MR. SPEAKER : Minister is very clear. If you want to add something more to that, you can speak on that. మీ సూచనలు ఏవైతే ఇచ్చారో, మీ డిమాండ్స్ ఏమి వున్నాయో దాని పైన... he has already responded.

శ్రీ యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నేను రోశయ్య గారి మనస్సు కఠినమనుకున్నాను గాని ఈ రోజు కఠినమే కాదు, కసాయితనం కూడా కనిపిస్తోంది. పేదవారి మీద ఈ కసాయితనం చూపించవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. జ్యుడీషియల్ ఎంక్వయిరీ ఎందుకు వెయ్యరు? ఇది జ్యుడీషియరీ అనరా? మేము నోట్ చేసుకున్నాము, తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పడానికా ఇది, ఎందుకు? ఈ 304లో రెండున్నర గంటల సేపు చర్చ జరిగిన తరువాత జ్యుడీషియల్ ఎంక్వయిరీ అడుగుతున్నాము. వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకోమని అడుగుతున్నాము. వారికి ఎక్స్‌గ్రేసియా అడుగుతున్నాము. వారి మంచి చెడ్డలు చూడమని, దెబ్బలు తగిలిన వారికి మంచి వైద్యం చేయించమని అడుగుతున్నాము. కేవలం ఇది కరెక్టా అని అడుగుతుంటే కసాయితనం చూపిస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, కేసు ఫైల్ చేసి అవి మాజిస్ట్రేట్ కోర్టులో విచారణలో వున్నాయి. అవే కాకుండా .....

( అంతరాయం )

శ్రీ యన్. జనార్ధన రెడ్డి : కేసులు పెట్టామని అంటున్నారు. మెడికల్ సర్వే లేదు, డాక్టర్ లేడు అక్కడ.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సమయం దాటిపోయి రెండున్నర గంటలైనది. అందరికీ ఆకలి వేస్తుంది, కోపం కూడా వస్తుంది. కనుక కొంచెం ప్రశాంతముగా మాట్లాడుకుందాము. కేసులు మాజిస్ట్రేట్ కోర్టులో వున్నాయి, విచారణ జరుగుతుంది. అవి కాకుండా న్యాయ విచారణ వేయాలని వారు కోరారు. తప్పకుండా గవర్నమెంటు పరిశీలిస్తుంది. ఎందుకంటే .....

( అంతరాయం )

లేకపోతే ఒప్పుకోమంటారా? ఎన్ని ఒప్పుకున్నారు మీరు? అధ్యక్షా, తొమ్మిదేళ్లు పరిపాలన చేస్తే కోటానుకోట్లు దిగమింగారని వస్తే ఒక్క దానికి కూడా విచారణకు ఒప్పుకోలేదు. తొమ్మిదేళ్ల పరిపాలనలో ఎన్నో ఘోరాతిఘోరమైనటువంటి ఘోరకలిలో వేశారో చూసి ఆ కోవలో ఇది కూడా వస్తే తప్పకుండా వేస్తాము. మీరు పొరపాటున స్లిప్ అయి వేసిన సోమశేఖర్ కమీషన్‌ను ఎత్తి గంగలో పారేశారు. మీరండీ న్యాయ విచారణ అడిగేది?

( అంతరాయం )

MR. SPEAKER : మీరు అడిగిన డిమాండ్స్ పైన వారు జవాబు చెప్పారు. No more thing on this is iissue now. The Government have responded in this way. మీరు అడిగేది అడిగారు, వారు చెప్పారు. The issued is closed now. Janardhana Reddy garu, I am not allowing you. What is it that you want to tell ? The

Government have already made its stand clear. You can not get into the subject again. I have to close this debate at some point of time. Otherwise, you may not go on and on.
మ. 2.20

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, మేము యం.ఆర్.ఒకి ఇచ్చిన లిస్ట్‌లో క్లియర్‌గా బాల కార్మికులున్నారని చెప్పాము.

మిస్టర్ స్పీకర్: మీరు అడగవలసింది అడిగారు, వారు చెప్పవలసింది చెప్పారు. రిపిటీషన్ కాకుండా చెప్పండి.

డా. ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, తెలియకుండా కేస్ ఎట్లా పెట్టారు? మంత్రి గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. దాదాపు మూడు వేల బాలకార్మికులు అక్కడ ఉన్నారు. 16 న వెళ్లి అక్కడ ఇన్‌వెస్టిగేషన్ చేయలేదు. బాల కార్మికులున్నారని ఒప్పుకున్నారు. దీంటో న్యాయవిచారణ జరిపించడానికి ప్రభుత్వం ఎందుకు ఒప్పుకోవడం లేదు. ఎందుకు భయపడుతుంది? ఈ విధమైన పక్షపాతం దేనికి?

MR. SPEAKER: What is this Janardhan Reddy garu? I have been very clear. మీరు అడగవలసింది అడిగారు, వారు చెప్పవలసింది చెప్పారు. ఎంక్వయిరీ జరిపిస్తామని చెప్పారు. What more do you want? This is not proper. You cann't get into the subject.

(అంతరాయం)

డా.ఎన్.జనార్థన రెడ్డి: అధ్యక్షా, నేను ఒకటి మనవి చేయదలచుకున్నాను. దీనిలో న్యాయం జరగాలంటే, న్యాయ విచారణ చేయాలని మేము కోరుతున్నాము. అన్నింటికీ ముందుకొచ్చిన ప్రభుత్వం న్యాయ విచారణకు ఎందుకు ముందుకు రావడం లేదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: జనార్థన రెడ్డి గారు, మీరు అడగవలసింది అడిగారు. The Government has its stand very clear.

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, మేము జుడీషియల్ ఎంక్వయిరీ వేయమని కోరుతున్నాము, రోశయ్య గారి మనస్సును మార్చుకోమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్: నేను ఈ ఇష్యూని క్లోస్ చేస్తున్నాను.

డా.ఎన్. జనార్థన రెడ్డి: ఎట్లా క్లోస్ చేస్తారు సార్?

మిస్టర్ స్పీకర్: ప్రతి దానికి సమయం ఉంటుంది కదండి. మీరు పార్లమెంటరీ ప్రాక్టీసెస్ పాటించాలి. మీరు అడిగిన దానికి సమాధానం వచ్చింది కదా. నాలుగు సార్లు మీ డిమాండ్స్ చెప్పారు.

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, విచారణ జరిపించమనండి.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, కూర్చోండి. మళ్లీ రిపిటీషన్ వస్తుంది. I am sorry. Please take your seat.

శ్రీ ఎం.ఎ.గఫూర్: అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, కొన్ని ఇన్సిడెంట్స్ స్పెసిఫిక్‌గా సభ దృష్టికి వచ్చాయి. స్పెసిఫిక్‌గా ఎవరు ఉన్నారు? వారు బిలో 14 ఇయర్స్ నుండి ఉన్నారని మినిస్టర్ గారికి ప్రొడ్యూస్ చేయడం జరిగింది. ఎగ్జామిన్ చేయిస్తున్నామని అన్నారు. ఎన్ని రోజుల లోపల ఎగ్జామిన్ చేసి సభ దృష్టికి తీసుకొస్తారని అడుగుతున్నాను. ఎందుకంటే ప్రభుత్వానికే అపవాదు వస్తుంది.

మిస్టర్ స్పీకర్: మీరు అడిగిన దానికి, వారు అడిగిన దానికి గవర్నమెంట్ రిప్లై ఇచ్చింది.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, మీరు చెప్పినట్లు వినాలంటే ఎందుకు ఈ సభ? అక్కడ చిన్న పిల్లలు చచ్చిపోతున్నారు. ఎట్లా అండి? ఒకటి వివరాలు సభ ముందు పెడతారా?

MR. SPEAKER: Please conclude.

శ్రీ ఎం.ఎ.గఫూర్: అధ్యక్షా, రెండవది ఒక అమ్మాయి చనిపోయింది. ఆమె పేరు చంద్రకళ, పేద కుటుంబానికి చెందినది. దళిత వర్గానికి చెందిన అమ్మాయి. గవర్నమెంట్ తరపున మనం ఎన్నో ఎక్స్‌గ్రేషియాలను ఇస్తున్నాం. విచారణ అంటే రెండు మూడు సంవత్సరాలు పడుతుంది. కాబట్టి ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను ఇందాకే చెప్పాను. బహుశ ఈ అల్లరిలో వినబడలేదనుకుంట! మేము విచారణ జరిపిస్తాం. వారు అడిగిన ప్రతి దానిని ఆమోదించలేను. వాళ్లు ఎన్నో కోరికలు కోరతారు. లేట్ చేయకుండా వీలైనంత తొందరలో విచారణ జరిపిస్తాం. రెండవది దళిత విద్యార్థి చనిపోయిందని కాంపెన్సేషన్ గురించి చెప్పారు. ప్రభుత్వం ఇవ్వడమో లేక ఇండస్ట్రియలిస్ట్స్‌తో ఇప్పించడమో ఎగ్జామిన్ చేసి వారికి సాయపడతాం. గౌరవసభ్యులు చెప్పిన దానికి నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తాము.

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.
(Then the House adjourned at 2.28 p.m. to meet again at 8.30 a.m. on Thursday the 8th July, 2004)